నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 3 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 13
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం త్రయోదశి రా.11.39 వరకు, ఉత్తరాభాద్ర మ.12.59, వర్జ్యం రా.12.30 నుంచి 2.02 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.07 నుంచి 12.52 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.09 వరకు

## ఓటర్లు.. ఫేక్ సర్వేలను నమ్మొద్దు



2లో

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మొద్దన్నారు. క్షేత్రస్థాయిలో మనమే బలంగా ఉన్నామని అయినా నేతలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.

## మణుగూరులో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ ఆఫీస్‌పై కాంగ్రెస్ శ్రేణుల దాడి
- వందలాదిగా తరలి వచ్చిన నాయకులు
- ఫర్నిచర్‌కు నిప్పు పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు
- బీఆర్ఎస్ కార్యకర్తను చితకబాదిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్‌కు సిందూర్ షాక్

### పాక్ కూడా కోలుకోలేకపోయింది

- కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు
- తమకంటే జనాభిమానం ఎక్కువ ఉందనే అంబేద్కర్‌కు అవమానాలు
- 1984లో జరిగిన సిక్కుల ఊచకోతలకు కారకులెవరో అందరికీ తెలుసు
- ఆర్‌జేడీ పాలనలో 37వేల మంది కిడ్నాప్ జరిగింది వాస్తవం
- బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ
- కాంగ్రెస్, ఆర్జేడీపై విమర్శల వర్షం



6లో

ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ రెండూ ఇప్పటిదాకా కోలుకోలేకపోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని చెప్పారు. జమ్మూకశ్మీరుకు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసే ధైర్యాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని, తాను ఇచ్చిన మాట ప్రకారం అది చేసి చూపించానని మోడీ తెలిపారు.

## ప్రపంచకప్ మనదే

### మన అమ్మాయిలు విశ్వ విజేతలు



8లో

## ఇక కాంట్రాక్టర్లకు భారీ జరిమానా!

- హైవేలలో ప్రమాదాలపై స్పందించిన కేంద్రం
- బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ విధానంలోని రహదారులకు వర్తింపు

## తెలంగాణ విత్తన ముసాయిదా చట్టం

- డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో తుమ్మల భేటీ
- ప్రతిపాదించిన విధివిధానాలపై ఆరా
- రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతించాలని ఆదేశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జూబ్లీహిల్స్‌లో పోటాపోటీగా ప్రచారం

- సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంతో కాంగ్రెస్‌లో పెరిగిన జోష్
- ప్రభుత్వ వైఫల్యాలతో బాకీ కార్డుల ప్రచారంతో దూసుకుపోతున్న బీఆర్ఎస్
- గత ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లతో గట్టెక్కడం ఖాయమంటున్న కమల దళం
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే



2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటాపోటీగా ప్రచారం కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంతో కాంగ్రెస్ నేతల్లో నయా జోష్ నెలకొంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తోంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టుతూ బాకీ కార్డులను పంచుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతోంది.

## 42% బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ మార్గాలు ఏవి?

- 9వ షెడ్యూలా? లేదా ఆర్టికల్ 15(5) అండ్ అండ్ 16(4) రాజ్యాంగ సవరణనా?
- రాజ్యాంగంలో ఉన్న ప్రతిపాదనలు అమలు చేయాల్సిన అవసరం ఉంది
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్లపై మరొక కొత్తవాదం తెరపైకి వచ్చింది. గతంలో జీవోల ద్వారా 42% బీసీ రిజర్వేషన్స్ విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో సాధ్యమని చెప్పిన వాళ్ళు ఆ జీవోలపై కోర్టులలో స్టే రావడముతో రాజ్యాంగ సవరణ ద్వారా42% బీసీ రిజర్వేషన్స్ సాధ్యం అనే వాదనను తెరపైకి తీసుకొని వచ్చారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం మొదటి నుంచి తొమ్మిదవ షెడ్యూలు మాత్రమే మనకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్తూ వస్తున్నది.

## బెదిరింపు రాజకీయాలు చేయకూడదు

- దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
- సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం
- మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య
- బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీని విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు.



2లో

## అంతా ఇంతే!




ఓట్ల కోసం చెరువులోకి దిగకండి మీకసలే ఈత రాదు !

## భారత నావికాదళ ఉపగ్రహ ప్రయోగం సక్సెస్

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన ఎల్‌వీఎం 3 - ఎం 5 రాకెట్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతమైంది. 'ఎల్వీఎం3-ఎం5' వాహక నౌక ద్వారా ఈ సమాచార ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటన చేశారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.

## బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేయాల్సిందే



- బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరించాలి
- నవంబర్‌లో పార్లమెంటు ముట్టడి చేపడతాం
- బీసీ రిజర్వేషన్లపై రాజీలేని పోరాటం చేస్తాం
- ఐక్యమత్యమే ఆయుధంగా చేసి బీసీ రిజర్వేషన్ల కోసం తెగించి కొట్లాడుదాం
- బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని రాష్ట్రంలో ఉధృతం చేయడానికి అష్టాంగ ఆందోళన పేరుతో కార్యాచరణ ప్రకటించిన బీసీ జేఏసీ

## దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్

- కుల సర్వే నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా అడుగులు
- బలహీన వర్గాలు ఐక్యంగా దీనిని సాధించుకోవాలి
- నవీన్ యాదవ్ మన బలహీన వర్గాల బిడ్డ
- భారీ మెజార్టీతో గెలుపించుకోవాలి
- మంత్రి పొన్నం

దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా కుల సర్వే నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్ట పరంగా న్యాయ పరంగా ముందుకు పోతున్నామని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బలహీన వర్గాలు ఐక్యంగా దీనిని సాధించుకోవాలన్నారు. ఆదివారం మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.



2లో



"చిన్న విషయాలలో నమ్మకంగా ఉండండి ఎందుకంటే వాటిలో మీ బలం ఉంది."
- మదర్ థెరిసా



"మీకు ఏమీ తెలియదని తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం."
- సోక్రటీస్



"అన్ని రోజులలో అత్యంత వృధాగా ఉన్నది నవ్వు లేనిది."
- నికోలస్ చాంఫోర్ట్

# ఓటర్లు.. ఫేక్ సర్వేలను నమ్మొద్దు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మొద్దన్నారు. క్షేత్రస్థాయిలో మనమే బలంగా ఉన్నామని అయినా నేతలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఎవరి డివిజన్ పై వారు దృష్టి పెట్టాలని అన్నారు. ఇవాళ మంత్రులు, జూబ్లీహిల్స్ బైపోల్ ఇన్ చార్జిలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంపు కార్యాలయంలో లంచ్ మీట్ ఏర్పాటు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై జూబ్లీ హిల్స్లో సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సెగ్మెంట్ లో కేకే సంస్థ నిర్వహించిన సర్వేపై రాజకీయ వర్గాల్లో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా బీఆర్ఎస్ కల్పిత సర్వే అని కాంగ్రెస్ కొట్టిపారేస్తుంటే ప్రజల్లో ఉన్న అభిప్రాయాలనే ఈ సర్వే సంస్థ వెల్లడించిందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో వస్తున్న సర్వేలన్ని ఫేక్ అని వాటిని విస్వసించకుండా ప్రజాక్షేత్రంలో పని చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**కేకే సర్వేపై ఆర్వోకు ఫిర్యాదు :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజల నాడికి అనుగుణంగా పార్టీలు ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ క్రమంలో కేకే సర్వే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. జూబ్లీహిల్స్ సెగ్మెంట్లో విజయావకాశాలు ఎవరిపైవు ఉన్నాయంటూ తాజాగా సర్వే నిర్వహించి ఆ వివరాలను కేకే సర్వే సంస్థ బయటపెట్టింది. ఈ సర్వేలో ప్రతిపక్ష బీఆర్ఎస్ వైపు ఎడ్జ్ ఉన్నట్లు చూపించారు. అయితే ఈ సర్వే అంతా అబద్ధం అని బీఆర్ఎస్ తమకు అనుకూలంగా ఈ సర్వే చేపట్టిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ మేరకు ఈ సర్వేపై తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన అనుచరులతో కలిసి ఇవాళ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బల్మూరి వెంకట్.. ఎన్నికలకు ముందే ఓటర్లను ప్రభావితం చేయడానికి బీఆర్ఎస్ ఈ రకమైన సర్వేలు చేస్తోందని దుయ్యబట్టారు. బీఆరఅఎస్ గత పదేళ్లలో చేసిన పనులను ప్రచారం చేసుకోవాలని అంతే తప్ప ఓడిపోబోతున్నారని తెలిసి ఇలాంటి దొంగ సర్వేలు చేసి సోషల్ మీడియాలో పెట్టడం ఏంటని నిలదీశారు. ఈ సర్వే విషయంలో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. ఇకనైనా సిగ్గుంటే బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏం చేశారో చెప్పాలన్నారు. గతంలో హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేకే సర్వేకు పూర్తిగా భిన్నమైన ఫలితాలు వచ్చాయన్నారు. ఇప్పుడు కూడా క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు తీసుకోకుండా ఇంట్లో కూర్చుని ఈ సర్వే చేశారని ఆరోపించారు.

## ప్రతిపక్షాల 'జూటా' ప్రచారం నమ్మొద్దు

- ఉప ఎన్నికల కోసమే ఈ బురద జల్లే రాజకీయం
- బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పండి
- జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న 'జూటా' ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసమే మాపై బురద జల్లే రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ, ఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు కోటలు దాటాయి తప్ప క్షేత్రస్థాయిలో నిజంగా ప్రజలకు ఒరిగిందేం లేదన్నారు. ఆ తప్పులను మా ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుతుందన్నారు. ప్రపంచ పటంలో హైదరాబాద్ను అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న కృషిని వివరించారు. ఓవైపు బీఆర్ఎస్ పాలనలో గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే... మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు వస్తుంటే కొందరు ప్రతిపక్ష నేతలు తట్టుకోలేక మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ 20 నెలల వ్యవధిలోనే రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు.

ఇదే మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని భరోసా ఇచ్చారు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపబోమని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం పాటు పడే ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్లో పోటాపోటీగా ప్రచారం



- సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంతో కాంగ్రెస్లో పెరిగిన జోష్ ● ప్రభుత్వ వైఫల్యాలతో బాకీ కార్డుల ప్రచారంతో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ● గత ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లతో గట్టెక్కడం ఖాయమంటున్న కమల దళం ● గెలుపుపై ఎవరి ధీమా వారిదే

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటాపోటీగా ప్రచారం కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంతో కాంగ్రెస్ నేతల్లో నయా జోష్ నెలకొంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తోంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టుతూ బాకీ కార్డులను పంచుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతోంది. ఇక బీజేపీ సైతం గత సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి ఎంపీగా గెలిచిన ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు పోలయ్యాయి. దీంతో ఈ సారి జూబ్లీహిల్స్ లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జూబ్లీ హిల్స్ లో అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ ఎస్ ల గురించే ఎక్కువగా చర్చ సాగుతోంది. అదే సమయంలో మూడవ పార్టీగా బీజేపీ ఉంది. ఆ పార్టీ 2023 ఎన్నికల్లో పోటీ చేసిన దీపక్ రెడ్డికే తిరిగి టికెట్ ఇచ్చింది. నిజానికి 2023లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అజారుద్దీన్ కి ఈసారి టికెట్ ఇవ్వలేదు, అక్కడ అభ్యర్థి మారారు, బీఆర్ఎస్ విషయం తీసుకుంటే మాగంటి గోపీనాథ్ ఫ్యామిలీ నుంచి సతీమణి సునీత పోటీలో ఉన్నా అక్కడా అభ్యర్థి మారినట్లే. దాంతో తామే పాత అభ్యర్థితో బరిలో ఉన్నామని తమకు అన్నీ కలసి వచ్చే అంశాలే అని బీజేపీ అంటోంది. బీజేపీని డమ్మీ పార్టీగా కాంగ్రెస్ విమర్శిస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ అయితే బీజేపీకి పెద్దగా ఓట్లు వచ్చేది లేదు ఆ పార్టీ ప్రభావమే లేదని తేల్చేస్తున్నారు. అయితే దీని మీదనే బీజేపీ పెద్దలు మండిపడుతున్నారు. తమ పార్టీ డమ్మీ ఏ మాత్రం కాదని రీ సౌండ్ ఏంటో చూపిస్తామని అంటున్నారు 2023 ఎన్నికల్లో ఇరవై ఆరు వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిందని ఇపుడు గెలుస్తామని ఆ పార్టీ అంటూంటే తాము ఎందుకు గెలవమని బీజేపీ గట్టిగా మాట్లాడుతోంది. బీజేపీ అయితే తమ పార్టీకి ఎమ్మెల్యే ఎన్నికల్లో తక్కువ ఓట్లే రావచ్చు కానీ 2024లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఏకంగా 64 వేల ఓట్లు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వచ్చాయని గుర్తు చేస్తున్నారు ఈ ఓటింగే తకకు పర్మనెంట్ అని ఇదే రిపీట్ అవుతుందని చెబుతున్నారు. 2024లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడవ ప్లేస్ లోకి వెళ్ళిందని కూడా చెబుతున్నారు. కాంగ్రెస్ రెండవ స్థానంలో ఉందని ఈసారి కూడా అదే జరుగుతుందని తమ అభ్యర్థి దీపక్ రెడ్డి గెలిచి చూపిస్తారు అని అంటున్నారు. ఇక జూబ్లీ హిల్స్ లో తమకు పాజిటివ్ వేవ్ ఉందని బీజేపీ నేతలు అంటున్నారు. మైనారిటీ ఓట్లు ఈ నియోజకవర్గంలో ఉంటే వాటిని కాంగ్రెస్ బీఆర్ఎస్ చీల్చుకుంటాయని ఇక మిగిలిన సంప్రదాయ ఓట్లలో అత్యధిక శాతం బీజేపీకే పడతాయని ఆ విధంగా తాము గెలిచి చూఇస్తామని పార్టీ నేతలు అంటున్నారు. ఇక లోక్ సభ ఎన్నికల నాటి నుంచే ట్రెండ్ మారిదని పైగా నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని అవే బీజేపీని గెలిపిస్తాయని అంటున్నారు. మరి బీజేపీ ధీమా గెలుస్తుందా ఆ పార్టీ జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో విజయం సాధిస్తుందా లేక ఈ మాటలు అన్నీ తమ ఓట్లను మరింతగా పెంచుకోవడానికేనా అన్న చర్చ ఉంది బీజేపీకి ఎన్ని ఓట్లు పెరిగితే ఆ ఓట్లు కాంగ్రెస్ బీఆర్ఎస్ ల నుంచి ఎవరిని చీలుస్తాయన్నది కూడా మరో చర్చ. మొత్తానికి కమలం పార్టీ అయితే ఆ రెండు పార్టీలను కలవరపెడుతోంది అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ హద్దులు దాటుతోంది

- సీఎం రేవంత్ రెడ్డి తనకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- ఎంఐఎం పార్టీ ఒత్తిడి మేరకు మెహదిపట్నంలో ముస్లింలకు ఖబ్రస్థాన్ కేటాయించారు ● పెద్దమ్మ గుడిని కూల కొట్టి అమ్మవారి విగ్రహాన్ని కనిపించకుండా చేస్తారు ● బీజేపీని విమర్శిస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తుంది ● ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదు ● త్వరలోనే బీజేపీ 50 మహాపాదయాత్రలు చేస్తుంది కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హద్దులు మీరు ప్రవర్తిస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అన్ని హద్దులు దాటి మితిమీరి వ్యవహరిస్తోంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతూ మోసం చేస్తున్నారు. మజ్లిస్ అభ్యర్థిని అద్దెకు తెచ్చుకుని నిలబెట్టినా.. అజారుద్దీన్కు మంత్రి పదవి ఇచ్చినా.. గెలుస్తామో లేదోనన్న అనుమానం, భయంతో.. బెదిరింపులకు దిగుతోందన్నారు. ఎన్నికల ప్రకటన జరిగిన రోజే మజ్లిస్ పార్టీ ఒత్తిడి మేరకు మెహిదీపట్నంలో ఖబరస్థాన్ కోసం విలువైన ఆర్మీ స్థలాన్ని కేటాయించడం, ఎర్రగడ్డ కాలనీల మధ్య, బస్తీల మధ్య మరో స్థలాన్ని ఖబరస్థాన్కు ఇవ్వడం, ఇతర తాయిలాలతో ముస్లింలను బుజ్జగిస్తూ.. ఇతర వర్గాలను మాత్రం బెదిరిస్తోంది. వేల గజాల ఆర్మీ స్థలాన్ని, ప్రభుత్వ స్థలాన్ని ఖబరస్థాన్ కు ఇస్తారు. మరోవైపు బంజారాహిల్స్ లో పెద్దమ్మ గుడి కూలగొట్టి అమ్మవారి విగ్రహం మాయం చేస్తారు. ఆ గుడికి ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వం.. ఖబరస్థాన్ కోసం మాత్రం ఎకరాల కొద్దీ భూములు ధారాదత్తం చేస్తారు. బీజేపీని విమర్శించడం ద్వారా అబద్ధాలు మాట్లాడటం ద్వారా మజ్లిస్ పార్టీ మెప్పు పొంది ఓట్లు రాబట్టుకోవాలని కుట్ర పన్నుతోంది. సన్న బియ్యం ఇవ్వడం మానేస్తామంటూ బెదిరింపులకు దిగడం సీఎం హోదాలో మాట్లాడటం ఎంత వరకు సబబు? ఇది ఉపఎన్నికలో ఓడిపోతామనే ఫ్రస్టేషనా? లేక కాంగ్రెస్ మార్క్ రాజకీయమా? ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి.. ఇలా ఓటర్లను బెదిరించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ నిధులతో ఏమైనా బియ్యం ఇస్తున్నారా? దేశమంతా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం. ప్రతి కేజీకి రూ.42 కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. సన్న బియ్యంపై 42 ఖర్చు పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 15 రూపాయలు మాత్రమే ఇస్తోంది. ధైర్యం ఉంటే సన్న బియ్యం పథకాన్ని రద్దు చేసి చూపించు. రేవంత్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశాం. ఇలా మాట్లాడటం ఎన్నికల నియమావళికి విరుద్ధం. 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల అమలులో అట్టర్ ఫ్లాప్ అయినా.. సిగ్గు పడకుండా.. తిరిగి బరితెగించి ఓటర్లనే బెదిరిస్తున్నారు. మహిళలకు రూ.2 వేలు, స్కూటీలు, విద్యా భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాలు, పొదుపు సంఘాలకు రూ.5 లక్షలు, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు ఇవ్వకుండా.. అమల్లో ఉన్న పథకాలను రద్దు చేస్తామంటూ బెదిరిస్తున్నారంటే కాంగ్రెస్ నిజస్వరూపం ఏంటో అర్థం అవుతోంది. పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అంటూ సైనికులను ఉద్దేశించి మాట్లాడతారా? ముఖ్యమంత్రి సీటు రక్షించుకోవడం కోసం నెహ్రూ కుటుంబ రక్తాన్ని ఎక్కించుకున్నట్టు కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఆర్మీని కించపరచడంలో బీఆర్ఎస్ కూడా తక్కువేమీ తినలేదు. చైనా సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో ఘర్షణ జరిగినప్పుడు మునుగోడు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ కూడా చెత్త వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కేసీఆర్, రేవంత్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. గుంతలు పడిన ఆ రోడ్లలో రెండు కిలోమీటర్లు నడిచి ప్రజలను ఓటేయాలని సవాలు విసురుతున్నాను. ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తానంటూ పదేపదే చెప్పిన మాజీ ముఖ్యమంత్రి ఇవాళ ఫాం హౌజ్ కే పరిమితమయ్యారు. మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోంది. ఎల్ అండ్ టీ దగ్గరి నుంచి టేకోవర్ చేసుకున్నారా? డీపీఆర్ పూర్తి చేశారా? ఇవన్నీ లేకుండా నాపై ఆరోపణలు చేస్తున్నారు. బట్ట కాల్చి మీద వేయడం సీఎం రేవంత్ రెడ్డికి తగదు. బీజేపీ తరఫున 50 మహాపాదయాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాం. బీఆర్ఎస్ ఎలా వైఫల్యం చెందిందో.. కాంగ్రెస్ మోసాలను, మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చిందో.. అనేక విషయాలు చెప్పేందుకు ఇంటింటికీ తిరిగి చెబుతాం అన్నారు.

# దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్

- కుల సర్వే నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా అడుగులు ● బలహీన వర్గాలు ఐక్యంగా దీనిని సాధించుకోవాలి ● నవీన్ యాదవ్ మన బలహీన వర్గాల బిడ్డ ● భారీ మెజార్టీతో గెలుపించుకోవాలి
- హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా కుల సర్వే నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్ట పరంగా న్యాయ పరంగా ముందుకు పోతున్నామని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బలహీన వర్గాలు ఐక్యంగా దీనిని సాధించుకోవాలన్నారు. ఆదివారం మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు,కాపులు ఐక్యం.గా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. నవీన్ యాదవ్ మన బలహీన వర్గాల బిడ్డ. భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు. 22 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్న బలహీన వర్గాల **సంక్షేమానికి నిధులు కేటాయించి ముందుకు పోతున్నాం..**

కోకాపేట లో మున్నూరు కాపు భవనం నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్ కి మొదటి పౌరురాలు జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ మన మున్నూరు కాపు బిడ్డ. రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. ఈ సమావేశం తరువాత మీరంతా ఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని చెప్పాలి. నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని మీ ఆశీర్వదించాలి. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోకి వచ్చా.. మురళీధర్ రావు కమిషన్ నుండి పోరాటాలు చేస్తూ వచ్చాం. నవీన్ యాదవ్ ఉన్నత విద్యావంతుడు స్థానికుడు ఆయన ను ఆశీర్వదించి గెలిపించాలి జూబ్లీహిల్స్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. కంటోన్మెంట్ మాదిరి జూబ్లీహిల్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.. అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్తున్నాయి. యూసుఫ్ గూడా డివిజన్ లో ప్రజల స్పందన చూస్తే చాలా సంతోషంగా ఉన్నారు. రేషన్ కార్డులు వచ్చాయి..సన్న బియ్యం వస్తున్నాయి.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పండి..నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న మున్నూరు కాపు సత్రం కడితే.. ఆ సభ్యుడి కన్నా ఎక్కువగా అండగా నిలబడిన.మన బలహీన వర్గాల బిడ్డకు అవకాశం వచ్చింది.. మనమంతా ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలి. రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపెడతామని మంత్రి పొన్నం తెలిపారు.

# తెలంగాణ విత్తన ముసాయిదా చట్టం



- డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో తుమ్మల భేటీ ● ప్రతిపాదించిన విధివిధానాలపై ఆరా
- రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతించాలని ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదివారం నాడు సెక్రటేరియట్ లో తెలంగాణ విత్తన ముసాయిదా చట్టం-2025 పై, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమై డ్రాఫ్ట్ కమిటీ ప్రతిపాదించిన 'ముసాయిదా చట్టం విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరం అనీ, వ్యవసాయం / ఉద్యానవనంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడం వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని, విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బాలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని, దానిని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భముగా డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ప్రతిస్పందిస్తూ ప్రస్తుత విత్తన చట్టాల వివరాలు, వాటిలో ఉన్న లోపాలు, తద్వారా రైతులు ఏవిధంగా నష్టపోతున్నారు అని వివరించడం జరిగింది. ఆ వివరాలు చూసుకొన్నట్లైతే ప్రస్తుతము అములులో ఉన్న విత్తన చట్టం, 1966 గురించి వివరించారు. నోటి పై చేసిన వంగడాలకు మాత్రము వర్తిస్తుంది. విత్తనోత్పత్తి పై చట్టపరంగా ఎటువంటి నియంత్రణ లేదు. విత్తన రకాలు మరియు హైబ్రిడ్ల రిజిస్ట్రేషన్ తప్పని సరికాదు. ధరల నియంత్రణ మరియు ధరల స్థిరీకరణకు అధికారము లేకపోవడం. రైతులు పండించిన పంటలో నాణ్యత లేని విత్తనముల సరఫరా చేయబడటం మూలంగా పంట నష్టము వాటిల్లినప్పుడు త్వరితగతిన పరిష్కరించి, ఆ విధంగా సరఫరా చేసిన కంపెనీ నుండి నష్టపరిహారం పొందు వీలు లేక పోవడం. ప్రత్యేక పరిస్థితులలో విత్తన పంటలు వేసి విత్తన ఉత్పత్తిలో ఒప్పందం కుదుర్చుకున్న విధంగా కాకుండా ఉల్లంఘిచినట్లైతే ఆ విత్తన రైతులకు తగు నష్టపరిహారం ఇప్పించే వీలులేక పోవడం. విత్తన ఉత్పత్తి మరియు పంపిణీకి సంబంధిచిన అనుబంధ అంశాల పై నియంత్రణ అవకాశాలు లేవు. పచ్చిరొట్ట విత్తనాలు చట్ట పరిధిలో లేక పోవడము. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులు లేదా సంస్థల పై తీసుకోనే చర్యలు లేదా విధించే శిక్షలు కఠినతరంగా లేకపోవడం మొదలగు పై అంశములను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత విత్తన చట్టం ను ముసాయిదా 2025 రూపొందించడం జరిగిందని సభ్యులు వివరించారు. ఐతే ప్రస్తుత ముసాయిదా తెలంగాణలో విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందని, ఇందులో ప్రధానంగా విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతు-కంపెనీ ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాల వల్ల నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చట్టం, పారదర్శకత, భాద్యత, నియంత్రణలను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను చేర్చినట్లు, మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లు పొందుపర్చినట్లు తెలియజేసారు. విత్తనోత్పత్తికి సంబంధించి ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ మరియు వివాదపరిష్కారాలు ఇందులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అంతే గాక విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడిట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం, సీడ్ కో ఆపరేటివ్ లు మరియు కమ్యూటి సీడ్ బ్యాంకులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా పొందుపర్చడం జరిగిందని తెలిపారు.విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పని సరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం GOI తరవాత 30 రోజుల్లో చెల్లించే విధంగా మరియు రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయి. ఈ సందర్భమున డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు వారి అభిప్రాయాలను గౌరవ మంత్రివర్యులకు తెలియచేసారు. పిమ్మట మంత్రి వర్యులు మాట్లాడుతూ 'ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అనీ, కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాద్యత అని దీనికి ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఒక ప్రక్క చట్ట బద్ధంగా వ్యవహరిస్తూ, నాణ్యమైన విత్తనోత్పత్తి చేస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూన్న కంపెనీలకు ప్రోతహిస్తూ, అదే సమయంలో రాత్రికి రాత్రే, పుట్టుకొస్తు R&D Facilities లేకుండా సంవత్సరానికో కొత్తరకాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరించే విధంగా చూడాలి అని, వీటిని నియంత్రించే విధంగా ముసాయిదా రూపకల్పన జరగాలని ఆకాంక్షించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు దేశంలో మొట్ట మొదటి సారి ప్రత్తి విత్తన చట్టం తీసుకువచ్చి రూ 1800/- గా ఉన్న బిటి ప్రత్తి ప్యాకెట్ ధర రూ 650/- కు తీసుకువచ్చామని తర్వాత దేశవ్యాప్తంగా ప్రత్తి ప్యాకెట్ల ధర నియంత్రణ ఆరంభమైందని గుర్తు చేశారు. ప్రస్తుత చట్టం ముసాయిదా కూడా అవసరమైతే కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకొచ్చే చట్టం, అమలులో ఉన్న చట్టాలకు అనుబంధంగా మాత్రమే తీసుకువస్తున్నమని, ప్రస్తుత చట్టం లేని అంశాలను మరియు పరిహారం చెల్లింపు వంటి వాటిపై దృష్టి సారించాలని, న్యాయ సమీక్షను నిలబడే విధంగా పటిష్టంగా రూపొందించాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డా గోపి , సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి , అడ్వకేట్ సునీల్ కుమార్ , సీడ్ డైరెక్టర్ నగేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యాయమైన హక్కుల సాధనకు పోరాడాలి

### ఎంపీ వద్దిరాజు ఓబీసీలకు పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : న్యాయమైన హక్కుల సాధనకు, రాజ్యాధికారంలో సముచిత వాటా కోసం మరింత సంఘటితమై ముందుకు సాగాలని,పోరాడాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఓబీసీలకు పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓబీసీ అయినప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, ఇందుకోసం మనమందరంపై ఆయన వత్తిడి పెంచుదామన్నారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కోసం పార్లమెంటులో తాను పలుమార్లు డిమాండ్ చేయడం జరిగిందన్నారు.దీనితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42% రిజర్వేషన్స్ సాధనకు ఐకమత్యంతో పోరాడుదామన్నారు.ఓబీసీ ఉద్యోగుల పక్షాన అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు తదితరుల కోరిక మేరకు వారంలో 5 పని రోజుల కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అవసరమయితే ప్రధాని మోడీ వద్దకు తీసుకెళ్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు తదితరులు సమావేశానికి హాజరై ఉత్తేజిత ప్రసంగం చేసిన ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### జూబ్లీహిల్స్ ఎన్నికతోనే

# కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం

- బీఆర్ఎస్లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి ● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్
- ఈ చేరికలతో బీఆర్ఎస్ విజయం ఖాయం అని ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోంది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టుపట్టించిందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రియల్ ఎస్టేట్ను నాశనం చేసిన రేవంత్ సర్కార్.. పథకాలన్నింటిని బంద్ చేసిందని ఫైరయ్యారు. మహిళలకు రూ.4వేలు, యువతులకు రూ.2500, స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి ఏడు వందల రోజులైనా ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తులం బంగారం ఇస్తామని చెప్పి.. ఇప్పుడు మెడలో చైన్ కూడా లాగేస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు కేటీఆర్. ఇప్పుడు వరుసగా జరుగుతున్న చేరికల కార్యక్రమంతో.. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. మరో 500 రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ను మళ్లీ తెచ్చుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకుందామని చెప్పారు.ఇక.. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు కేటీఆర్.. గోపినాథ్ను తలుచుకొని మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే.. దాన్ని కూడా డ్రామా అంటూ కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డ ఆయన.. అలాంటి కాంగ్రెస్కు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు .



"జ్ఞానం కంటే ఊహ చాలా ముఖ్యం."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"రోజులను లెక్కించవద్దు, రోజులను లెక్కించండి."
- ముహమ్మద్ అలీ



"జీవితం మిమ్మల్ని మీరు కనుగొనడం గురించి కాదు. జీవితం మిమ్మల్ని మీరు సృష్టించుకోవడం గురించి."
- జార్జ్ బెర్నార్డ్ షా

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి పొంగులేటి ఇంటిని కూల్చే ధైర్యం ఉందా..?

● పెద్దలకు ఒక న్యాయం.. ● పేదలకు మరో న్యాయమా..? ● పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి ● ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చివేయడమే కనిపిస్తున్నాయి ● బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణాలు ● హైదరాబాద్లో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ల నిర్మాణం ● కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తాం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పెద్దలకో న్యాయం, పేదలకో న్యాయం నినాదంతో హైడ్రా వెళ్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హైడ్రా చర్యలపై తెలంగాణ భవన్లో ఆయన పవర్పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయని.. ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం హయాంలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించినట్లు చెప్పారు. హైదరాబాద్లో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్లు నిర్మించామన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తాం. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే.. ఎందుకు కూల్చలేదు. ఎఫ్టీఎల్ పరిధిలో మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా? సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గం చెరువు ఎఫ్టీఎల్లో ఉంది. ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేందుకు హైడ్రా సమయం ఇచ్చింది. పేదలు ఇళ్లను కూల్చివేసిన అధికారులు.. పెద్దవాళ్లు భవంతులు, ఫామ్హౌస్లు నిర్మిస్తే వాటి జోలికి వెళ్లే ధైర్యం చేయలేదు. గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదు. అదే గాజుల రామారంలోనే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు, పోలీసులను పంపారు" అని కేటీఆర్ అన్నారుబీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో నగరంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమేశామని చెప్పారు. రేవంత్ సర్కార్ కొత్తగా ఒక్క నిర్మాణం చేపట్టలేదని దుయ్యబట్టారు. 500 రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. నగరంలో హైడ్రా బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా? అంటూ హైడ్రాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైడ్రా ఎగ్జిబిషన్ ప్రోగ్రాంలో భాగంగా హైడ్రా కూల్చివేతలపై తెలంగాణ భవన్లో ఆదివారం కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైడ్రాపై భట్టి విక్రమార్క పీపీటీ పేరుతో 15 బిల్డర్ల పేర్లు చెప్పారని.. కానీ ఇప్పటివరకూ ఒక్కరిపై కూడా యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా చేసేది మంచే అయితే భట్టి విక్రమార్క చెప్పిన వారిపై చర్యలు ఎందుకు లేవని మండిపడ్డారు.

ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్కి పొంగులేటి ఇంటిని కూల్చే ధైర్యం ఉందా? అని సవాల్ విసిరారు. మంత్రి వివేక్ ఇల్లు, రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉందని చెప్పారు. పట్నం మహేందర్ రెడ్డి గెస్ట్హౌస్ చెరువు మధ్యలో ఉందని చెప్పారు. శాసన మండల చైర్మన్ సుఖేందర్ రెడ్డి ఇల్లు చెరువు పక్కనే ఉందన్నారు.

వీరిపై చర్యలు ఉండవు కానీ.. సున్నం చెరువు వద్ద పేదల ఇళ్లను మాత్రం వెంటనే కూల్చి వేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజులరామారం వద్ద బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ భూమిని అలానే ఉంచారని.. పేదల ఇల్లు మాత్రం కూల్చివేశారని మండిపడ్డారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు కాబట్టే ఆయన భూమిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం ఒత్తిడితో అధికారులు అక్కడ ఉండే ఆయన భూమికి ఫెన్సింగ్ వేశారని చెప్పారు. మూసీ నదిలో అడ్డంగా కట్టిన ప్రాజెక్టును మంత్రులు, అధికారులు ఎందుకు కూల్చలేదన్నారు. యూపీలో బుల్డోజర్ వస్తే అడ్డుకుంటానన్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో బుల్డోజర్ పేదల ఇల్లు కూలుస్తుంటే ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా కూల్చివేతలు తప్పన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు కూల్చేస్తున్నారని ఆగ్రహించారు.

హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్తో తమ బాధను బాధితులు వ్యక్తం చేశారు. కనీసం నోటీసులు లేకుండానే తమ ఇళ్ళను హైడ్రా అధికారులు కూల్చివేశారని కన్నీటి పర్యంతమయ్యారు. సామాన్లు సైతం తీసుకోకుండా కూల్చివేయడంతో రోడ్డును పడ్డామని ఆవేధన చెందినట్లు కేటీఆర్ వివరించారు.

# సీఎం హోదాలో ఉన్న వ్యక్తి

● బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీని విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం 'ఉచిత బస్సు' మాత్రమేనని చెప్పారు. "సన్న బియ్యం పథకం కాంగ్రెస్ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం" అని కిషన్రెడ్డి అన్నారు.

# మణుగూరులో ఉద్రిక్తత

● బీఆర్ఎస్ ఆఫీస్‌పై కాంగ్రెస్ శ్రేణుల దాడి ● వందలాదిగా తరలి వచ్చిన నాయకులు ● ఫర్నిచర్‌కు నిప్పు పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు ● బీఆర్ఎస్ కార్యకర్తను చితకబాదిన కాంగ్రెస్ నాయకులు





మణుగూరుఆర్సి,సూర్య(మేజర్న్యూస్) : ఒక్కసారిగా వందలాదిగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వచ్చి ఎవరూ ఊహించని రీతిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ పై మెరుపుదాడి చేశారు.లోపల ఉన్న ఫర్నీచర్,కంప్యూటర్, జెండాలు అన్నీ ధ్వంసం చేసి పెట్రోలు పోసి నిప్పంటించారు. ఎమ్మెల్యే పాయం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ... జై పాయ..జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ గులాబీ పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ రంగులు వేశారు.తెలంగాణ భవన్ స్థానంలో ఇందిరమ్మ భవన్ అనే ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేయకపోతే భారీ ప్రమాదం జరిగి ఉండేది. ఫర్నీచర్‌కు పెట్రోల్ పోసి తగలపట్టడంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. కరెంటు వైర్లు దగ్ధం కావడంతో విద్యుత్తు శాఖ అధికారులు వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాగ్రెస్ పార్టీ శ్రేణులు ఉదయమే భారీ సంఖ్యలో రావడం...తెలంగాణ భవన్ పై దాడిచేయడంతో అందరూ అయోమయంలో పడ్డారు. మా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తాము స్వాధీనం చేసుకున్నామని పార్టీ శ్రేణులంటున్నారు.

ఇన్ని సంవత్సరాలు అక్రమంగా తమ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించిందే కాకుండా తమ పార్టీ, నాయకులపై సోషల్ మీడియా అనుచితంగా ప్రవర్తిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అన్నారు. గతంలో రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీనుండి ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఇందిర భవన్ గానే ఉండేది. కానీ తర్వాత కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మారిన తర్వాత తెలంగాణ భవన్‌గా మార్చారు.ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి అనేకమంది వచ్చినా కూడా ఎవరివల్లా కూడా కాలేదు. కానీ అనూహ్యంగా ఆదివారం జరిగిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.తమ పార్టీకి చెందాల్సిన పార్టీ కార్యాలయాన్ని మేము స్వాధీనం చేసుకున్నామని కాంగ్రెస్ ..ఇది ముమ్మాటికీ మా పార్టీకే చెందుతుందని బీఆర్ఎస్ శ్రేణులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మరి భవన్ గురించి భగ్గుమన్న వివాదం ఎటు వెళ్తుందో...మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసు యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని మోహరించారు. ఇరువర్గాల ఘర్షణ నేపథ్యంలో మణుగూరు పట్టణంలో144 సెక్షన్ విధించారు.

# షాద్‌నగర్‌లో హైటెన్షన్

● ప్రిన్సిపాల్ వేధింపులతో రోడ్డెక్కిన విద్యార్థినులు
● జాతీయ రహదారిపై సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు ధర్నా



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రంగారెడ్డి జిల్లా షాద్నగర్లో హైటెన్షన్ నెలకొంది. ప్రిన్సిపాల్ వేధింపులతో విద్యార్థినులు రోడ్డెక్కారు. ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ జాతీయ రహదారిపై సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. ప్రిన్సిపాల్ శైలజ తమను వేదిస్తున్నారని, ఆమెను సస్పెండ్ చేయాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు. ముందు అక్రమాలు ఆపాలని.. ఆ తర్వాత విద్యను అందించండంటూ ప్లకార్డుల ప్రదర్శన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని విద్యార్థినుల ధర్నాను అడ్డుకున్నారు. దీంతో విద్యార్థినులు, పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే మఫ్టీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ పై విద్యార్థినులు దాడి చేశారు. న్యాయం చేయాలని రోడ్డుపైకి వచ్చిన తమనే కొడతారా? అని విద్యార్థినులు పోలీసులను ప్రశ్నించారు.

తీవ్ర ఘర్షణలతో ఆ ప్రాంతం రణరంగంగా మారింది. జిల్లా కలెక్టర్ వచ్చి తమ సమస్యను పరిష్కరించే వరకూ ఆందోళన విరమించేది లేదని విద్యార్థినులు తేల్చిచెప్పారు. పరిస్థితులను అదుపు చేసేందుకు కొంతమంది విద్యార్థినులను పోలీసుల బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకెళ్లారు.

# ఘనంగా కరీంనగర్ జాగృతి జనంబాట

● హైదరాబాద్లో స్వాగతం పలికిన నేతలు ● తెలంగాణ జాగృతిలో భారీగా బీసీ నాయకుల చేరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. శనివారం నాడు కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులతో కవిత సమావేశం నిర్వహించి తిరిగి ఆదివారం హైదరాబాద్కు చేరుకోగా గజమాలలతో ఆమెకు స్వాగతం పలికారు. కరీంనగర్ లోని సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులతో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమై పలుఅంశాలు చర్చించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహకారం అందిస్తానని...ప్రభుత్వం తరఫున కూడా ఆదుకునేలా ఒత్తిడి తీసుకొస్తానని వారికి మాటిచ్చారు. సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులు మాట్లాడుతూ ఈ కళకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. దాదాపు 150 కుటుంబాలు ఈ కళను నమ్ముకొని జీవిస్తున్నాయని చెప్పారు. నెహ్రూ గారు పెట్టుకునే బటన్, మొన్నటి జి-20 సమావేశంలో అశోక చక్రాన్ని కూడా ఇక్కడి నుంచి తయారు చేసి పంపిచామన్నారు. దేశ విదేశాలకు ఫిలిగ్రీ కళకు సంబంధించి క్రాఫ్ట్ కరీంనగర్ నుంచే వెళ్తాయన్నారు. కానీ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం నుంచి కూడా సాయం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళారులు తమను మోసం చేస్తున్నారన్నారు. గతంలో తమ పరిస్థితి గురించి కవిత గారికి వివరిస్తే ఆమె తమకు సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కళ గురించి పూర్తిగా అవగాహన ఉన్న నాయకురాలు కవిత గారు మాత్రమేనని అన్నారు. తమ సమస్యలు గుర్తించి అండగా ఉంటానని భరోసా ఇచ్చినందుకు కవిత గారికి ఫిలిగ్రీ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

**భారీగా బీసీ నాయకుల చేరికలు**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, అదే విధంగా బీసీల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్నజాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి బీసీ నాయకుల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె పోరాటంలో మేము సైతం అంటూ పెద్ద ఎత్తున బీసీ నాయకులు జాగృతి లో చేరుతున్నారు. తాజాగా తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ, గొరిగె రాధిక, మేడే సరిత, మేడే బాపురాజు,వీరమల్ల శారద, శివ పటేల్ సహా పెద్ద సంఖ్యలో బీసీలు జాగృతి లో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు కవిత గారు. అదే విధంగా చెంగిచర్ల ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు కూడా జాగృతి లో చేరారు. కవిత గారి పోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. అటు తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్, మియాపూర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు యువకులు మరియు తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్, మూసారాంబాగ్, మేడ్చల్ కు చెందిన విద్యార్థులు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.

# కేకే సర్వే రిపోర్ట్‌పై కాంగ్రెస్ ఆగ్రహం

● ఎన్నికల కోడ్ను ఉల్లంఘించిందని ఆరోపణ ● కేటీఆర్, హరీష్ డైరెక్షన్‌లో సర్వే విడుదల ● ఎలక్షన్ కమిషన్‌కు బల్మూరి వెంకట్ ఫిర్యాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సర్వే వివాదం రచ్చ రేపుతోంది. కేకే సర్వే సంస్థ విడుదల చేసిన సర్వే రిపోర్ట్పై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఓ) సాయిరాం ను కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ భేటీ కోట్ల విజయభాస్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, కేకే సర్వే సంస్థ విడుదల చేసిన సర్వే పూర్తిగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్న సమయంలో ఇలాంటి సర్వేలను ప్రచురించడం నిషేధమని గుర్తు చేశారు. అయితే కేకే సర్వే ఉద్దేశపూర్వకంగానే విడుదలైందని, ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.

కేకే సర్వే రెండు గంటల్లోనే తయారు చేసిన ఒక లిస్ట్ను "సర్వే రిపోర్ట్"గా విడుదల చేసిందన్నారు. ఇది పూర్తిగా కేటీఆర్, హరీష్ రావు డైరెక్షన్లో జరిగిన చర్య అని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఈ సర్వే ఉపయోగపడిందని అన్నారు. గతంలో హర్యానాలో కూడా కేకే సర్వే సంస్థ ఇలాగే అడ్డగోలుగా సర్వేలను విడుదల చేసి, ఫలితాలు అసలు వాస్తవాలకు పొంతన లేకుండా ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి తప్పుడు సర్వేల ద్వారా ప్రజల అభిప్రాయాలను మలుపు తిప్పే ప్రయత్నాలు అంగీకారయోగ్యం కాదని వారు పేర్కొన్నారు. కేకే సర్వే సంస్థపై చర్యలు తీసుకోవాలని ఆర్ఓను కోరిన ఎమ్మెల్సీలు, రేపు ఎలక్షన్ కమిషన్ కమిషనర్ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అదనంగా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్కు కూడా మెయిల్ ద్వారా ఫిర్యాదు పంపనున్నట్లు చెప్పారు. "జూబ్లీహిల్స్లో ఓటమి ఖాయం అని తెలుసుకున్న కేటీఆర్, హరీష్ రావు ఇలాంటి డ్రామాలకు దిగుతున్నారు. కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు. మా అభ్యర్థి ఘన విజయాన్ని సాధిస్తారని సంపూర్ణ విశ్వాసం ఉంది," అని బల్మూరి వెంకట్ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

● ప్రశ్నించిన వారిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేస్తున్నారు ● బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని , ప్రశ్నించిన వారిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేస్తున్నారని బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక లో ప్రచారానికి వెళ్లిన నిరుద్యోగుల పై కాంగ్రెస్ గుండాల దాడులను ఖండిస్తున్నాం .నిరుద్యోగులు తమకు జరిగిన అన్యాయం పై జూబ్లీహిల్స్ ఓటర్లకు వివరిస్తున్నారు . తమను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలని నిరుద్యోగులు ప్రచారం చేస్తున్నారు . నిరుద్యోగులు నిజాలు చెబుతుంటే కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు . ఎవరైనా ప్రచారం చేసుకునే హక్కు ఉంది ..నిరుద్యోగుల ప్రచారాన్ని అడ్డుకుంటే కాంగ్రెస్ నేతలకు గుణపాఠం తప్పదు . ఇన్ని కేబినెట్ సమావేశాలు జరిగాయి .ఎపుడైనా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ల పై చర్చించారా ? నోటిఫికేషన్ల పై చర్చించడం పై చేత కాని కాంగ్రెస్ నేతలకు నిరుద్యోగుల పై దాడులకు మాత్రం చేతులు లేస్తున్నాయి . ఇలాంటి దాడులకు నిరుద్యోగులు భయపడరు. గతం లో కాంగ్రెస్ పార్టీ కి నిరుద్యోగులు మద్దతు ఇస్తే లేని తప్పు ఇపుడు బీ ఆర్ ఎస్ కు మద్దతు ఇస్తే తప్పయిందా ? ఫీజు రీ ఇంబర్స్మెంట్ చేయనందుకు రేపట్నుంచి ప్రొఫెషనల్ కళాశాలల యాజమాన్యాలు సమ్మెకు దిగుతున్నాయి . ఈ సమ్మెకు బీ ఆర్ ఎస్ వి పూర్తి మద్దతు నిస్తుంది కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వడం ఇదే ప్రథమం . 8 వేల కోట్ల రూపాయల ఫీజు రీ ఇంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి ప్రభుత్వం సమ్మెను వెంటనే ఆపాలి. ఎన్ని ఎత్తుగడలు వేసినా జూబ్లీ హిల్స్ లో బీ ఆర్ ఎస్ దే విజయం . అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చినంత మాత్రాన ముస్లిం లు కాంగ్రెస్ కు ఓటెయ్యరు . బీ ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షుడు తుంగ బాలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిరుద్యోగులు తమ డిమాండ్ల కోసం ప్రచారం చేస్తుంటే అడ్డుకున్నారు. నిరుద్యోగులపై కాంగ్రెస్ . వాళ్లు దాడులు చేశారు. ప్రచారానికి పర్మిషన్ ఉందా . అని పోలీసులు నిరుద్యోగులను బెదిరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అశోక్ నగర్ కు రాహుల్ గాంధీని తీసుకువెళ్లి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 5వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. కోడ్ ఆఫ్ కండక్ట్ కింద నిరుద్యోగులపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టాలి. షాద్ నగర్ లో ప్రిన్సిపాల్ వ్యవహారశైలిపై విద్యార్థులు రోడ్డు ఎక్కారు. రంగారెడ్డిజిల్లా షాద్ నగర్ లో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న మహిళా ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ ,బీ ఆర్ ఎస్ వి ప్రధాన కార్యదర్శి పరశురామ్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండు గౌడ్ పాల్గొన్నారు.

# మణుగూరు పార్టీ కార్యాలయం దహనం

ఘటనపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పార్టీ కార్యాలయం దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే కేటీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుతో ఫోన్లో మాట్లాడారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు.త్వరలోనే మణుగూరును సందర్శించి, అదే ప్రాంతంలో పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి నిర్మాణం చేసుకుందామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నలుమూలలా, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని దాకా ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని ఫైర్ అయ్యారు. కాగా, ఆదివారం ఉదయం మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలోని ఫర్నీచర్ను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగులబెట్టారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో మణుగూరులో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలి వద్ద భారీగా మోహరించి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ కార్యాలయంగా.. చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

## శ్రీనిధి యూనివర్సిటీ టీపీజీఎల్ మూడవ రౌండ్ అద్భుత ఫలితాలు




హైదరాబాద్ : హైదరాబాద్ గాల్ఫ్ అసోసియేషన్ వేదికగా జరిగిన శ్రీనిధి యూనివర్సిటీ టీమ్ ప్రీమియర్ గాల్ఫ్ లీగ్ మూడవ రౌండ్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫోర్సమ్స్ ఫార్మాట్లో ఆటగాళ్లు అద్భుత సమన్వయంతో ఆడుతూ వ్యూహాత్మక ప్రతిభను ప్రదర్శించారు. గ్రూప్ Aలో హల్దీ ఫెయిర్వేస్ 124 పాయింట్లతో రోజు విజేతగా నిలిచింది, గ్రూప్ Bలో గన్నర్స్ 121 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకుంది. మొత్తంగా ఎషాన్ ఎటి మరియు ఆదిత్య బొమ్మరాజు (హల్దీ ఫెయిర్వేస్) 38 పాయింట్లతో ఫోర్సమ్స్ విభాగంలో అగ్రగాములుగా నిలిచారు.ఇండెక్స్ 1-12 విభాగంలో రామ్ సి., ఆర్సీ ముప్పిడి మరియు వి.వి.ఎస్.ఎన్. రాజు (స్టార్జ్) 24 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు, ఇండెక్స్ 1-9లో అహ్మద్ మొహమ్మద్ మరియు వెంకట మచవరపు (హైదరాబాద్ స్లేయర్స్) 21 పాయింట్లతో మెరిపించారు. మొత్తం లీడర్బోర్డ్లో గ్రూప్ Aలో హల్దీ ఫెయిర్వేస్ 383 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, లండన్ రాయల్స్ 370 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు. గ్రూప్ Bలో గన్నర్స్ 371 పాయింట్లతో ముందంజలో ఉన్నారు, వీరి వెనుక శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ 351 పాయింట్లతో నిలిచారు. టీపీజీఎల్లో పోటీ తీవ్రంగా మారుతుండగా, తదుపరి రౌండ్ ఫలితాలపై ఆసక్తి పెరుగుతోంది.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షం

హైదరాబాద్, నారాయణపేట సహా పలు జిల్లాల్లో వాన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో ఆదివారం నాడు భారీ వర్షం కురిసింది. పటాన్చెరు, లింగంపల్లి, ఆర్సిపురం, శేర్లింగంపల్లి, గచ్చిబౌలి, మియాపూర్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వాన కురువగా, సెంట్రల్, వెస్ట్ హైదరాబాద్ అంతటా భారీ వర్షం కురుస్తు వస్తోంది. ఇది నేడు సోమవారం కూడా కొనసాగే అవకాశం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా భారీ వర్షానికి రోడ్లు జలమయం అయ్యి, పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి వాన నీటిని తొలగించే పనిలో పడ్డారు. కాగా హైదరాబాద్ తోపాటు నారాయణపేట, మహబూబ్నగర్, నిజామాబాద్, సిద్ధిపేట, మెదక్, సిరిసిల్లలోనూ భారీ వర్షం కురిసింది.

## జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. టీజేటీఎఫ్ నూతన కమిటీని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు ఆదివారం ప్రకటించారు. తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఇలా ఉంది. అధ్యక్షులు - మోరం వీరభద్రరావు, ఉపాధ్యక్షులు - బుర్ర రమేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి - జాడి శ్రీనివాస్ , కోశాధికారి - ఘనపురం దేవేందర్ ఉన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 3 నవంబర్ 2025

suryaeditpage@gmail.com

## ఆమె



వేకువజామున చుట్టుకున్న
దుప్పటిని బలవంతంగా
పక్కకు నెడుతూ....
కళ్ళకు కమ్ముకున్న మత్తును
విదిలించుకుంటూ మేళకువకు
స్వాగతమిస్తూ....
మదిని కుళ్ళబొడుస్తున్న
బాధ్యతలను తలచుకుంటే
మరో ఉదయానికి నాంది పలుకుతూ...
గుబాళిస్తున్న చెమట పరిమళాన్ని
పవలకొంగుతో అద్దుకుంటూ
జారుతున్న వెంట్రుకలను విసుక్కుంటూ..
ఆమెలోని సహనానికి
పరీక్షపెడుతున్న నవ్వుతూ నలిగిపోతూ...
పడకమీద పరువుతో
భారాన్ని పంచుకుంటున్న ఆమె..
నిస్సహాయంగా ప్రశ్నిస్తుంది ??
రేపటి ఉషస్సుగా మార్పు
వుంటుందేమోనని...!!

**వాని జ్యోత్స్న, 9866843005**

## జ్ఞాపకాల కంబళి



ఆ రోజు...
కాలేజీనుండి బయలుదేరుతూనే
వరుణుని ఆలింగనానికి గురయ్యాను.
వానజల్లు తనువును తాకగానే,
మనసు వెదల్లింది,
బాల్యపు పడవల పరిమళాన్ని
ఆరోజుల్లో..
చినుకు పువ్వుని ముద్దాడితే
మనసులు మురిసిపోయేవి.
కాగితపు పడవల్ని తయారుచేసి
పోటీపడి వాన నీటిలోకి వదలడం,
అవి ప్రవాహంలో కొట్టుకువెళుతుంటే
నాది ఫస్ట్ అంటే, నాదే ఫస్టంటూ
గోల గోల చేయడం.
ఇంటి చూరునుండి జారుతోన్న
నీటి ధారలకింద
అరచేతులు అడ్డంపెట్టి,
చిందిన నీటి బిందువులు
మోముకు తాకుతోంటే పులకించిపోవడం.
అమ్మ వారించినా
వర్షంలో తడిసి ముద్దవుతూ
వానావాన వల్లప్ప పాడుతూ,
చిలిపి చిందులు వేస్తూ
తుళ్ళి తుళ్ళి పడడం,
అనక జలుబుచేసిందని
బడికి ఎగనామంపెట్టడం.
ప్రచేతుని ప్రేమకు గురయి
గట్టిదనం కోల్పోయిన మట్టి,
నడుస్తున్న నా పాదాలను మెల్లగా,
తనలోకి చల్లగా తీసుకుంటుంటే
ఆ పాదముద్రలు చూసి మురిసిపోవడం.
ఎన్నో మధురానుభూతులు,
మరెన్నో ఆనందాలు.
జ్ఞాపకాల మాయా కంబళి
నాపై వాలిన మరుక్షణం,
జలపతి కౌగిలింతల్లో వచ్చిన
చలిచిరుల స్నానంలో ప్రవేశించిన
నను వెచ్చదనపు తాదాత్మ్యతతో
తీసుకెళ్లింది నన్ను మరోలోకానికి,
చేర్చింది ఇంటికి భద్రంగా...

**వేమూరి శ్రీనివాస్, 9912128967**

## కోటి దీపోత్సవం



మదిపొరలలో విరిసిన ఆనందం
చీకట్లను పారదోల్లే వెలుగుల పర్వం
పాపాలను హరించే శాంతుల హారం
బంగారు వెలుగుల్లో భాగ్యనగరం
శోభామయమం
సుఖ శాంతులు సౌరభాలు
రావాలని ప్రణమిల్లుతూ
హరిహరులకు దీప హారతులు
అజ్ఞానం అనే తిమిరాన్ని
పారదోలి జ్ఞాన దీపాలను వెలిగించాలి
మనలో స్వార్థం సమసిపోయేలా
స్వార్థ చింతనలను
కాల గతిలో కలిపి
మనసు కోవెలలో
మానవత్వపు జ్యోతి వెలిగించాలి
శుభాన్ని కోరుతూ
మనందరి జీవితాల్లో కార్తీక పున్నములు
రావాలి
ముందుకు సాగుతూ
ఆశాజ్యోతిని వెలిగించాలి
అవునే
విశ్వమంతా తేజోమయం

**నెల్లుట్ల సునీత 7989460657**

## భయ సంచారం

నేనొక భయాన్ని
భక్తులకు భయమెందుకని
బోధనలు చేసే
భారతీయ గురువుని-
ప్రవక్తయైని గుర్తు చెబుతూ
ఆహ్లాదాన్ని మాత్రం
ఆహ్వానించని
అభూత కల్పనల
అధికారిని.....
అరుణోదయపు అందాలు
కనుమరుగు చేస్తూ ఉన్న
గంటల దూరంలో ఉన్న
చీకటిని తలచి ఒంటరిగా
ఏడుపును
కుమ్మరించుకుంటున్న
భయలోకపు దిమ్మరిని..
దైవమే చెంత నిలిచినా
ఎందుకో తెలియని
ఏమిటో ఎరుగని
హీనమైన దైన్యాన్ని గని
దేనికి దిగులని
పొటిపిస్తు మనసుని
పాతాళానికి అణిచే వేయని
అవనిలో అగుపడుతూ ఉన్న
అనారోగ్యపు ఆలోచనల
సంచారిని......

**కోడూరి రవి,9491470260.**

# గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన శ్రీకృష్ణుడు

## శ్రీ మహాభాగవత కథ-59





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమ్మతురుని పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నలీల 'జ్వాల' మతికై**

గోపికా వస్త్రాపహరణం అనంతరం, వారు వచ్చి అడిగిన తరువాత వారి వస్త్రాలను వారికిచ్చి, గోపికలను అనుగ్రహించి, వ్రేపల్లెకు పంపించి, కృష్ణుడు ఆవులను తోలుకుని బృందావనానికి దూరంగా పోయి మేపసాగాడు. ఎండాకాలం కావడంతో గోప బాలురంతా, గొడుగుల్లాగా నీడనిస్తున్న వృక్షాలను ఆసరా చేసుకుని వాటి కింద నిలుచున్నారు.అక్కడి నుండి అంతా కలిసి యమునానదికి వెళ్లారు. అక్కడ పెద్ద మడుగులో గోవులకు నీరు తాగించి, వారూ తాగి, నదీ తీరంలో పశువులను మేపారు. తమకు ఆకలిగా వుందని బాలకులంతా బలరామకృష్ణులకు చెప్పారు.

సమీపంలో, అదే వనంలో, వేదవేద్యులైన బ్రాహ్మణులు కొందరు స్వర్గానికి పోవాలని అంగిరసం అనే యజ్ఞం చేస్తున్నారని, వారి దగ్గరికి పోయి తమ పేరు చెప్పి అన్నం అడగమని చెప్పాడు కృష్ణుడు. ఆయన చెప్పినట్లే వారు పోయి, బ్రాహ్మణులకు నమస్కారం చేసి, బలరామకృష్ణులు పంపగా వచ్చామని, తమకు ఆకలిగా వుందని అన్నం పెట్టమని కోరారు. తాము ఎవరి కొరకైతే యజ్ఞం చేస్తున్నామో ఆ సర్వేశ్వరుడే వారిని పంపాడని ఊహించలేక, అజ్ఞానంతో ఆ బ్రాహ్మణులు, గోపబాలకులకు అన్నం లేదు పొమ్మని కఠినంగా చెప్పారు. వారంతా నిరాశతో తిరిగొచ్చి విషయాన్ని చెప్పారు కృష్ణుడికి. మళ్లీ పోయి, ఈ సారి బ్రాహ్మణుల భార్యలను తన పేరు చెప్పి అడగమని అన్నాడు కృష్ణుడు. వారు ఆయన చెప్పినట్లే బ్రాహ్మణుల భార్యలను అన్నం అడిగారు. వెంటనే బ్రాహ్మణ స్త్రీలు తొందర-తొందరగా ఆహారాన్ని పాత్రలలో నింపుకుని, భర్తలు అడ్డుపడుతున్నా వినకుండా, శ్రీకృష్ణుడి దగ్గరకు బయల్దేరారు.

వెళ్లి నందనందనుడిని దర్శించుకున్నారు. భువనమోహనమైన వేషంలో వున్న శ్రీకృష్ణుడిని బ్రాహ్మణ కాంతలు కన్నుల కరవు తీరా చూశారు. హృదయంలోనే ఆ మహానుభావుడిని ఆలింగనం చేసుకున్నారు. వారిని చూసి నవ్వుతూ శ్రీకృష్ణుడు, కుశలప్రశ్నలువేశాడు గృహస్థులైన వారి భర్తలు, భార్యలతో కలిసి యజ్ఞాన్ని పూర్తి చేయాల్సి ఉన్నందున, వారినివెంటనే యజ్ఞశాలలకు పొమ్మన్నాడు. అక్కడికి పోతే తమ భర్తలు శిక్షిస్తారని, తమను ఇక్కడే కృష్ణుడి దాస జనులుగా భావించి రక్షించమని వేడుకున్నారు బ్రాహ్మణ స్త్రీలు. వారి భర్తలు తన అనుగ్రహం వల్ల ఏమీఅనరని, పైగా మెచ్చుకుంటారని, దేవతలు కూడా వారిని మెచ్చుకుంటారని, తనను ధ్యానించినందున కర్మభంధకుములైన దేహాలను విడిచి తనలో ఐక్యం అవుతారని చెప్పి వారిని సమాధాన పరచాడు కృష్ణుడు. ఇలా కృష్ణుడికి అన్నం తీసుకుని పోయి పెట్టి కృతార్థులైన తమ భార్యల సంగతి తెలుసుకుని బ్రాహ్మణులు తమ చంచలత్వానికి బాధపడ్డారు. తమలాగా హోమం, అధ్యయనం, తపం, జపం, వ్రతాలు చేయకపోయినా తమ భార్యలు హరి కృపకు పాత్రులయ్యారు కదా అనుకున్నారు. ఇలా అనుకుని, పశ్చాత్తాపంతో, శ్రీకృష్ణుడికి వారున్న చోటునుంచే మొక్కారు. కంసుడి భయం వల్ల కృష్ణ సందర్శనం చేసుకోకుండానే వెళ్లిపోయారు.

ఇంతలో యమునా నదీతీరంలో వున్న కృష్ణుడి దగ్గరికి ఇంద్రయాగం చెయ్యాలని చెప్పడానికి నందుడు మొదలైన వారొచ్చారు. యాగం చెయ్యడానికి కారణం, దాని ఉద్దేశం ఏమిటో చెప్పమని వారిని అడిగాడు కృష్ణుడు. వర్షాధిపతైన ఇంద్రుడికి ప్రీతి కలిగించడానికి అందరూ చేస్తున్నట్లే మనంకూడా చేస్తే, ఇంద్రుడు సంతోషిస్తాడని, దానివల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి, భూమిలో కసవు పెరిగి, వాటిని ఆవులు మేసి, పాడి-పంట పెరుగుతుందని వారన్నారు. జవాబుగా శ్రీకృష్ణుడు, సృష్టి-స్థితి-లయలు రజస్సు, సత్వం, తమస్సు అనే మూడు గుణాల వల్ల అవుతుందని, వాటిలో రజోగుణం వల్ల జగత్తు జన్మించి మేఘాలు వర్షిస్తాయని, ఆ వాన వల్ల ప్రజలు వర్ధిల్లుతారని, ఇందులో ఇంద్రుడి ప్రమేయం ఏమీలేదని చెప్పాడు. ఇంద్రయాగం బదులు ఆవులకు, కొండలకు, బ్రాహ్మణులకు ప్రీతిగా యజ్ఞం చెయ్యడం మంచిదని అన్నాడు. ఆయన మాటలకు అంతా ఒప్పుకున్నారు. ఆయన చెప్పినట్లే చేశారు.

గొల్లలంతా కూడి గోవర్ధనగిరికి పూజానైవేద్యాలు సమర్పించారు. ఆటపాటలతో, ఆవులతో సహా గిరికి ప్రదక్షిణ చేశారు. అక్కడినుండి అంతా వ్రేపల్లెకు చేరారు. ఇదంతా తెలుసుకున్న ఇంద్రుడికి కోపం వచ్చింది. నవ మేఘాలను పిలిచాడు. కృష్ణుడి మాటలు మన్నించి గొల్లలు తనను వదిలేశారని, తన యాగం చెయ్యలేదని, కాబట్టి గొల్లలంతా మృత్యువును పొందే విధంగా రాళ్ల వాన కురిపించాలని చెప్పాడు. వెంటనే దట్టంగా కారుచీకటి ఆక్రమించింది.

వడగండ్ల, పిడుగుల సమూహంతో కురుస్తున్న వానవల్ల, ప్రళయ కాలంలోలాగా భూమంతా నీటితో నిండిపోయింది. కురుస్తున్న రాళ్లవానకు గోకులవాసులంతా పీడించబడ్డారు. తమను కాపాడమని అంతాకృష్ణుడికి మొరపెట్టుకున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి ఉరుముల, మెరుపుల, పిడుగుల, చప్పుళ్ల జలధారలు ఎరుగమన్నారు. ఇంద్రుడి గర్వం అణచాలని నిశ్చయించుకున్నాడు కృష్ణుడు. కరుణార్ద్ర హృదయుడైన కృష్ణుడు విలాసంగా, అవలీలగా, గోవర్ధన పర్వతాన్ని ఎత్తాడు. దాన్ని ఒక గొడుగులాగా పట్టుకున్నాడు. అందరినీ, వారి ఆవుల గుంపుతో సహా, ఆ గొడుగు కిందికి రమ్మన్నాడు. ఆయన చెప్పినట్లే అంతా ఆ కొండ కిందికి చేరి, వినోదంగా గడిపారు. ఇదిలా వుండగా, ఇంద్రుడి ఆజ్ఞానుసారం, మేఘాలు ఏడు రాత్రులు,ఏడు పగళ్లు ఎడతెరిపి లేకుండా వర్షాన్ని కురిపించాయి. ఆ వానలో ఏమాత్రం తడవకుండా గొల్లలంతా గోవర్ధన పర్వతం కింద హాయిగా వున్నారు. ఇంద్రుడు విసిగిపోయాడు. మేఘా లను మళ్లించుకుని తన లోకానికి వెళ్లిపోయాడు. గోవర్ధన పర్వతం కింద వున్న వారందరినీ బయటకు రమ్మని చెప్పాడు కృష్ణుడు. వారంతా అలాగే చేశారు. అంతా కృష్ణుడిని మనసారా దీవించారు. తరువాత వ్రేపల్లెకు అందరితో కలిసి చేరుకున్నాడు శ్రీకృష్ణుడు. అహంకారాన్ని వీడిన ఇంద్రుడు కామదేనువును వెంటబెట్టుకుని శ్రీకృష్ణుడిని సందర్శించాడు. ఆయన పాదాలమీద సాష్టాంగపడ్డాడు. ఆయనకు నమస్కరిస్తూ స్తోత్రం చేశాడు. తప్పు చేసిన తనను కరుణతో వీక్షించమని ప్రార్థించాడు. దానికి స్పందించిన కృష్ణుడు, ఇంద్రుడిని తన ఆజ్ఞానుసారం నడచుకోమని, కర్తవ్యపాలన చేయమని, గర్వం వద్దని చెప్పాడు. ఆ తరువాత దేవేంద్రుడు కృష్ణుడిని కామధేనువు పాలతో, దేవగంగ జలాలతో అభిషేకం చేసి,'గోవిందుడు' అని పేరు పెట్టాడు. ఆ తరువాత,ఒక ఏకాదశి నాడు నందుడు ఉపవాసం చేసి, ద్వాదశి పారణ కోసం అర్ధరాత్రి యమునా నదిలో స్నానం చేస్తుంటే, వరుణుడి దూత ఆయన్ను వరుణ పట్టణానికి ఎత్తుకు పోయాడు. ఆయన్ను తీసుకురావడానికి శ్రీకృష్ణుడు అక్కడికి వెళ్లాడు. ఆయన్ను చూసిన వరుణుడు, తన భటుడు పొరపాటున నం దుడిని తీసుకువచ్చాడని, తన అపరాధాన్ని సహించమని, మన్నించమని వేడుకున్నాడు. నందుడిని మర్యాదగా అప్పగించాడు. ఆయన్ను తీసుకుని శ్రీకృష్ణుడు వ్రేపల్లెకు తిరిగి వచ్చాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# బందనకల్ "మామిడిపండ్ల గంప" (బడి పిల్లల కథలు)

కంప్యూటర్లు సెల్ఫోన్లు వీడియో గేమ్ లతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నటువంటి నేటి కాలపు విద్యార్థులకు పుస్తకాలు చదవడం అంటే చిరాకు కలుగుతుంది.మరి చక్కటి బొమ్మలతో కూడుకున్నటువంటి కథలు, సాహస పూరితమైనటువంటి , వినోదాన్ని కలిగించేవి మంత్ర తంత్రాలతో కూడినటువంటి కథలను పిల్లలకు చెబితే ఆసక్తిగా వింటారు. మరి అలాంటి కథలను విద్యార్థుల చేత చదివిస్తే వారికి కాసేపైన మనసుకు ఉల్లాసం కలుగుతుంది పఠనం పట్ల వారికి శ్రద్ధ పెరుగుతుంది విద్యార్థులలో మంచిని పెంచి వారికి భవిష్యత్తులో మంచి విషయాలను చెప్పడానికి పుస్తక పఠనంపై వాత్సల్యం పెంచడానికి బంధనకల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో బడి పిల్లలు రాసినటువంటి 23 కథల సమాహారం "మామిడిపండ్ల గంప".

పిల్లలు కథలు వినడం మాత్రమే కాదు కథలను కూడా చక్కగా రాయగలరు అని చాటిచెప్పిన బంధనకల్ బడి పిల్లలకు ఆశీస్సులు. మాతృభాష పైన అభిమానం పెంచే విధంగా వారిని బాల రచయితలు కవులుగా తీర్చి దిద్దడంలో ముందున్న ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కథల సంపుటికి శీర్షిక పెట్టిన "మామిడి పండ్ల గంప" కథను పదవ తరగతి చదువుతున్న చిన్నారి పి .కీర్తన రాసింది. కథలో తొమ్మిదవ తరగతి చదివేటటువంటి ముగ్గురు స్నేహితులు కీర్తి ఐషు,సిరి క్లాసులో అల్లరి చేసే విద్యార్థులు. సెలవు ల్లో దొంగతనాన మామిడిపండ్లను తెంప డానికి ప్రయత్నం చేశారు





.యజ మాని వారిని చూసి మందలించడం, ఇకముం దు అల్లరి పనులు చేయమని, విసిగించ మని మొదటి తప్పుగా క్షమించమని తోట యజమానిని వేడుకోవడం వారి మాటలు విని పిల్లలు బుద్ధి మంతులుగా మారుతున్నందుకు యజమాని మామిడి పండ్లతో కూడిన గంప వారికే కానుకగా ఇవ్వడం బాగుంది. ఇదే స్ఫూర్తితో అల్లరి పనులు మాని మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకోవడం ఈ కథలోని కొసమెరుపు మరొక కథ "బాధ్యత." విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తే గొప్ప వాళ్ళుగా ఎదుగుతారు. అలాంటి ఇద్దరు ఉపాధ్యాయుల కథ "బాధ్యత"ను శ్రీవిద్య చక్కగా వివరించింది. అశోక్ ,గోపాల్ ఉపాధ్యాయుల కృషిని పేపర్ వాళ్ళు అందరికీ తెలియజేసేలా చెప్పడం చాలా బాగుంది. ఇంకో కథ "మార్పు కోసం". నేటి కాలం పిల్లలు సెల్ ఫోన్లతో కాలక్షేపం చేస్తూ రకరకాల గేమ్లాడుతున్నారు. ఒక విద్యార్థి చెట్టు కింద కూర్చొని సెల్ఫోన్తో రోజు ఆడేవాడు. ఇదీ గమనించిన తల్లిదండ్రులు మందలిస్తే చిన్నబోయి చెట్టు కింద కూర్చుంటే.. చెట్టు ఎందుకోసం అలా కూర్చున్నావు. నువ్వు ప్రతిరోజు ఇక్కడే కూర్చొని సెల్ఫోన్తో కాలక్షేపం చేశావు కనుక ,ఈరోజు నుండి పుస్తకం పట్టుకొని చదువుకో బాగా చదువు అనే చెట్టు చెప్పడం, ఆ విద్యార్థిలో మార్పు వచ్చి బాగా చదివి ఉద్యోగాన్ని సంపాదించాడు. ఈ కథ లో మంచి సందేశాన్ని శ్రావణ్ పదవ తరగతి విద్యార్థి అందించాడు.

మరో సందేశాత్మకమైన కథ "బడిలో గుణపాఠం". ఇప్పుడు పెద్దవాళ్లు నాటిన చెట్లు ఇప్పటి తరాలకు చల్లని నీడను ఫలాలను ఇస్తున్నాయి ఇప్పటి పిల్లల అవసరాలు తీరుస్తున్నాయి అందుకే చెట్లను పెంచాలి పర్యావరణాన్ని కాపాడాలి అనే మంచి సందేశాన్ని నితీష్క వైష్ణవి పాత్రల ద్వారా చిన్నారి సంజన చక్కగా వివరించిన తీరు అద్భుతం. మామిడి పండ్ల గంపలో బడి పిల్లల కథలలో మొత్తం 23 కథల్లో ఏదో ఒక సందేశాన్ని చిన్నారి విద్యార్థులు అద్భుతంగా అందించారు ఒక్కొక్క కథ ఒక్కొక్క అవివిద్యాన్ని కలిగి ఉన్నది విద్యార్థులను బాలకవులుగా రచయిత్రులుగా తీర్చిదిద్దడంలో ప్రోత్సహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా భాషాపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రత్యేకమైనటువంటి అభినందనలు

ఇలాంటి మామిడి పండ్ల గంప లాంటి కథలు మరెన్నో సృజనాత్మకత ఉన్న విద్యార్థుల నుండి మరెన్నో రావాలని కోరుకుంటూ విద్యార్థులకు ఆశీస్సులు. ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 48. పుస్తకం ధర 80 రూపాయలు. పుస్తకం ముఖచిత్రం రసాలతో నిండిన మామిడి పండ్ల గంపతో చిన్నారి విద్యార్థులతో ఆకర్షణీయంగా అందంగా తీర్చిదిద్దిన తీరు చాలా బాగుంది .

**పుస్తక ప్రతులకు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బందనకల్ , 9441672710**

**పుస్తక సమీక్షకులు : యాడవరం చంద్రకాంత్ గౌడ్ , 441762105**

# సమాజ అధ్యయనం 'కాల నాళిక' కవితా సంపుటి

**//గుడిలో లేడులే దేవుడు //కర్షకుని చెమటలో వుండి జగతిని నడుపుతున్నాడు // ప్రకృతమ్మ నవ్వులే వేదమంత్రాలుగా వింటున్నాడు//.అవకాశం కోసం చూస్తూ కూర్చుంటే ఆగేనా కాలం// కష్టంతో కడుపు నింపుకోవడం కాదు నేరం// అనుభవాల నాగళ్ళుతో జీవనక్షేత్రం దున్నితేనే ఆకలి దూరం// శ్రమతో నిండిన కలిమే సత్యమైన సౌభాగ్యం.//ఇలా నిత్యం సూత్యాలతో సాగిన కవితలు మణిహారం కాలం నాళిక.**

కవిత్వం ఒక తీరని దాహం.సమాజాన్ని అధ్యయనం చేస్తూ నే ,సమాజాన్ని తమ రచనల వైపు ఆకర్షించే వారు కవు లు. వారిలో ముక్కా శ్రీనివాస్ ఒకరు. వీరి రచనా శైలితో ముద్రితమైన కవితా సంపుటి "కాల నాళిక".

"కాదేది ప్రతిభకు ప్రతిబంధకం. అనే కవితను పరిశీలిస్తే

**"అంగవైకల్యము కాదులే / ప్రతిభకు ఆటంకము /నిద్రించే సంకల్పమేలే నిజమైన వైకల్యము!/ కలతల కడలిలో ఏడుస్తూ కూర్చుంటే దరిచేరదులే తీరము/ నిరాశలనే నిద్రబుచ్చితే / లరించే విజయమే అయ్యేను సొంతము!."**

కవిత యొక్క కేంద్ర భావం "సంకల్పం" చుట్టూ తిరుగుతుంది. అంగవైకల్యం లేదా బాహ్య పరిస్థితులు ప్రతిభకు అడ్డంకి కావని, నిద్రించే సంకల్పమే నిజమైన వైకల్యమని కవి స్పష్టం చేస్తారు. ఈ భావం ఆధునిక సమాజంలో వ్యక్తులు ఎదుర్కొనే మానసిక అడ్డంకులను సూచిస్తుంది. "కలతల కడలిలో ఏడుస్తూ కూర్చుంటే దరిచేరదులే తీరము" అనే పంక్తులు నిరాశలో మునిగి ఉండటం వల్ల లక్ష్య సాధన సాధ్యం కాదని సూచిస్తాయి.

ఈ కవితను విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, దాని భావం, శైలి, భాష, మరియు సామాజిక సందేశం గురించి లోతైన అవగాహన కలుగుతుంది.

**కవి హృదయం కలల సుందర రాగమై,/ భావనల గంగ తీరంలో కవిత్వపు పుష్పమై,/ అక్షరాల అమృత బిందువై ,ఆత్మలోని ఆర్తిని ఆలపించి,నిశ్శబ్దంలోని నిట్టూర్పులను నీలి కాగితంపై నడిపించి,ప్రేమ, వేదన, ఆశల సమ్మేళనం పదాలలో పరిమళించి,కవిత్వం కాంతిమంతంగా కాలాన్ని అధిగమించి నడుస్తుంది.** అందుకు నిదర్శనమే ముక్కా శ్రీని వాస్ గారి కవిత్వం.

విలియం వర్డ్స్వర్త్ గారి మాటల్లో "కవిత్వం అనేది శక్తివంతమైన భావోద్వేగాల స్వాభావిక ప్రవాహం, శాంతితో గుర్తు చేసుకున్న ఆ భావోద్వేగాల నుండి ఉద్భవిస్తుంది."అంటారుఅదే స్వభావంతో ముక్కా శ్రీనివాస్ రచించిన కవిత శ్రమయేవ జయతే!కవితలో ఇలా అంటారు.

**"ఆత్మవిశ్వాసాన్ని బందీ చేస్తే నవ్విపోదా సంకల్పం/ కాసు కోసమే బతుకంటే పారిపోదా అనుబంధం!/ కష్టపడి కడుపు నింపుకునే వాడు అవుతాడా ధరణికి భారం** "కవితను లోతుగా పరిశీలిస్తే తాత్విక సందేశాన్ని అందిస్తుంది. ఆత్మవిశ్వాసం, సంకల్పం, మానవ సంబంధాలు, మరియు శ్రమ యొక్క విలువలను కలిపి, జీవితంలో సమతుల్యత మరియు గౌరవప్రదమైన జీవనాన్ని సాధించడం యొక్క ప్రాముఖ్యతను కవి నొక్కిచెప్పా అనిపిస్తుంది . "శ్రమయేవ జయతే" అనే నీతి, కష్టపడి జీవించే వ్యక్తి





తన జీవితాన్ని విజయవంతం చేసుకోవడమే కాక, సమా జానికి కూడా స్ఫూర్తిగా నిలుస్తాడని స్పష్టం చేస్తుంది.

ముక్కా శ్రీనివాస్ "కాల నాళిక"కవితా సంపుటి తెలుగు సాహిత్యంలో మరో ఆణిముత్యం .పుస్తక ముఖచిత్రంలో పెద్ద గడియారం సమయం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. బంగారు ఆకుపచ్చ బ్యాక్గ్రౌండ్, మేఘాలు, చంద్రుడు నక్షత్రాలు ఒక కల్పనాత్మక , కవిత్వాత్మక వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంది.

తెలుగు కవి శ్రీశ్రీ గారి మాటల్లో 'కవిత్వం జీవన సత్యాన్ని, సమాజ యాథార్థ్యాన్ని హృదయంతో ఆవిష్కరించే కళ. అది ఒక సామాజిక శక్తి." సమాజంలో మార్పును తీసుకు రాగలదని అంటారు. కవి(ముక్కా శ్రీనివాస్ )తన మనసు లోతుల్లో మెరిసే ఆలోచనలను, భావాలను, సత్యాలను, బాధ్యతా నిబద్ధతతో నలుగురితో పంచుకోవాలని తపించే మనస్తత్వం గల కవిమిత్రులు.. వీరి రచనలు, సముద్ర తీరంలో అలల్లా అలసిపోని ఉప్పెనలై, సాహితీ ప్రియుల హృదయాలను తడమగల సమర్థవం తమైన సౌరభాలు.వీరు తీర్చిదిద్దిన కవితా సంపుటి 'కాలం నాళిక'శబ్దధ్వనుల సౌరభంతో, అలంకారాల సమ్మోహనంతో, సాహితీ సముద్రం లో వెన్నెల ప్రయాణంలా , జీవనాదిలా సాగుతుంది..

అందులోని మరో కవితను పరిశీలిస్తే

**"ముళ్ళున్న పూలకొమ్మలాంటిదే జీవన రహదారి/ అజ్ఞానం తొలిగించే అక్షరజ్ఞానమే గెలుపు రహదారి/అలసిపోని ఎదురుచూపుల తలపుల్లో /వుండకూడదు నిశీధి/ అరుణ సోయగం పసిడి గంధమై చేరాలి నీ దరి / హృదయ వీణ లో వుండకూడదమ్మా అపశృతి/ గాయాల జ్ఞాపకాలు కాల్చేస్తేనే శాంతి/ క్రూర మైన కాలంతో పోరాడు తెగించి/ కన్నీటి బాధాలతో కలుగును నీకు విముక్తి!"** అంటారు కవి.

జీవితం గురించిన దృక్పథాన్ని ,పోరాటాలను, ఆశలను విముక్తిని గురించి తెలియజేస్తూ. జీవితం పూల కొమ్మ లాంటిది అని గుర్తెతుచేస్తూ, కానీ ముళ్ళు కూడా ఉన్నాయి. జ్ఞానం ద్వారా అజ్ఞానాన్ని జయించవచ్చు అని అంతరంగా దాగిన సూక్ష్మాన్ని తెలియజేసారు. ఓపికతో ఎదురుచూపులు నెరవేరుతాయి. మనసులోని బాధలను తొలగించుకోవడం ద్వారా శాంతిని పొంద వచ్చు, కష్టాలతో పోరాడితేనే విముక్తి తప్పక సిద్ధిస్తుంది అంటారు కవి గా శ్రీనివాస్ గారు.తన జీవితం నేర్పిన పాఠాలను గుర్తుచేసుకుంటూ.

**అమ్మ కంటి వెలుగులో / బిడ్డ మనసు గాక వేరేది కనిపించునా సృష్టిలో/ అమ్మ అంతరంగం / మట్టి తొడిగిన మాణిక్యం కదా మహిలో.**అంటారు కవి. తల్లి మనసులో దాగిన ప్రేమాభిమానం ,కరుణ, పిల్లలపై అనురాగం నాలుగు మాటల్లో వివరించడం వీరికి మాత్రమే సాధ్యమైన శైలి. ఇటువంటి కవిత్వం చదవండి ఆదరించండి.

ముక్కా శ్రీనివాస్, మిర్యాలగూడ వారిని ఆశీర్వదించి, మరెన్నో రచనలకు ప్రోత్సాహం అందించండి.

**ప్రతులు కొరకు సంప్రదించండి. ముక్కా శ్రీనివాస్ , మిర్యాలగూడ , 9247501432.**

**పుస్తక పరిచయకర్త - రాము కోలా. దెందుకూరు. 9849001201**

# పి.టి. మాధవ్ "పంచవటి" (5) నాటికల సమీక్ష

పిటి మాధవ్ ఒత్తి రీత్యా న్యాయవాది, ప్రవృత్తి రీత్యా నాటక రచయిత. వృత్తిపట్ల ఎంత అంకితభావం ఉందో, రచయితగా అంత నిజాయితీ ప్రతిభా నైపుణ్యాలు ఉన్న రచయితగా ఆయన రచనలు రంగస్థల వేదికలపై సమర్థులైన దర్శకులు నటులు సాంకేతిక నిపుణుల సహకారంతో ప్రదర్శింపబడ్డ ప్రతిచోట ప్రేక్షకులను స్పందింప చేసి ఆలోచింపచేసి చప్పట్లు కొట్టించి.. ప్రదర్శించిన సమాజాలకు బహుమతుల పంట పండించిన నాటికలే! ఇందుకు నిదర్శనం ప్రతి రచనలో ఇతివృత్తం వైవిధ్యంగా సాగుతుంది. చట్టాలు పోలీసులు కోర్టులు సామాన్యులు నిజాయితీపరులు మానవత్వం

మూర్తీభవించిన మనుషులు, మనుషుల రూపంలో ఉన్న రాక్షసులు, సమాజం లోని వ్యక్తుల స్వార్థం- నిస్వార్థం వీటన్నింటిని దృశ్య కావ్యాలుగా, పసందైన సంభాషణలతో ప్రేక్షకులను రంజింపచేస్తాయి. అందమైన కల కరిగిపోయినంతసేపటిలో, వేగంగా కదిలిపోయే దృశ్య మాలికలతో ఉత్కంఠ భరితంగా ప్రేక్షకుడిని ఊపిరి బిగబట్టి చూసేలా చేసి, ఔచిత్యవంతమైన రచయిత ఇచ్చిన ముగింపుతో ఏకభవింప చేస్తాయి. చేదైన కఠోర సత్యాన్ని మింగించి ఆంతరంగిక మనో శుచి శుద్ధికి మాటల వైద్యం చేసే న్యాయవాది ఈ రచయిత. వర్తమాన కాలానికి దొరికిన ప్రతిభా ఉత్పత్తులు కలిగిన మానవత మూర్తి భావించిన, ఆంతర్యంలో రుషితుల్యుడైన రచయిత మాధవ్. అందుకే అతడి రంగస్థలం రచనలు కావ్యాలై సార్వత్రిక సత్యాలై, విశ్వజనహితమైన సందేశాలై, ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదించిన కళాత్మక కృతులు. పరిషత్తులు ప్రేక్షకులకు జాతీయస్థాయి నాటక నాటికల పోటీలు అని ప్రకటించుకుని, ప్రచారం చేసుకునే నేపథ్యంలో ఆ పదానికి నిజమైన అర్థం విలువ సంతరింప చేసే రచయిత పిటి మాధవ్ అని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ, ప్రవాసాంధ్రులుగా ఉన్న పొరుగు రాష్ట్రాల్లోని ప్రేక్షకుల మదిని దోచిన ఆత్మీయ నాటక బంధు, హితైషి, యథార్థ సత్యవాది.

ప్రతి రచయితకు ఒక సామాజిక నేపథ్యం స్పష్టమైన దృక్పథం వర్తమాన సమాజాన్ని తనదైన పరిశీలన పరిశోధనతో సమస్య మూలాలను వెతికి వాటిలోని న్యాయసంగతమైన నిష్కర్షను, అన్యాయంతో కూడిన స్వార్థం మోసం వ్యామోహం బరితెగింపుకు అక్షరబద్ధం చేసి వాస్తవాలను ఫ్రేములుగా రీల్స్ గా ప్రేక్షకులుగా విచ్చేసిన వారి విలువైన సమయాన్ని ఒక క్షణం కూడా వృధా పోనీయక పకడ్బందీగా, విజయవంతమైన సినిమాల స్క్రీన్ ప్లే రీతిలో నాటక రచన పటిష్టంగా బిగువైన రచనా శిల్పంతో సజీవ పాత్ర చిత్రణ చేసిన దర్శకుని చేతికి ఇస్తే ఆ ప్రదర్శన నాటక కళ అత్యున్నత ప్రమాణాలతో ప్రేక్షకులకు 'చాక్షుసీక్రతువుగా' పది కాలాలపాటు గుర్తుండిపోయే ఉత్తమ రచనగా, కళాకృతిగా ఆవిష్కారమవుతుంది. సాహిత్యం ఆలోచనామృతమన్న ఆర్ష వాక్కుని అక్షరసత్యంగా అటు పఠనీయ సాహిత్యంగా, ఇటు ప్రదర్శన కళారూపంగా రూపుదిద్దుకొని తెలుగు నాటక రంగంపై చిర ప్రతిష్ఠను సమకూర్చి పెడుతున్నాయి. ఇది ఇటీవల జనరల్ బోగీలు నాటిక రచన ప్రదర్శన వరకు ఈ పరంపర సాగుతోంది. సందర్భం వచ్చింది కాబట్టి ఇది రచయితగా పిటి మాధవ్ ఇప్పటివరకు చేసిన రచనల మూల్యాంకనం తప్ప ప్రస్తుతించటం కోసం రాసిన పొగడ్తల, పాక్షిక సత్యాలతో రాసింది కాదని మనవి. వస్తు,విషయ పరిపుష్టి కలిగిన కళారూపాలని సమగ్రంగా సమీక్షించుకొని రాయబడ్డ హృదయంలో నుంచి సంతృప్తికరమైన ప్రశంసా వాక్యాలుగా, అక్షర రూపం దాల్చిన ఆలోచనల సమాహారంగా, రచయిత నిజాయితీకి- సమీక్షకుని నిజాయితీ తోడై నిలిస్తే వెలువడే నిష్పాక్షిక సాంద్రమైన భావనాలహరి. ఇక ప్రస్తుతం ఆలోచనా విషయాలుగా ఉన్న మాధవ్ గారి ఐదు రచనలు గురించి సంక్షిప్తంగానే ఆయన మరి కాస్త వివరంగా చూద్దాం. ఒక క్రమంలో ఈ రచయిత నాటికలను పరిశీలించి వాటిలోని ఉత్తమోత్తమ గుణాలను మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను

ముందుగా లినల్లకోటు నవ్వింది లి నాటిక:. ప్రతి వ్యక్తిలోని అభిరుచికి అపేక్షకు అద్దం పట్టేది -ఎంచుకునే వృత్తి. ఆ వృత్తికి నూటికి నూరు శాతం న్యాయం జరగాలంటే వ్యక్తిగత నిబద్ధత కూడా తోడైతే ప్రవృత్తిగా, వృత్తిగత అనుభవాలను అభివ్యక్తం చేసి, సమాజం ముందు





ఉంచి బాధ్యులను ప్రత్యక్షంగా, ఇతరులను పరోక్షంగా ఆలోచింపచేసే గుణం ఆ వ్యక్తిని ఊరికే ఉండనివ్వదు. అతడి అభిరుచి కళారూపాల్లో దీన్నో ఒకదాన్ని ఎంచుకొని దీక్షగా తపస్సుగా పరమ పవిత్రంగా యజ్ఞంగా తన భావ పూర్ణ హవిస్సులను ప్రేక్షక దేవుళ్లకు పూర్ణాహుతిగా సమర్పిస్తుంది. అలాగా పి.టి మాధవ్ నాటక రచన ప్రస్థానంలో తొలి అడుగు తనకు సుపరిచితమై తాను జీర్ణించుకోలేని సత్యాలు నిద్ర పట్టనివ్వకపోవడమే కాక అసహనానికి గురి చేస్తుంటే రాయాలన్న తపన.. పర్యవసానంగా వెలువడిన ప్రథమకృతి "నల్లకోటు నవ్వింది". చట్టానికి ధర్మానికి మధ్య ఉన్న సరళరేఖను స్పష్టంగా దర్శింపచేయాలన్న దీక్షతో రాసిన నాటిక. ప్రధానంగా ప్రామిసరీ నోటుకు మూడేళ్ల గడువు తొలగిపోవాలని, కోర్టుల ఫీజులు సామాన్యుడికి, లేని వాడికి, సమాజంలో దోపిడికి, నిర్హేతుకమైన వివక్షకు బలయ్యే బలహీనుడికి అది మోయలేని భారంగా మారి న్యాయదేవతకు దూరంగా నిలిచిన వారి ఆర్థిక భారాన్ని తగ్గించి వారు కూడా ధైర్యంగా నిర్భయంగా సహేతుకమైన చట్టబద్ధమైన న్యాయం చేకూర్చమని కోర్టులను ఆశ్రయించే పరిస్థితి ఉన్నప్పుడే ప్రజాస్వామ్య విలువలకు 'మృగరాజ్యంలో మృగ న్యాయంలా' కాకుండా మనుష్య సమాజంలో న్యాయాన్ని ధర్మాన్ని కుంటు పడనీయకుండా సమాజాన్ని అసత్యాలతో రోగగ్రస్తం కానీ రాకుండా, మానసిక వైకల్యానికి గురికాకుండా కాపాడడం సాధ్యమవుతుంది' అన్న తథ్యాన్ని ప్రేక్షకులు ముందు నిలబెడుతుంది. మనుషుల్ని నమ్మి వారి అవసరానికి స్పందించి తమ నోరు కట్టుకుని ఆర్థికంగా దాచుకున్న దాన్ని దోచి ఇస్తే తీసుకున్న వ్యక్తి కృతఘ్నుంగా వ్యవహరించి అప్పు తీర్చడం మాట అటు నుంచి అసలు తీసుకోలేదని అబద్ధం ఆడితే?! ఉద్యోగం కోసం అర్థం అవసరమై, కూతురు పెళ్లికి కట్నం సమకూర్చలేని నిసహాయ స్థితి ఎదురైతే అటు భార్యాభర్తల మధ్య అనుబంధానికి అడ్డుతగులుతూ ఇటు సంతానం ద్వేషంతో రగిలిపోతుంటే ఆ ఇల్లు ఆ కుటుంబం ఆ వ్యక్తులు ఎంత మానసికంగా నలిగిపోతారో చూపుతుంది. సన్నివేశ

# పుస్తకాల తోటలో (63)

**డా: అమ్మిన @ 77298 83223**





తెలుగు బాలసాహితీ వికా సానికి నిలువెత్తుసాక్ష్యాలు అధ్యాప కులు అందునా తెలుగు బోధకుల కృషి అనం తం గా సాగుతున్న సమ యం ఇది, ఇందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లల వరప్రధాయినితెలుగు భాషోపాధ్యాయిని వి. సునంద గారి సంపాదకత్వంలో వెలువడిన మరో ఆణిముత్య కథా సంకలనం "నాగుపల్లి కథా కదంబం" మొత్తం 20 కథలు కలయి సంకలనంలోని కథా రచయితలంతా ఏడు నుంచి పదవ తరగతి చదువుతున్న చిన్నారులే!! "రాము మామిడి చెట్టు" నుంచి "అసలు దయ్యం" కథ దాకా సాగిన ఈ కథల వరుసలోని కథలన్నీ ఒకదాన్ని మించి ఒకటి అన్నట్టుగా ఉన్నాయి, ఈ రచయిత పిట్టలు వయసులో కొంచెం అయినా సృజన అనే కూతలో ఘనమే అనిపిస్తుంది కథలు చదువుతుంటే.!!

పిల్లల్లో ఉండే సహజ అమాయకత్వానికి అద్దం పడుతూ చెట్టుకు వాటి ఎదుగుదలకు అత్యవసరమైన గాలి, నీరు, వెలుతురు, ఎండ, ఎంత అవసరమో తెలిపిన విజ్ఞానాత్మక కథ "రాము మామిడి చెట్టు" మొదలు దొంగలు తమ స్వార్థం కోసం అడవి చెట్లను నరికి అమ్ముకోవడం కోసం చేస్తున్న పనిని అడ్డగించి అసలు రహస్యం బయటపెట్టిన సీతాపురం గ్రామస్తుల యుక్తి పూర్వక కథ "అసలు దయ్యం" వరకు గల ఈ కథా సంకలనంలోని మరికొన్ని కథలు కూడా అంతే ఆసక్తిదాయకంగా ఉన్నాయి.

**(మిగతా వచ్చేవారం)**

(గత వారం తరువాయి)

ఆలోచన లేకుండా ఎదుటివారు చెప్పిన మాటలు వినడం వల్ల కలిగే నష్టాలు గురించి కళ్లకు కట్టినట్టు చెప్పిన కథ "చెప్పుడు మాటలు", చెడ్డవారితో కలిసి తిరిగే మంచి వాళ్ళు సైతం ఒక్కోసారి కష్టాలపాలు కాక తప్పదు అనే నీతిని చాటింది "చెడ్డవారితో స్నేహం" కథ,

సమాజంలో మన తోటి వారైన బిచ్చగాళ్లను, పేదవారిని, మనకు తోచినట్లు సాయం చేసి ఆదుకోవాలి కానీ చులకనగా ఎన్నడూ చూడకూడదు అనే గొప్ప సందేశం అందించే కథ "బిచ్చగాళ్ళ జీవితం", దీనిలో "సుమ" అనే అమ్మాయి తన స్నేహితురాలు "హిమ" కు గల చులకన భావము ఎలా పోగొట్టిందో తెలియాలిఅంటే ఈ కథ ఆసాంతం చదవాలి, సాయం అనే మంచి గుణం వల్ల శత్రుత్వం నశించి అందరూ మిత్రులుగా మారుతారు అనే మంచి నీతిని చాటిన చక్కని కథ "పాము ముంగిస" పెద్దలు ఏది చెప్పినా చేసిన అది పిల్లల మేలుకోసం-పమే అది తెలియక అనవసరంగా పిల్లలు పెద్దవారిని అపార్థం చేసుకుంటారు, అచ్చంగా అలాగే అపార్థం చేసుకున్న 'లత'కు వాళ్ళ అత్తమ్మ ఎలా జ్ఞానోదయం చేసిందో తెలియాలి అంటే "పెద్దయ్యాక" కథ తప్పకుండా చదవాలి,

అసూయతో ఎవ్వరు ఎలాంటి ఆటంకాలు చేసినా అసలైన మన సొంత ప్రతిభతో ఏ ఆటంకానైనా అవలీలగా ఎదురు కోవచ్చు, అనే మంచి నీతిని తెలిపిన విలువైన కథ "నన్ను క్షమించు" ఇదే కోవకు చెందిన మరో మంచి కథ అసూయ, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, కష్టాల గురించి కళ్లకు కట్టినట్టు చెప్పిన మరో మంచి కథ "పెళ్ళికి వద్దు తొందర"

గొప్పతనం అనేది ప్రతి ఒక్కరిలో ఉంటుంది అది తెలియక చాలామంది మేము మాత్రమే గొప్పవాళ్ళం అని నానా గొప్పలకు పోయి తిప్పలు తెచ్చి పెట్టుకుంటారు అనే విషయం సూర్య చంద్రుల సాక్షిగా విడమర్చి చెప్పిన మరో మంచి కథ "ఎవరు గొప్ప?" ఇలా ప్రతి కథ ఒక కొత్తదనంతో ఆసక్తి కలిగించేలా వ్రాసిన పిల్లలు వారిని ఎంపిక చేసి ఒకచోట చేర్చిన సంపాదకులు అభినందనీయులు, కొత్తగా కథలు రాయాలి అనుకునే పిల్లలంతా విధిగా చదవాల్సిన కథల పుస్తకం "నాగుపల్లి కథా కదంబం"

**నాగుపల్లి కథా కదంబం (పిల్లల కథలు) పేజీలు:48,**

# బిజినెస్

## కిష్నా కొత్త షోరూం తెలంగాణలో ప్రారంభం



కిష్నా డైమండ్ మరియు గోల్డ్ జ్యువెలరీ తెలంగాణలో ఐదవ ప్రత్యేక షోరూం ప్రారంభాన్ని కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఘనశ్యామ్ ధోళకియా సానుకూలంగా పాల్గొన్నారు. షోరూం ప్రారంభోత్సవంతో పాటు వినియోగదారులకు డైమండ్ జ్యువెలరీపై 75% వరకు మరియు గోల్డ్ జ్యువెలరీపై 25% వరకు మేకింగ్ చార్జీలు తగ్గింపు అందజేయడం జరిగింది.

వినియోగదారులు ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనపు 5% తక్షణ డిస్కౌంట్ కూడా పొందవచ్చు. అలాగే షాపింగ్ చేసిన వారికి 1000కు పైగా స్కూటర్లు మరియు 200కు పైగా కారు గెలవడానికి అవకాశం ఉన్న "షాప్ %ఆ% విన్" ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు.

శ్రీ ఘనశ్యామ్ ధోళకియా తెలిపారు, తెలంగాణలో మా మార్కెట్ వృద్ధి చెందుతోంది. ఐదవ షోరూం ప్రారంభం ద్వారా ప్రతి ముఖ్య ప్రాంతంలో కిష్నా స్థిరమైన ఉనికిని కొనసాగిస్తుంది. ప్రతి భారతీయ మహిళకు డైమండ్ జ్యువెలరీ అందుబాటులో ఉండేలా చేయాలనే "హర్ ఘర్ కిష్నా" కాంక్షను సాధించడంలో ఇది ఒక మెట్టు.

కిష్నా వినియోగదారులకోసం మాత్రమే కాకుండా సమాజానికి తిరిగి ఇచ్చే విధంగా రక్త దాన శిబిరం, ఆహార పంపిణీ, వృక్షార్పణ కార్యక్రమాలను కూడా ప్రారంభోత్సవ సందర్భంలో నిర్వహించింది. కరీంనగర్‌లో కిష్నా పరిచయం ద్వారా స్థానికుల నాణ్యమైన, అద్భుతమైన జ్యువెలరీ అనుభవాన్ని పొందగలుగుతారు.

కిష్నా షోరూం ప్రారంభంతో స్థానిక వ్యాపార రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. వినియోగదారులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన షోరూంలో విభిన్న డిజైన్లు, నాణ్యమైన జ్యువెలరీని సులభంగా పరిశీలించవచ్చు. స్థానిక కస్టమర్లు, కుటుంబాలు మరియు యువతకు ప్రత్యేక ఆఫర్లు, రివార్డులు అందించడంతో కిష్నా బ్రాండ్ ప్రాధాన్యతను పెంపొందిస్తోంది. కొత్త షోరూం ద్వారా కరీంనగర్ ప్రజలకు డైమండ్ మరియు గోల్డ్ జ్యువెలరీ కొనుగోలులో అత్యుత్తమ అనుభవాన్ని కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

### గోద్రేజ్ కన్స్యూమర్ ఫలితాలు బలంగా, వ్యూహాత్మక కొనుగోలు ఒప్పందం



గోద్రేజ్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (జిసిపిఎల్) సంస్థ 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను ఏకీకృతమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జిఎస్టీ మార్పుల ప్రభావం ఉన్నప్పటికీ, సంస్థ మొత్తం విక్రయాల్లో 4% వృద్ధిని సాధించింది. స్వదేశీ వ్యాపారంలో 3% పరిమాణ వృద్ధి నమోదైంది. ఇండోనేషియా విభాగం స్వల్ప వృద్ధిని చూపగా, అమ్మకాలు 7% తగ్గాయి. ఆఫ్రికా, అమెరికా, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో 25% రూపాయల పరంగా, 15% స్థిర కరెన్సీ పరంగా వృద్ధి చోటుచేసుకుంది. లాటిన్ అమెరికా విభాగంలో రూపాయల పరంగా 9% తగ్గుదల, కానీ స్థిర కరెన్సీ పరంగా 5% వృద్ధి నమోదైంది.కన్సాలిడేటెడ్ ఇబిట్డా మార్జిన్ 19.3%గా నిలిచింది. తాత్కాలిక ప్రతికూల పరిస్థితుల కారణంగా, సంస్థ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే 2% తగ్గింది. అయినప్పటికీ, వ్యాపార బలంతో మరియు వ్యూహాత్మక నిర్ణయాలతో భవిష్యత్తులో వృద్ధి కొనసాగుతుందని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. అదనంగా, పురుషుల గ్రూమింగ్ బ్రాండ్ "మూచ్‌స్టాక్"ను కొనుగోలు చేసేందుకు గోద్రేజ్ కన్స్యూమర్ ఒక నిర్ణయాత్మక ఒప్పందం కుదుర్చుకుంది, ఇది సంస్థకు వ్యక్తిగత సంరక్షణ విభాగంలో మరింత విస్తరణకు దోహదం చేస్తుందని అంచనా.

### టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాలు రికార్డు స్థాయి అమ్మకాలు

TATA MOTORS

టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ అక్టోబర్ 2025లో దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో కలిపి 61,295 యూనిట్లు విక్రయించగా, ఇది గత ఏడాది ఇదే నెలలో విక్రయించిన 48,423 యూనిట్లతో పోల్చితే 27% వృద్ధి. పండుగ సీజన్‌లో ఈ పెరుగుదల కంపెనీకి చరిత్రలోనే అత్యధిక స్థాయి హోల్‌సేల్ మరియు రిటైల్ అమ్మకాలుగా నిలిచింది. మొత్తం ఎస్‌యూవీ విభాగం 47,000 కంటే ఎక్కువ యూనిట్లతో నెలవారీ అమ్మకాలలో 77% వాటా సాధించింది. అలాగే ఇ.వి అమ్మకాలు 9,286 యూనిట్లకు చేరి 73% వార్షిక వృద్ధిని చూపించాయి. ఈ ఉత్సవ కాలంలో నెక్సాన్ మోడల్ అమ్మకాలు 50% పెరుగుదలతో విశేషంగా నిలిచాయి. హారియర్ మరియు సఫారి మోడళ్లు కలిపి 7,000 యూనిట్ల రికార్డు అమ్మకాలు సాధించాయి. కంపెనీ మొత్తం నెలవారీ బుకింగ్స్ అత్యధిక స్థాయికి చేరి, వినియోగదారుల విశ్వాసాన్ని ప్రతిబింబించాయి. నవరాత్రి నుండి దీపావళి వరకు 1 లక్ష వాహనాల డెలివరీలు జరిగాయి, గత ఏడాదితో పోల్చితే 33% పెరుగుదలను సూచిస్తుంది. టాటా మోటార్స్ విస్తృత పవర్‌ట్రెయిన్ ఎంపికలు, సరికొత్త ఇ.వి పోర్ట్‌ఫోలియో, మరియు పండుగ ఉత్సాహం కంపెనీకి బలమైన మార్కెట్ స్థిరత్వాన్ని అందించాయి.

### టయోటా కిర్లోస్కర్ అక్టోబర్ అమ్మకాల్లో విశేష వృద్ధి నమోదు




టయోటా కిర్లోస్కర్ మోటార్ అక్టోబర్ 2025లో మొత్తం 42,892 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, అందులో 40,257 దేశీయ అమ్మకాలు కాగా, 2,635 యూనిట్లు ఎగుమతులుగా పంపించబడ్డాయి. గత ఏడాది ఇదే నెలలో నమోదైన 30,845 యూనిట్లతో పోల్చితే 39% వార్షిక వృద్ధి. అలాగే సెప్టెంబర్ 2025లోని 31,091 యూనిట్లతో పోల్చితే 38% నెలవారీ వృద్ధి సాధించింది. ఈ వృద్ధి సంస్థ కార్యకలాపాల సమన్వయానికి, కస్టమర్-కేంద్రీకృత దృష్టికి, మరియు పండుగ సీజన్‌లో వచ్చిన మార్కెట్ ఉత్సాహానికి నిదర్శనం అని టయోటా ప్రతినిధి వరిందర్ వాధ్వా తెలిపారు.పండుగ సీజన్ సందర్భంగా కంపెనీ విడుదల చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్ మరియు 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ మోడల్స్ వినియోగదారులచే విశేష ఆదరణ పొందాయి. ఈ వేరియంట్లు ప్రత్యేక డిజైన్, ప్రీమియం లుక్ మరియు శక్తివంతమైన పనితీరుతో ఆకర్షణీయంగా నిలిచాయి. అదనంగా, టయోటా ప్రీ-ఓన్డ్ కార్ల విభాగాన్ని బలోపేతం చేస్తూ, చండీగఢ్‌లో కొత్త యూజ్డ్ కార్ అవుట్‌లెట్ ప్రారంభించింది. పండుగ కాలంలో అనుకూల ఆర్థిక స్థాయిలు, ప్రభుత్వ జిఎస్టీ సంస్కరణలు, మరియు వినియోగదారుల విశ్వాసం సంస్థ మొత్తం పనితీరుకు బలమైన ఊపును అందించాయి.

### కియా ఇండియా అక్టోబర్‌లో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదు



కియా ఇండియా 2025 అక్టోబర్ నెలలో దేశంలో ప్రవేశించినప్పటి నుండి తన అత్యుత్తమ అమ్మకాల రికార్డును సృష్టించింది. ఈ నెలలో కంపెనీ మొత్తం 29,556 యూనిట్లను విక్రయించి, గత సంవత్సరం అక్టోబర్‌లో విక్రయించిన 22,735 యూనిట్లతో పోల్చితే 30% వార్షిక వృద్ధి సాధించింది. ఈ చారిత్రాత్మక ప్రదర్శనకు సోనెట్ 12,745 యూనిట్లతో ప్రధాన పాత్ర పోషించింది. దీనితో పాటు విడుదలైన కారెన్స్ క్లావిస్ మరియు కారెన్స్ క్లావిస్ %ఈ% మోడళ్లు కలిపి 8,779 యూనిట్లు విక్రయించి వృద్ధిని మరింత వేగవంతం చేశాయి. అలాగే సెల్టోస్ %ళ% 7,130 యూనిట్ల అమ్మకాలతో స్థిరమైన డిమాండ్‌ను కొనసాగించింది.భారతదేశంలో తయారైన మొదటి 7 సీటర్ ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనంగా కారెన్స్ క్లావిస్ %ఈ% కస్టమర్ల నుండి విశేష స్పందన పొందింది. కియా ఇండియా ఇప్పటివరకు 2025లో 2,36,138 యూనిట్లు విక్రయించి, గత ఏడాది ఇదే కాలంలోని 2,15,443 యూనిట్లతో పోల్చితే 10% వృద్ధి సాధించింది. పండుగ సీజన్ ఉత్సాహం, జిఎస్టీ సంస్కరణలు, మరియు వినియోగదారుల విశ్వాసం కంపెనీ విజయానికి కీలక కారణాలుగా నిలిచాయి. కియా ఇండియా వినూత్న సాంకేతికత, స్థిరమైన మొబిలిటీ పరిష్కారాలు, మరియు విస్తృత ఉత్పత్తి శ్రేణిపై దృష్టి పెట్టి, దేశంలోని టియర్ 2, టియర్ 3 మార్కెట్లలో తన నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తోంది. అనంతపురం ప్లాంట్ నుండి ఇప్పటివరకు 15 లక్షల వాహనాల ఉత్పత్తి జరిపి, కియా దేశంలోని వేగంగా ఎదుగుతున్న ఆటోమొబైల్ బ్రాండ్‌లో ఒకటిగా తన స్థానం మరింత పటిష్టం చేసుకుంది.

### మారుతి సుజుకి అక్టోబర్‌లో చరిత్రాత్మక అమ్మకాల రికార్డు

MARUTI SUZUKI

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ 2025 అక్టోబర్‌లో తన ఎప్పటికీ అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. మొత్తం 2,20,894 యూనిట్లు విక్రయించగా, ఇందులో 1,80,675 దేశీయ అమ్మకాలు, 8,915 ఇతర ఓఇఎంలకు అమ్మకాలు, మరియు 31,304 ఎగుమతులు ఉన్నాయి. ఇది కంపెనీకి ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. కాంపాక్ట్ విభాగం (బలెనో, స్విఫ్ట్, వాగన్‌ఆర్, డిజైర్ మొదలైనవి) 76,143 యూనిట్లతో ప్రధాన భాగాన్ని సమకూర్చగా, యుటిలిటీ వాహనాలు (బ్రెజ్జా, ఎర్టిగా, గ్రాండ్ విటారా మొదలైనవి) 77,571 యూనిట్లతో బలమైన ప్రదర్శన చూపాయి. ఈకో వాన్ అమ్మకాలు 13,537 యూనిట్లకు చేరాయి, గత ఏడాది కంటే గణనీయమైన వృద్ధిని చూపిస్తూ.సూపర్ క్యారీ లైట్ కమర్షియల్ వెహికల్ విభాగంలో 4,357 యూనిట్లు విక్రయించబడగా, మొత్తం దేశీయ (పివిఎల్‌సివి) అమ్మకాలు 1,80,675 యూనిట్లకు చేరాయి. ఇది కంపెనీ స్థాపనకాలం నుండి అత్యధిక సంఖ్య. ఎగుమతులు 31,304 యూనిట్లకు చేరి అంతర్జాతీయ మార్కెట్లో కూడా బలమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు 1.3 మిలియన్ వాహనాల అమ్మకాలు నమోదయ్యాయి. పండుగ సీజన్ ఉత్సాహం, వినియోగదారుల విశ్వాసం మరియు బలమైన ఎస్‌యూవీ, కాంపాక్ట్ కార్ పోర్ట్‌ఫోలియో మారుతి సుజుకి విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి, ఇది భారత ఆటోమొబైల్ రంగంలో కంపెనీ అగ్రస్థానాన్ని మరింత బలపరిచింది.

## యువతకు భవిష్యత్తు సాంకేతిక నైపుణ్యాల శిక్షణ సమ్మానం



ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్పూర్‌లోని స్యామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్‌లో యువతకు శిక్షణ పొందినందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1600 మంది యువతకి సర్టిఫికెట్లు అందజేయగా, రాష్ట్రంలో డిజిటల్ విద్య మరియు భవిష్యత్తు నైపుణ్యాలపై ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. కార్యక్రమం యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సమస్యల పరిష్కారం వంటి సామర్థ్యాలను పెంపొందించడం లక్ష్యం.

స్యామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ద్వారా యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (, బిగ్ డేటా, కోడింగ్ %ఇ% ప్రోగ్రామింగ్ వంటి అత్యాధునిక నైపుణ్యాలు అందిస్తున్నాయి. ఈ కార్యక్రమం ఇప్పుడు 10 రాష్ట్రాల్లో విస్తరించబడింది మరియు 2025 నాటికి మొత్తం 20,000 మంది విద్యార్థులను శిక్షణ ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో 5,000 మంది యువత శిక్షణ పొందబోతున్నారు, ఇది దేశ స్థాయి లక్ష్యానికి 25% కంటే ఎక్కువ.

ఈ కార్యక్రమంలో స్త్రీల భాగస్వామ్యం 44% ఉండడం, స్యామ్సంగ్ కలుపుకొని మరియు సమాన అవకాశాలపై దృష్టి పెట్టినట్లు చూపిస్తుంది. విద్యార్థులు సాంకేతిక శిక్షణతోపాటు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ మరియు ఉద్యోగం కోసం కావలసిన నైపుణ్యాలు కూడా పొందుతున్నారు. స్యామ్సంగ్ మరియు ప్రభుత్వ భాగస్వామ్యంతో, యువతకు రాష్ట్రీయంగా ప్రామాణిక శిక్షణ అందించడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యం.

మొత్తానికి, స్యామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ కార్యక్రమం యువతకు భవిష్యత్తు సాంకేతికతలకు సిద్ధం చేయడం, ఆత్మనిర్భర భారతానికి తోడ్పడడం, మరియు డిజిటల్ పరిజ్ఞానంతో సామాజిక మరియు ఆర్థిక అవకాశాలను సృష్టించడం లక్ష్యం. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యాఖ్యల ప్రకారం, ఈ కార్యక్రమం రాష్ట్ర యువతకు ఉపాధి, గౌరవం మరియు స్వయం ఆధారిత జీవితాన్ని అందించే దిశగా కీలకంగా ఉంది.

గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వాముల ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి శామ్సంగ్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి) కింద ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఎస్‌సిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ 2022లో భారతదేశంలో ప్రారంభించబడింది మరియు 2024 నాటికి ఇది 2025 నాటికి మొత్తం 26,500 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చే 6,500 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇది ఇప్పుడు వెనుకబడిన మరియు సెమీ-అర్బన్ కమ్యూనిటీలపై బలమైన దృష్టితో తన అడుగుజాడలను విస్తరిస్తూనే ఉంది.

## భవిష్యత్తుకు స్మార్ట్ పరిష్కారాల జాతీయ హాకథాన్



మోహన్ బాబు యూనివర్సిటీ, తిరుపతి క్యాంపస్‌లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎ.ఐ.సి.టి.ఇ. ఐడియా ల్యాబ్ సంయుక్తంగా సమర్థ 2025 అనే 36 గంటల జాతీయ హాకథాన్ ను విజయవంతంగా నిర్వహించింది. ఈ హాకథాన్ "స్మార్ట్ పరిష్కారాలు భవిష్యత్తుకు" అనే ప్రధాన థీమ్ చుట్టూ నిర్వహించబడింది, ఇందులో ప్రత్యేకంగా "పారంపరిక భారత సాంకేతికతలను ఆధునిక ఎ.ఐ తో కలపడం" పై దృష్టి పెట్టబడింది.

హాకథాన్‌లో యువ ఆవిష్కర్తలు, సమస్యల పరిష్కారకులు దేశవ్యాప్తంగా చేరి భాగస్వామ్యం చేశారు. పాల్గొన్నవారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, గ్రీన్ టెక్నాలజీ, డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్‌సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, ఏఆర్/వీఆర్ వంటి విభాగాల్లో సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేశారు.

తుదిపరిణామాల్లో విజేతలకు ₹1.5 లక్షల రివార్డు, ఫస్ట్ రన్నర్స్-అప్‌కు ₹1.25 లక్షలు, సెకండ్ రన్నర్స్-అప్‌కు ₹1 లక్ష, అలాగే ట్రోఫీలు మరియు సర్టిఫికెట్లు అందజేయబడ్డాయి. అదనంగా, 7 ప్రత్యేక పరిష్కారాలకు ప్రతి ఒక్కరికి ₹15,000 పరిసరాలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రేరేపిస్తూ వారి సృజనాత్మకతను ప్రదర్శించడానికి వేదిక అందించింది.

36 గంటల నిరంతర ఇన్నోవేషన్‌తో పాటు మైండ్ గేమ్స్, ఇంటరాక్టివ్ కార్యకలాపాలు కూడా నిర్వహించబడ్డాయి. మెంటార్‌షిప్ సెషన్లు, నిపుణుల ప్రసంగాలు మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలు యువతకు వారి ఆలోచనలను వాస్తవ పరిష్కారాలుగా మార్చడానికి సహాయపడ్డాయి. మోహన్ బాబు విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ విష్ణు మంచు ప్రకారం, ఈ కార్యక్రమం భారత సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో కలపడం ద్వారా భవిష్యత్తు ఆవిష్కరణలకు ప్రేరణ కలిగించింది.

## డబ్ల్యుటిఐటిసి 2026 గ్లోబల్ తెలుగు నాయకత్వ నియామకం




హైదరాబాద్ ఆధారిత వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యుటిఐటిసి) 2026 కోసం గ్లోబల్ నాయకత్వ పదవుల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ కొత్త నాయకత్వ బృందం, అంతర్జాతీయ చాప్టర్ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు వంటి పదవుల ద్వారా తెలుగు సాంకేతిక నిపుణులను ప్రతినిధులు చేస్తారు. అధికారిక ప్రమాణ స్వీకారం దుబాయ్‌లో డిసెంబర్ 2025లో జరుగనుంది.

దుబాయ్‌లో జరిగే ఈ కన్వెన్షన్ అంతర్జాతీయంగా తెలుగు టెక్నాలజీ నిపుణులు, వ్యాపార స్థాపకులు, ఆవిష్కర్తలను కలిపే అతిపెద్ద వేదికగా ఉంటుంది.

గత సింగపూర్ సమావేశంలో 100కు పైగా దేశాల 3,000 మంది తెలుగు నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలుగు ప్రతిభ, సాంకేతికత, మరియు వ్యాపార అవకాశాలను ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శిస్తుంది.

డబ్ల్యుటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తల ప్రకారం, 2026 అంతర్జాతీయ చాప్టర్ కొత్త నాయకత్వాన్ని ప్రారంభించడం గర్వకారణం. కొత్త నేతలు ప్రపంచవ్యాప్తంగా తెలుగు నిపుణులను కలిపి, ఆవిష్కరణలను ప్రేరేపించి, భారత్ మరియు గ్లోబల్ టెక్ కమ్యూనిటీ మధ్య సహకారాన్ని పెంపొందిస్తారు. దరఖాస్తుల చివరి తేదీ నవంబర్ 15, 2025.

డబ్ల్యుటిఐటిసి సభ్యత్వం ద్వారా వ్యక్తులు, కంపెనీలు అంతర్జాతీయ నిపుణులతో జాగ్రత్తగా మిళితం అవుతూ, గ్లోబల్ వ్యాపార అవకాశాలను అన్వేషించి, తెలుగు సాంకేతికతలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించగలరు. 2026 లీడర్ నియామకం మరియు దుబాయ్ ప్రమాణ స్వీకారంతో డబ్ల్యుటిఐటిసి ప్రపంచ తెలుగు సాంకేతిక సమాజాన్ని సమగ్ర, ఆవిష్కరణలతో నిండి, భవిష్యత్తుకు సన్నద్ధం చేస్తుంది.

## షాడోఫ్యాక్స్ లాజిస్టిక్స్ ఐపిఓ ఫైల్ 2,000 కోట్లు




షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఒక ఆధునిక సాంకేతిక ఆధారిత మూడవ పార్టీ లాజిస్టిక్స్ సంస్థ, సెబీకి యూడీఆర్‌హెచ్‌పీ-ఐ దాఖలు చేసింది. ఈ ఐపిఓ ద్వారా కంపెనీ మొత్తం 2,000 కోట్లు రూపాయలు రేజ్ చేసుకోవాలని ఉద్దేశిస్తోంది. మొత్తంలో 1,000 కోట్లు కొత్త షేర్ల ద్వారా మరియు 1,000 కోట్లు అమ్మకపు షేర్ల ద్వారా సేకరించబడతాయి. ప్రతి షేర్ పరిమాణం 10 రూపాయలు.

కంపెనీ సేకరించిన నికరన్ని నెట్ ప్రోసీడ్స్ ద్వారా నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు, కొత్త ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్, సార్ట్ సెంటర్లకు లీజ్ చెల్లింపులు, బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రమోషన్ చర్యలు, గుర్తించని అప్పవాలిక సమ్మేళనాలు మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించే అవకాశాన్ని ఉద్దేశిస్తోంది.

షాడోఫ్యాక్స్ భారతదేశంలో వేగంగా పెరుగుతున్న సాంకేతిక ఆధారిత 3పిఎల్ కంపెనీ. సెప్టెంబర్ 30, 2025 నాటికి 14,758 భారతీయ పిన్ కోడ్‌లను కవరిస్తూ విస్తృత సేవా నెట్‌వర్క్ కలిగి ఉంది. ఈ సంస్థ వివిధ ఈ-కామర్స్, ఫుడ్ మార్కెట్‌ప్లేస్‌లు, క్విక్ కామర్స్ మరియు ఆన్-డిమాండ్ మొబిలిటీ కంపెనీలకు సేవలు అందిస్తుంది.

ఆర్థిక సంవత్సరం 2025లో, షాడోఫ్యాక్స్ 24,851.31 మిలియన్ రూపాయల రాబడి సాధించింది, అడ్జస్టెడ్ ఇబిట్డా మార్జిన్ 1.96%.

సెప్టెంబర్ 30, 2025 నాటికి ఆరు నెలల కాలంలో 18,056.44 మిలియన్ రూపాయల రాబడి మరియు 2.86% అడ్జస్టెడ్ ఇబిట్డా మార్జిన్ సాధించింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, జెఎం ఫైనాన్షియల్ ఐపిఓ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లు.

## మహీంద్రా ఎస్‌యూవీ విక్రయాల్లో రికార్డు



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ సంస్థ, 2025 అక్టోబర్‌లో మొత్తం 1,20,142 వాహనాలు విక్రయించినట్లు ప్రకటించింది. ఇది గత సంవత్సరం కంటే 26% వృద్ధి సూచిస్తుంది. ఈ మొత్తం విక్రయాల్లో దేశీయ మరియు ఎగుమతులు రెండూ చేరాయి.

యుటిలిటీ వాహనాల విభాగంలో, మహీంద్రా దేశీయంగా 71,624 ఎస్‌యూవీలు విక్రయించింది, ఇది 31% వృద్ధి. మొత్తం ఎస్‌యూవీ విక్రయాలు, ఎగుమతులను కలిపి, 73,890 కు చేరాయి. సిఇఓ నలినికాంత్ గొల్లగుంట ఉల్లేఖించినట్లుగా, అక్టోబర్‌లో కొత్త తరం థార్, బొలెరో, బొలెరో నియో వాహనాల ప్రారంభించడం కూడా ఈ విజయానికి తోడ్పడింది.

కమర్షియల్ వాహనాల విభాగంలో, 2 టన్నుల లోపు ఎల్‌సివిలు 4,559, 2%-%3.5 టన్నుల ఎల్‌సివిలు 27,182, మూడు చక్ర వాహనాలు 12,762 యూనిట్లు విక్రయించబడ్డాయి. ఈ విభాగాల్లో సాధారణంగా 14%%-%30% వరకు వృద్ధి నమోదు అయ్యింది. ఎగుమతులు కూడా 4,015 యూనిట్లకు 15% పెరిగాయి.

మహీంద్రా గ్రూప్ 1945లో స్థాపించబడింది. ఇది వ్యవసాయ పరికరాలు, యుటిలిటీ వాహనాలు, సమాచార సాంకేతికత మరియు ఆర్థిక సేవలలో ముందున్నది. ప్రపంచంలో అత్యధిక ట్రాక్టర్ ఉత్పత్తి కంపెనీగా గుర్తింపు పొందింది. ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి మరియు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలపై కేంద్రం పనిచేస్తుంది.

## మహీంద్రా ట్రక్కులు, బస్సులు విక్రయాల్లో 14% వృద్ధి



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ 2025 అక్టోబర్‌లో ట్రక్కులు మరియు బస్సుల విభాగంలో (3.5 టన్నుల పైగా) మొత్తం 2,034 వాహనాలు విక్రయించిందని ప్రకటించింది.

ఇది గత సంవత్సరం అదే నెలతో పోల్చితే 14% వృద్ధి సూచిస్తుంది. ఈ విభాగం మహీంద్రా ట్రక్కులు – బస్సుల డివిజన్ (ఎంటీబీడీ) మరియు ఎస్ఎంఎల్ మహీంద్రా లిమిటెడ్‌ను కలిగి ఉంది.

పరిశ్రమలో అక్టోబర్‌లో స్వల్ప పునరుద్ధరణ నమోదయింది, దీనికి తగ్గించిన జిఎస్టీ మరియు పండుగల సీజన్ సహకరించాయి.

ఐఎల్‌సివి ట్రక్కులు మరియు బస్సులు విభాగంలో వృద్ధి ద్వారా మొత్తం 14% వృద్ధి సాధించింది. అయితే, హెచ్‌సివి విభాగం ఇంకా కొంత మిగిలిన సవాళ్లను ఎదుర్కొంటోంది.

విభాగాల వారీగా చూస్తే, ఎంటీబీడీలో మొత్తం 975 వాహనాలు విక్రయించబడ్డాయి, ఇందులో 748 కార్గో వాహనాలు మరియు 227 ప్యాసింజర్ వాహనాలు ఉన్నాయి. ఎస్ఎంఎల్ మహీంద్రా 1,059 వాహనాలు విక్రయించి 32% వృద్ధి సాధించింది. సార్వత్రికంగా, ఈ విభాగం అక్టోబర్‌లో 2,034 యూనిట్లను నమోదు చేసింది.మహీంద్రా గ్రూప్ 1945లో స్థాపించబడింది. వ్యవసాయ పరికరాలు, యుటిలిటీ వాహనాలు, ఐటి మరియు ఆర్థిక సేవలలో ముందున్న గ్రూప్, ప్రపంచంలో అత్యధిక ట్రాక్టర్ ఉత్పత్తి కంపెనీగా గుర్తింపు పొందింది.ఇప్పుడు, గ్రామీణ అభివృద్ధి మరియు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలపై దృష్టి సారించింది.మొత్తం దృశ్యాన్ని చూస్తే, మహీంద్రా ట్రక్కులు %ఈ% బస్సుల విభాగం దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో స్థిరమైన వృద్ధి సాధిస్తూ పరిశ్రమలో తన స్థానాన్ని బలపరుస్తోంది.

### హ్యుందాయ్ మోటార్ అక్టోబర్‌లో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదు




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 2025 అక్టోబర్‌లో మొత్తం 69,894 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇందులో 53,792 దేశీయ అమ్మకాలు కాగా, 16,102 యూనిట్లు ఎగుమతులుగా పంపించబడ్డాయి, ఇది గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే 11% వృద్ధి. దసరా, ధన్తేరస్, దీపావళి పండుగల ఉత్సాహం, అలాగే జిఎస్టీ 2.0 సంస్కరణల సానుకూల ప్రభావం ఆటోమొబైల్ రంగానికి పెద్ద ఊపునిచ్చాయని కంపెనీ పేర్కొంది. ఈ నేపథ్యంలో వినియోగదారుల ఉత్సాహం పెరిగి, కంపెనీకి అత్యధిక డిమాండ్ నమోదైంది.హ్యుందాయ్ యొక్క ప్రజాదరణ పొందిన క్రెటా మరియు వెన్యూ ఎస్‌యూవీ జంట కలిపి 30,119 యూనిట్ల అమ్మకాలతో తమ రెండవ అత్యధిక నెలవారీ రికార్డును సృష్టించాయి. కంపెనీ త్వరలో విడుదల చేయనున్న కొత్త హ్యుందాయ్ వెన్యూ మోడల్‌పై ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈ కొత్త వెర్షన్‌లో ఆధునిక డిజైన్, ప్రీమియం ఫీచర్లు, అధునాతన సాంకేతికత, మరియు సేఫ్టీ ప్రమాణాలు ఉండగా, కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. మొత్తం మీద, హ్యుందాయ్ మోటార్ అక్టోబర్ నెలలో బలమైన మార్కెట్ డిమాండ్‌తో తన తయారీ మరియు ఎగుమతి సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

### హ్యుందాయ్ ఘనంగా కొత్త వెన్యూ ఎన్ లైన్ ఆవిష్కరణ




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 2025 నవంబర్ 1న అన్ని కొత్త హ్యుందాయ్ వెన్యూ ఎన్ లైన్ మోడల్‌ను అధికారికంగా ఆవిష్కరించింది. "టెక్ అప్. గో బియాండ్." అనే స్ఫూర్తితో రూపొందించిన ఈ ఎస్‌యూవీ, బోల్డ్ డిజైన్, శక్తివంతమైన పనితీరు, ఆధునిక సాంకేతికత మరియు అత్యున్నత భద్రతా ప్రమాణాలతో కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో కొత్త మైలురాయిని నెలకొల్పనుంది. ఈ కొత్త వెర్షన్‌లో %=%17 డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, రెడ్ బ్రేక్ కేలిపర్లు, స్పోర్టీ బ్లాక్ ఇంటీరియర్‌తో రెడ్ హైలైట్స్, మరియు 31.24 సెం.మీ (12.3") సిసిఎన్‌సి నావిగేషన్ సిస్టమ్ వంటి అద్భుత ఫీచర్లు ఉన్నాయి.1.0 లీటర్ టర్బో జిడిఐ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ వెన్యూ ఎన్ లైన్ 120 పి.ఎస్. పవర్ మరియు 172 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ మాన్యువల్ మరియు 7-స్పీడ్ డిసిటి ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. అడాస్ స్థాయి 2తో కలిపి 70కు పైగా ఆధునిక సేఫ్టీ ఫీచర్లు, 41 స్టాండర్డ్ ఫీచర్లు, మరియు స్మార్ట్ ఆరోమా డిఫ్యూజర్, బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్, సి-ఒటిఎ అప్‌డేట్స్ వంటి అధునాతన సాంకేతికతలు అందించబడ్డాయి. ఈ మోడల్ ఎన్6 (ఎంటీ/డిసిటి) మరియు ఎన్10 (డిసిటి) అనే రెండు వేరియంట్లలో ₹25,000 ప్రీ-బుకింగ్‌తో లభ్యం. ఐదు మోనోటోన్ మరియు మూడు డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్లలో రాబోయే ఈ వెన్యూ ఎన్ లైన్, నవంబర్ 4, 2025న అధికారికంగా భారత మార్కెట్లో విడుదల కానుంది.

### భారత స్వచ్ఛ పరిశ్రమ వృద్ధికి ఐటిఎ కొత్త కార్యక్రమం



ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ (ఐటిఎ) సంస్థ 2025 నవంబర్ 4న న్యూఢిల్లీ లో జరగనున్న కార్యక్రమంలో "ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్" మరియు "ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్" అనే ప్రత్యేక నివేదికను ఆవిష్కరించనుంది. సి.ఓ.పి.28 లో ప్రారంభమైన ఐటిఎ ప్రపంచవ్యాప్త పలు భాగస్వామ్య సంస్థలతో కలిసి భారీ ఉద్గార పరిశ్రమల డీకార్బనైజేషన్ వేగవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) మరియు భారత పరిశ్రమ సమాఖ్య (సిఐఐ) సహకారంతో సిద్ధమైన ఈ ప్రోగ్రామ్, భారతదేశంలోని శూన్య ఉద్గార పరిశ్రమల ప్రాజెక్టులను తుది పెట్టుబడి నిర్ణయ దశ కు వేగంగా తీసుకెళ్లేందుకు సహకరించనుంది. ఐటిఎ ఇప్పటికే అల్యూమినియం, స్టీల్, సిమెంట్, కెమికల్స్ (అమోనియా, మెథనాల్) మరియు విమాన ఇంధన రంగాలలో 65 కంటే ఎక్కువ ప్రాజెక్టులను గుర్తించింది.ఐటిఎ, బిసిజితో కలిసి విడుదల చేసే "ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్: అన్‌లాకింగ్ ఇండియాస్ క్లీన్ ఇండస్ట్రియలైజేషన్ అపార్చునిటీ" నివేదికలో, స్వచ్ఛ పరిశ్రమ వృద్ధి భారతదేశానికి ఆర్థిక స్థిరత్వం, శక్తి భద్రత, మరియు గ్లోబల్ పోటీ సామర్థ్యం పెంపునకు దోహదం చేస్తుందని పేర్కొనబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ నాయకులు, ఆర్థిక సంస్థలు, మరియు విధాన నిపుణులు కలిసి పెట్టుబడి అవరోధాలను తొలగించే మార్గాలను చర్చించనున్నారు. ఐటిఎ మేనేజింగ్ డైరెక్టర్ జెఫ్రీ స్టోవేల్ ప్రకారం, "భారతదేశం తన శక్తివంతమైన ప్రైవేట్ రంగం, తక్కువ ఖర్చుతో లభించే శక్తి వనరులు మరియు నెట్ జీరో దిశగా ఉన్న విధానాల ద్వారా ప్రపంచ స్వచ్ఛ పరిశ్రమ మార్పులో నాయకత్వం వహించగలదు" అని అన్నారు. ఈ ప్రయత్నం ద్వారా భారతదేశం "ప్లాన్స్ టు ప్లాంట్స్" దశకు చేరుకుని, శాశ్వత పరిశ్రమ మార్పుకు గ్లోబల్ బెంచ్‌మార్క్‌గా నిలవనుందని ఐటిఎ ఆశాభావం వ్యక్తం చేసింది.

### టాటా మోటార్స్ కమర్షియల్ వాహనాలు అక్టోబర్‌లో 10% వృద్ధి




టాటా మోటార్స్ లిమిటెడ్ అక్టోబర్ 2025లో దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో కలిపి 37,530 కమర్షియల్ వాహనాల అమ్మకాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే నెలలో 34,259 యూనిట్లతో పోల్చితే ఇది 10% వార్షిక వృద్ధి. దేశీయ మార్కెట్లో మొత్తం 35,108 యూనిట్లు అమ్ముడవగా, అంతర్జాతీయ మార్కెట్లో 2,422 యూనిట్లు విక్రయించబడ్డాయి. వర్గాలవారీగా చూస్తే, హెవీ కమర్షియల్ వాహనాలు (హెచ్‌సివి) 10,737 యూనిట్లు, ఇంటర్మీడియట్ మరియు లైట్ కమర్షియల్ వాహనాలు (ఐఎల్ఎంసివి) 6,169 యూనిట్లు, ప్యాసింజర్ క్యారియర్స్ 3,184 యూనిట్లు, మరియు స్మాల్ కమర్షియల్ వాహనాలు (ఎస్.సి.వి.) మరియు పికప్ వాహనాలు 15,018 యూనిట్లతో బలమైన ప్రదర్శన చూపాయి. దేశీయ ఎంహెచ్%ఆ%ఐహెచ్‌సివి విభాగం (మీడియం మరియు హెవీ కమర్షియల్ వాహనాలు)లో అక్టోబర్ 2025లో 16,624 యూనిట్లు విక్రయించబడ్డాయి, గత ఏడాది అక్టోబర్‌లో నమోదైన 15,574 యూనిట్లతో పోల్చితే మంచి పెరుగుదల కనిపించింది. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో కలిపి ఎంహెచ్%ఆ%ఐహెచ్‌సివి అమ్మకాలు 17,827 యూనిట్లకు చేరాయి, ఇది 16,274 యూనిట్ల నుండి గణనీయ వృద్ధి. ఈ వృద్ధికి పండుగ సీజన్ డిమాండ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులు, మరియు రవాణా రంగంలో పెరుగుతున్న కార్యకలాపాలు ప్రధాన కారణమని కంపెనీ తెలిపింది. టాటా మోటార్స్ బలమైన ఉత్పత్తి శ్రేణి మరియు నిరంతర సాంకేతిక అభివృద్ధితో కమర్షియల్ వాహన మార్కెట్‌లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసింది.

### స్కోడా ఆటో ఇండియాలో రికార్డు అమ్మకాలు 2025



2025 లో స్కోడా ఆటో ఇండియా తన 25వ సంవత్సరాన్ని జరుపుకుంటూ, అత్యధిక అమ్మకాల రికార్డును సాధించింది. జనవరి నుండి అక్టోబర్ వరకు 61,607 కార్లు అమ్ముడైనవి, ఇది 2022 సంవత్సరపు 53,721 కారు అమ్మకాల రికార్డును మించింది. అక్టోబర్‌లో మాత్రమే 8,252 యూనిట్లు అమ్మబడి, నెలవారీ అత్యధిక అమ్మకాల రికార్డు నెలకొంది. ఈ వృద్ధి కీలో, కొత్త కైలాక్ ఎస్‌యూవీ, కోడియాక్, కుషాక్, స్లావియా మరియు ఆక్టేవియా ఆర్.ఎస్. మోడళ్లకు వినియోగదారుల అధిక ఆదరణ కారణమైంది. ఇది.ఇక, స్కోడా ఇండియా నెట్వర్క్ 2,00,000 కారు ఉత్పత్తి మైలురాయిని దాటింది. 318 కస్టమర్ టచ్‌పాయింట్లు, 180 నగరాల్లో విస్తరణ, ప్రత్యేక ఎడిషన్ మోడళ్లు, శ్రేణి ఎస్‌యూవీ లతో వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చడం, మరియు అమ్మకాల తర్వాతసేవా బృందాన్ని 7,500 మంది వరకు పెంచే ప్రయత్నాలు సంస్థ నమ్మకాన్ని పెంచుతున్నాయి. 'నాకు నా దోడా అంటే చాలా ఇష్టం.' ప్రచారం మరియు ఓప్మింగ్ లా రికార్డు ప్రయత్నం ద్వారా స్కోడా వినియోగదారులతో ప్రత్యేక బంధాన్ని ఏర్పరుస్తోంది.



మీరు నరకం గుండా వెళు
తుంటే, ముందుకు సాగండి.”
౨ విన్‌స్టన్ చర్చిల్



“జ్ఞానం మీకు శక్తిని ఇస్తుంది,
కానీ వ్యక్తిత్వ గౌరవాన్ని
ఇస్తుంది.”
౨ బ్రూస్ లీ



“ధైర్యవంతుడు స్వేచ్ఛగా
ఉంటాడు.”
సెనెకా

# పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

- ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి
- కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు
- తమకంటె జనాభిమానం ఎక్కువ ఉందనే అంబేడ్కర్‌కు అవమానాలు
- 1984లో జరిగిన సిక్కుల ఊచకోతలకు కారకులెవరో అందరికీ తెలుసు
- ఆర్‌జేడీ పాలనలో 37వేల మంది కిడ్నాప్ జరిగింది వాస్తవం
- బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ
- కాంగ్రెస్, ఆర్జేడీపై విమర్శల వర్షం



పట్నా : ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ రెండూ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్లో కాంగ్రెస్ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్ను నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని చెప్పారు. జమ్మూకశ్మీరుకు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసే ధైర్యాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని, తాను ఇచ్చిన మాట ప్రకారం అది చేసి చూపించానని మోదీ తెలిపారు. ఆదివారం బిహార్లోని అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ను నడిపే కుటుంబీకుల కంటే ఎక్కువ జనాదరణ పొందుతున్నారనే అక్కసుతో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

**ఆర్జేడీఅ జంగిల్ రాజ్, కాంగ్రెస్ – సిక్కుల ఊచకోత**

‘జంగిల్ రాజ్ అనగానే బిహార్లో సాగిన ఆర్జేడీ పాలన గుర్తుకొస్తుంది. అప్పట్లో 37వేల మంది కిడ్నాప్కు గురయ్యారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు కూడా ఆనాడు బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వచ్చింది. బుజ్జగింపు రాజకీయాలకు ఆర్జేడీ పెద్దపీట వేసింది. సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుంది. 1984 సంవత్సరంలో నవంబరు 1, 2 తేదీల్లోనే ఆ నరమేధం జరిగింది. నవంబరు 2వ తేదీనే. కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలే దిల్లీ సహా పలు ప్రాంతాల్లో 1984లో సిక్కుల ఊచకోతకు పాల్పడ్డారు. ఆ నరమేధంలో భాగమైన వాళ్లకు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కొత్తకొత్త పదవులు ఇస్తోంది, పూర్తిస్థాయిలో గౌరవిస్తోంది. అలాంటి వాళ్లను ప్రోత్సహిస్తోంది. ఈ పాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్, ఆర్జేడీలకు అస్సలు పశ్చాత్తాపం లేదు’ అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

**‘తుపాకీని గురిపెట్టి సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్జేడీ పొందింది’**

‘ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు. చివరకు కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరీ బిహార్ సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్జేడీ దక్కించుకుంది. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు పరస్పరం తలలను పగలగొట్టుకుంటాయి. ఇలాంటి పార్టీలు బిహార్కు మేలును చేయలేవు. ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని అందుకోబోతోంది. వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై దిల్లీలో ఉన్న రాజకీయ విశ్లేషకులు ఎంతో మేధోమధనం చేస్తున్నారు. వారంతా బిహార్కు వస్తే నిజం తెలుస్తుంది. ఇక్కడ గాలి ఎటువైపు వీస్తోందో అర్థమవుతుంది. జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది’ అని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

**చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే**

‘బిహార్లోని భోజ్పూర్, దాని పరిసర జిల్లాల నుంచి భారీసంఖ్యలో యువత భారత సైన్యంలో చేరుతుంటారు. దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ‘వన్ ర్యాంక్ వన్ పెన్షన్’ స్కీం ద్వారా ఇప్పటిదాకా రూ.1 లక్ష కోట్లను మాజీ సైనికుల కుటుంబాలకు పంపిణీ చేశాం. బిహార్లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్రను



నిర్వహించారు. చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బిహారీల వనరులను వాళ్లు కబళిస్తారు. బిహార్లోని వీర్ కున్వర్ సింగ్ జన్మస్థలం జగదీశ్పూర్ను డెవలప్ చేయాలని మా కూటమి భావిస్తోంది. 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న భారత విప్లవ యోధుల్లో వీర్ కున్వర్ సింగ్ ముఖ్యులు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిలపాలనే ధ్యాస కానీ, ఆసక్తి కానీ ఆర్జేడీ, కాంగ్రెస్లకు ఉండదు. మేం ప్రయాగ్ రాజ్లో అట్టహాసంగా మహాకుంభ మేళా నిర్వహించాం. ఇటీవలే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఛట్ పూజను అపహాస్యం చేసేలా తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాళ్లకు బిహార్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఛట్ పూజ కోసం బిహార్కు వచ్చిన వాళ్లంతా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే దాకా రాష్ట్రంలోనే ఉండండి” అని ప్రధాని మోదీ తెలిపారు..

# బీహార్లో మూడు కొత్త పోర్ట్‌పోలియోలు

- తేజస్వీ ముఖ్యమంత్రి కాగానే కిడ్నాపింగ్, వసూళ్లు, హత్య మంత్రిత్వ శాఖలు ఏర్పాటు
- ఆర్జేడీపై కేంద్ర ముఖ్య మంత్రి అమిత్‌షా వ్యంగ్యాస్త్రాలు

పట్నా : ఆర్జేడీ అగ్రనేత, బిహార్లో మహాకూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ను లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తేజస్వి బిహార్ ముఖ్యమంత్రి అయితే, రాష్ట్రంలో మూడు కొత్త శాఖలు ఏర్పాటు చేస్తారని, అందులో ఒకటి కిడ్నాపింగ్, రెండోది వసూళ్లు, మూడోది మర్డర్ మంత్రిత్వ శాఖ అని విమర్శించారు. ఆర్జేడీ పాలనలో బిహార్లో ‘జంగిల్ రాజ్’ మళ్లీ వస్తుందన్నారు. లాలు–రబ్రీదేవి 15ఏళ్ల పాలనలో బిహార్లో శాంతిభద్రతలు క్షీణించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. బిహార్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే జంగల్రాజ్ను ఎవరు తిరిగి తేలేరన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్పూర్ సభలో పాల్గొన్న అమిత్షా ఆర్జేడీ లక్ష్యంగా తీవ్ర విమర్శులు చేశారు. బిహార్ను జంగల్రాజ్ నుంచి కాపాడేందుకు ఎన్డీయేను గెలిపించాలని కోరారు. నితీష్–మోదీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.

‘నితీష్–మోదీ కూటమి అధికారంలోకి వస్తే, వరదలు లేని బిహార్ కోసం ఒక కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటవుతుంది. మా ప్రభుత్వం బిహార్ను సురక్షితంగా, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా మార్చడానికి, దశాబ్దాలుగా ఉన్న సమస్యల నుంచి విముక్తి కల్పించడానికి కట్టుబడి ఉంది’ అని అమిత్ షా ప్రకటించారు.

“లాలు–రబ్రీదేవి హయాంలో గోపాల్గంజ్ డీఎం కృష్ణయ్య హత్య జరిగింది. మళ్లీ లాలూ కుమారుడు సీఎం అయితే బిహార్లో 3 కొత్త మంత్రిత్వ శాఖలు ఏర్పాటవుతాయి. ఒకటి వసూళ్లు, కిడ్నాపింగ్, మర్డర్ శాఖలు ఏర్పాటవుతాయ్. మీరు(ప్రజలు) మోదీ–నీతీశ్ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే బిహార్ను వరదల నుంచి విముక్తి కల్పించే శాఖ ఏర్పాటవుతుంది.” ఈని హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

**వారసత్వ రాజకీయాలపై విసుర్లు :** లాలూ యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇద్దరూ తమ తమ వారసులను పదవుల్లో చూడాలని ఆశిస్తున్నారని అమిత్ షా విమర్శించారు. ‘లాలూ యాదవ్ తన కొడుకును బిహార్ ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారు. సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారు. కానీ, ఈ రెండు పదవులు ఖాళీగా లేవు. బిహార్ ప్రజలు మరోసారి స్థిరత్వం, అభివృద్ధి కోసం నితీష్–మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమిని



ఆశీర్వదిస్తారు’ అని షా స్పష్టం చేశారు.ప్రధాని మోదీ భారతదేశాన్ని సురక్షితంగా, సంపన్నంగా మార్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించారని అమిత్ షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ సర్కారు ప్రారంభించిన సంక్షేమ పథకాలను షా హైలైట్ చేసారు. జీఎస్టీ తగ్గింపు బిహార్లోని లిచీ రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ముజఫర్పూర్లో రూ. 20,000 కోట్ల పెట్టుబడితో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు షా వివరించారు. మోదీ–నితీష్ పాలనలో రైలు ఇంజిన్ల ఎగుమతి, గయాజీలో ఇంజనీరింగ్ క్లస్టర్ను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రంగా బిహార్ అవతరించిందని షా చెప్పారు.

# హింసను సహించం

- హత్య కేసులో జెడియుఅభ్యర్థి అరెస్ట్
- బీహార్ ఎన్నికల వేళ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మద్దతుదారు దులార్ చంద్ యాదవ్ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ అరెస్టైన వేళ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ హింసను సహించబోదని తెలిపారు. బిహార్ ప్రజలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ఓటర్లు శాంతియుతంగా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్లోని ఐఐటీ కాన్పూర్లో జరిగిన ఓ కార్యక్రమంలో జ్ఞానేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బిహార్ ఎన్నికల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

**‘ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి’**

“ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. హింసను ఎన్నికల కమిషన్ సహించదు. ఓటర్లు శాంతియుతంగా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఈసీ సిద్ధంగా ఉంది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 243 మంది రిటర్నింగ్ అధికారులు, అనేక మంది పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీ, ఎస్ఎస్పీ, పోలీసులు సిద్ధంగా ఉన్నారు. “ అని జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించారు.

ఈసీకి అందరూ సమానమే’ : ఎన్నికల కమిషన్కు పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ సమానమేనని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. “బిహార్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ తమదైన విధానంలో ఓటర్లను తమకు ఓటు వేయమని అడుగుతోంది. ఎన్నికల కమిషన్కు అధికార పార్టీ, విపక్ష పార్టీ రెండూ సమానమే. ఈసీ ఎప్పుడూ తటస్థంగా వ్యవహరిస్తుంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతాయి. యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తాయని ఆశిస్తున్నాను” అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

**ఈ హత్య వేళ సీఈసీ కీలక వ్యాఖ్యలు :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ వ్యవస్థాపకుడు పీకే మద్దతుదారుడు దులార్ చంద్ యాదవ్ హత్య తీవ్ర కలకలం రేపింది. ఈ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, అనంత్ సింగ్ పట్నా జిల్లాలోని మొకామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జేడీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దులార్ చంద్ హత్య నేపథ్యంలో పోలీసులు అనంత్ సింగ్పై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆదివారం వేకువజామున బార్హ్లోని ఆయన నివాసానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంత్ సింగ్ అనుచరులు మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ అనే మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేసారు. వీరిని విచారించేందుకు పట్నాకు తరలించారు.బిహార్లో గ్యాంగ్ స్టర్గా పేరున్న దులార్ చంద్ యాదవ్ ఇటీవల పీకేకు చెందిన జన్ సురాజ్ పార్టీలో చేరి పాలిటిక్స్లోకి ఎంట్రీ ఇచ్చారు. తన మేనల్లుడు, జన సురాజ్ పార్టీ మొకామా అభ్యర్థి పీయూష్ ప్రియదర్శి తరఫున అక్టోబర్ 30న ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్–దులార్ చంద్ వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఈ గొడవలో దులార్ చంద్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా, ఆ సమయంలోనే అతనిపై కాల్పులు జరిగాయి. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో బిహార్లో హింసను సహించబోమని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా జరుపుతామన్నారు.

**రెండు దశల్లో పోలింగ్– హోరాహోరీగా ప్రచారం :** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈసారి రెండు దశల్లో జరగనున్నాయి. మొదటి విడత పోలింగ్ నవంబర్ 6న, రెండో దశ పోలింగ్ నవంబరు 11న జరగనుంది. ఈ నెల 14న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అయితే మొదటి దశ పోలింగ్ మరికొద్ది రోజులే గడువు ఉండడంతో ఎన్డీఏ, మహాగట్ బంధన్ నేతలు ప్రచార వేగాన్ని పెంచారు. ప్రధాని మోదీ, అమిత్ షా, నీతీశ్ కుమార్, రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ వంటి నేతలు రోడ్ షోలు, ర్యాలీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే అధికార, విపక్ష కూటములు మేనిఫెస్టోలను సైతం విడుదల చేశాయి.

# టంప్ అంటే మోడీకి భయం

- బడా వ్యాపారవేత్తల చేతిలో ఆయన రిమోట్ కంట్రోల్
- బీహార్‌లోని బెగుసరాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్
- ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు



పట్నా : అమెరికా అధ్యక్షుడు ట్రంప్నకు ప్రధాని నరేంద్ర మోదీ భయపడటమే కాదు బడా వ్యాపారవేత్తల చేతిలో రిమోట్ కంట్రోల్గా మారారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ విమర్శించారు. బిహార్లోని బెగుసరాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ జీఎస్టీ అమలు, పెద్దనోట్ల రద్దు వంటి మోదీ సర్కార్ నిర్ణయాలు చిన్న వ్యాపారులను దెబ్బతీసి బడా పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చాయని వివరించారు. తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలను బలోపేతం చేస్తామని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగం వంటి సమస్యలను ఎత్తి చూపకుండా రీల్స్ చూస్తూ ఉండేలా ప్రధాని మోదీ యువతను ప్రోత్సహిస్తున్నారని రాహుల్గాంధీ విమర్శించారు.”ప్రధాని మోదీ తనది 56 ఇంచుల ఛాతి అని చెప్పుకుంటారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న సమయంలో డొనాల్డ్ ట్రంప్ మోదీకి ఫోన్ చేశారు. మోదీ గాబరాపడ్డారు, భయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ను నిలిపివేయాలని ట్రంప్ చెప్పారు. రెండు రోజుల్లోనే నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్ను నిలిపివేశారు. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే ఇదే నిజం. నరేంద్రమోదీ అమెరికా అధ్యక్షుడు ఒక్కరికి మాత్రమే భయపడరు. మోదీ రిమోట్ కంట్రోల్ అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో ఉంది.”

# భారత నావికాదళ ఉపగ్రహ ప్రయోగం సక్సెస్

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన ఎల్ వి ఎం 3 - ఎం 5 రాకెట్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



శ్రీహరి కోటః భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన ‘సీఎంఎస్–03’ ప్రయోగం విజయవంతమైంది. ‘ఎల్వీఎం3–ఎం5’ వాహక నౌక ద్వారా ఈ సమాచార ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటన చేశారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. భారత భూభాగం నుంచి స్వదేశీ రాకెట్ ద్వారా ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది.“సీఎంఎస్–03 ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉంది. ఇందులో కీలకపాత్ర పోషించిన అందరికీ అభినందనలు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించింది. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది” అని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.

**మన సాగరశక్తికి నింగి నుంచి దన్ను**

సీఎంఎస్–03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ



పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2వేల కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగరజలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్–7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్–7 స్థానంలో దీన్ని ప్రయోగించారు. సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషంఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

# చెరువులో రాహుల్ చేపల వేట

- మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా
- స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం
- మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకం
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగం
- వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ



పట్నాః కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు.వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, “ఈ రోజు బెగుసరాయ్లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి” అని పేర్కొన్నారు.”ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది” అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# ఇక కాంట్రాక్టర్లకు భారీ జరిమానా!

- హైవేలపై ప్రమాదాల పై స్పందించిన కేంద్రం
- బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ విధానంలోని రహదారులకు వర్తింపు



న్యూఢిల్లీ : జాతీయ రహదారులపై ప్రమాదాలు మరణాలను తగ్గించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారిలోని నిర్దిష్ట ప్రాంతంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తే సంబంధిత కాంట్రాక్టర్లకు భారీ జరిమానా విధించాలని రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. బిల్డ్–ఆపరేట్–ట్రాన్స్ఫర్ విధానంలో నిర్మించే రహదారులకు దీన్ని వర్తింపజేయనున్నట్లు ఓ సీనియర్ అధికారి మీడియాకు వెల్లడించారు.బీవోటీ విధానంలో నిర్మించే హైవేలపై ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లదేనని, వారే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి బీఓటీ పత్రాన్ని సవరించామన్నారు. “నిర్దిష్ట ప్రాంతం.. 500 మీటర్ల పరిధిలో ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టరుకు రూ.25లక్షల జరిమానా విధిస్తాము. మరుసటి ఏడాది ప్రమాదం జరిగితే ఇది రూ.50లక్షలకు పెరుగుతుంది” అని చెప్పారు. హైవే మంత్రిత్వశాఖ పరిధిలో ఇటువంటి ప్రమాద ముప్పు ఉన్న 3500 ప్రాంతాలు ఉన్నాయన్నారు.

# పట్నాలో మారింది కొంతే మారాల్సిందెంతో!

- పరిశ్రమలు, ఐటీ రంగం రావాలని కోరుకుంటున్న పట్నా యువతరం
- అలాంటి వారికే ఓటేస్తామని స్పష్టీకరణ
- ఇప్పటికీ ఇతర నగరాలకు వలసే



పట్నాః దేశంలోని ఇతర నగరాలకు భిన్నంగా ఉండే బిహార్ రాజధాని పట్నాలో ఒకప్పుడు పరిస్థితి భయం భయంగా ఉండేది. కిడ్నాప్లు, హత్యలతో అట్టుడికేది. బలవంతపు వసూళ్లకు కేంద్రంగా ఉండేది. ఉపాధి ఎలాగూ ఉండేది కాదు.. వ్యాపారం చేసుకోవాలన్నా జనం భయపడేవారు. గత కొన్నేళ్లుగా ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. ఒకప్పుడు సాయంత్రమైతే నగరం బోసిపోయేది. కానీ ఇప్పుడు సాయం సంధ్యవేళల్లో జనం గంగా నదీ తీరాన సేదతీరుతున్నారు. రాత్రుళ్లు పట్నా మెరీన్ డ్రైవ్గా పిలిచే ఆ ప్రాంతంలో వెలుగుజిలుగుల మధ్య ఆహ్లాదంగా గడుపుతున్నారు. కానీ ఇప్పటికీ ఈ నగరం ఎంతో మారాల్సి ఉందని అంటున్నారు అక్కడి యువతరం. పరిశ్రమలు రావాలని, ఐటీ రంగం వేళ్లూనుకోవాలని, స్థానికంగానే ఉపాధి లభించాలని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఇతర నగరాలకు వలస వెళ్లి చదువు కోవాల్సి వస్తోందని, ఉద్యోగాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అలాంటి హామీలిచ్చే నేతలకే ఓటేస్తామని స్పష్టం చేస్తున్నారు. పట్నాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి.గత ఎన్నికల్లో పట్నాలోని 9 నియోజకవర్గాల్లో మహాగఠ్బంధన్, 5 చోట్ల ఎన్డీయే విజయం సాధించాయి.

అతి పెద్ద పల్లెటూరు నుంచి : బిహార్లో 90శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటారు. పట్టణాలు, నగరాలున్నా అవీ దాదాపుగా గ్రామీణ వాతావరణాన్నే పోలి ఉంటాయి. సరైన రోడ్లు, సౌకర్యాలుండవు. ఒక్క రాజధాని పట్నానే రాష్ట్రంలో అతి పెద్ద నగరంగా ఉంటుంది. అదీ గతంలో అతి పెద్ద పల్లెటూరుగా ఉండేది. నీతీశ్ అధికారంలోకి వచ్చాక ఆ నగరం రూపురేఖలను మార్చారు. మాల్స్ వచ్చాయి. గంగా నదీ తీరాన్ని అభివృద్ధి చేశారు.

**బయటికి ఎందుకు వెళ్లాలి?**

రాష్ట్రాన్ని వదిలేసి చదువులు, ఉపాధి కోసం బెంగళూరు, నొయిడా, చెన్నైవంటి నగరాలకు ఎందుకు వెళ్లాలని పట్నాలోని యువత ప్రశ్నిస్తోంది. బిహార్లో ఇంకా విద్యా వ్యవస్థ మెరుగుపడలేదనేది వారి ఆరోపణగా ఉంది. అయితే విచిత్రంగా ఈ ప్రశ్నలను వారు నీతీశ్నే అడుగుతున్నారు. కొద్దోగొప్పో అభివృద్ధి చేసిన ఆయనే ఇవీ చేయాలని వారు కోరుకుంటున్నారు. నీతీశ్ హయాంలో 3 రకాల అభివృద్ధి జరిగిందనేది పట్నా వాసుల అభిప్రాయం. శాంతి భద్రతలు, విద్యుత్తు–రోడ్లు–ఫ్లైవోవర్లు, మహిళల సాధికారత కోసం ఆయన కృషి చేశారని నమ్ముతున్నారు.గతంలోని యాదవ్రాజ్ వ్యవస్థను తేజస్వీ యాదవ్ ఇప్పటికీ అడ్డుకోలేకపోతున్నారని, యాదవ్–ముస్లింలు ఒకవైపు, మిగతా వారంతా మరోవైపు అన్నట్లుగా ఉన్న పరిస్థితిని ఆయన మార్చలేకపోతున్నారని యువత అభిప్రాయపడుతున్నారు.‘నీతీశ్ హయాంలో రోడ్లు, మౌలిక వసతులు బాగుపడ్డాయి. విద్యుత్తుకోతలు తగ్గాయి. కానీ బిహార్కు టెక్ పార్కులు, కంపెనీలు రావాలి’ అని పట్నా నుంచి చెన్నై వెళ్లి ఉద్యోగం చేస్తున్న ఓ యువతి అభిప్రాయపడ్డారు. మంచి చదువులు కావాలని, ఉద్యోగాలు స్థానికంగా లభించాలని కోరుతున్నారు.మహిళలకు భద్రత కల్పించడంతోపాటు ఉపాధి అవకాశాలను నీతీశ్ కల్పించారని, ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా మరింత ఎదగాలని ఒడిశాలో చదువుకుంటున్న విద్యార్థిని అభిప్రాయపడ్డారు.రాష్ట్రం కోసం తేజస్వీ మాట్లాడుతున్న తీరు తనను ఆకట్టుకోలేదని, ఆయన అధికారంలోకి రావాలనుకుంటే మరింతగా చేయాల్సి ఉందని పుణెలో పనిచేస్తున్న యువతి స్పష్టం చేశారు.కొత్త ముఖం రావాలని 25 ఏళ్ల యువతి ఒకరు అభిప్రాయపడ్డారు. మనం ఇంకా పెన్షన్ల పెంపు, సబ్సిడీల గురించే ఆలోచిస్తున్నామని, దీర్ఘకాల ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు.మార్పు కోరుకుంటున్నామని, అయితే సమర్థులు ఎవరూ లేరనిపిస్తోందని మరో యువతి అభిప్రాయపడ్డారు.



"మీ సమయం పరిమితం, కాబట్టి వేరొకరి జీవితాన్ని గడుపుతూ దానిని వృధా చేయకండి." - శ్రీ శ్రీ రవి శంకర్



"పుస్తకాలు లేని గది ఆత్మ లేని శరీరం లాంటిది." - మార్కస్ తుల్లియస్ సిసిరో



"మీ గాయాలను జ్ఞానంగా మార్చుకోండి." - ఓప్రా విన్ఫ్రే

# 42% బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ మార్గాలు ఏవి?

● 9వ షెడ్యూలా? లేదా ఆర్టికల్ 15(5) అండ్ అండ్ 16(4) రాజ్యాంగ సవరణా? ● రాజ్యాంగంలో ఉన్న ప్రతిపాదనలు అమలు చేయాల్సిన అవసరం ఉంది ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్లపై మరొక కొత్తవాదం తెరపైకి వచ్చింది. గతంలో జీవో ద్వారా 42% బీసీ రిజర్వేషన్స్ విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో సాధ్యమని చెప్పిన వాళ్ళు ఆ జీవోపై కోర్టులలో స్టే రావడముతో రాజ్యాంగ సవరణ ద్వారా42% బీసీ రిజర్వేషన్స్ సాధ్యం అనే వాదనను తెరపైకి తీసుకొని వచ్చారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మొదటి నుంచి తొమ్మిదవ షెడ్యూల్ మాత్రమే మనకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్తూ వస్తున్నది. మరి రాజ్యాంగ సవరణ మరియు తొమ్మిదవ షెడ్యూల్ అనే రెండు వాదనలలో ఉన్న బలాబలాలను సాధ్యాసాధ్యాలను ఒక సారి పరిశీలిద్దాం.

**రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లు – 9వ షెడ్యూల్ మార్గం**

తెలంగాణ ప్రభుత్వం మార్చి 2025 నెలలో బిల్ నం. 3 4లను అసెంబ్లీలో ఆమోదించి విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బీసీలకు మొత్తం 42% రిజర్వేషన్స్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ ఆమోదం ద్వారా పంపింది, తద్వారా రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని కోరింది. దీని అర్థం 9వ షెడ్యూల్లో చేర్చిన చట్టాలకు సాధారణంగా రాజ్యాంగ రక్షణ మరియు న్యాయ సమీక్ష నుంచి రక్షణ ఉంటుంది. అంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు ఆ చట్టాన్ని సులభంగా రద్దు చేయలేరు. కానీ 2007లో ఐ.ఆర్. కోయిలో వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు తీర్పులో సుప్రీం కోర్టు చెప్పింది ఏమిటంటే "9వ షెడ్యూల్లో ఉన్నా ఆ చట్టం మూల నిర్మాణ సూత్రాలు, ఉదా: సమానత్వం, న్యాయం, ప్రాథమిక హక్కులు కు విరుద్ధంగా ఉంటే, కోర్టు సమీక్షించవచ్చు అని పేర్కొన్నది. తమిళనాడు ఈ మార్గంలోనే తొమ్మిదో షెడ్యూల్లో పెట్టించుకుని బీసీలకు 50 శాతం రిజర్వేషన్స్ 1994 నుంచి కల్పిస్తుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఈ చట్టంపై కూడా వ్యాజ్యం పెండింగ్ లో ఉంది. కాబట్టి, 9వ షెడ్యూల్లో పెట్టడం సంపూర్ణ రక్షణ ఇవ్వదు, కానీ న్యాయపరమైన సమీక్షలు ఎదుర్కొనేలా ఉంటుంది కాబట్టి ఆర్టికల్ 16(4) (ఉద్యోగాలలో రిజర్వేషన్స్ ),15(5) (విద్య సంస్థలలో రిజర్వేషన్స్ ) సవరణ ద్వారా మాత్రమే సంపూర్ణ రక్షణ ఉంటుందని కొందరు వాదన చేస్తూ ఉన్నారు.

**ఆర్టికల్ 16(4) సవరణ మార్గం:** ఆర్టికల్ 16(4) ప్రస్తుతం తగినంత ప్రాతినిధ్యం లేని వెనుకబడిన తరగతులకు రాష్ట్రం రిజర్వేషన్స్ కల్పించవచ్చు అని చెబుతుంది. కానీ సుప్రీమ్ కోర్టు ఇంద్రసాహ్నీ 1992 తీర్పు ప్రకారం 50% సీలింగ్ ఉందని పేర్కొంది. కాబట్టి ఈ సీలింగ్ అధిగమించాలంటే రాజ్యాంగ సవరణ అవసరం అవుతుంది. దీని ప్రయోజనం: ఒకసారి రాజ్యాంగ సవరణ చేస్తే ఆర్టికల్ 15(5) మరియు 16(4) లోనే జనాభా మరియు వెనుకబాటుతనం ఆధారంగా ఓబీసీ రిజర్వేషన్స్ 50% దాటవచ్చు అని చేర్చితే అది శాశ్వత రక్షణ అవుతుంది.

సాధ్యాసాధ్యాలు : ఆర్టికల్ 16(4) ప్ర కారం ఏదైనా రాష్ట్ర పరిధిలోని ఉద్యోగాల్లో తగినంతగా ప్రాతినిధ్యం లేని వెనుకబడిన తరగతుల కొరకు రిజర్వేషన్లు చేయకుండా ఎటువంటి నిబంధనలు నిరోధించలేవు ఇందులో తగినంత ప్రాతినిధ్యం అన్న పదాలు కీలకం. దీని అర్థం, ఉద్యోగాలు మరియు విద్యలో తగిన ప్రాతినిధ్యం లేని వాస్తవ స్థితి ఆధారంగా రిజర్వేషన్ నిర్ణయించాలి. సుప్రీమ్ కోర్టు ఇంద్ర సహానీ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) కేసులో రిజర్వేషన్స్ లెక్కించడానికి డాటా ఆధారంగా ఉండాలి అని స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వం "ఎవరెంత వెనుకబడి ఉన్నారు" అనే దానిపై సర్వే, కమిషన్ రిపోర్టులు ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. అలాగే 50% పరిమితి మించకూడదని సాధారణ సూత్రం. దానిని దాటాలంటే ప్రత్యేక సమర్థత వాదం ఉండాలి(ఇంద్ర సహానీ తీర్పులో పేర 860(4) ). అదే విధంగా ఎం. నాగరాజు వి ఎస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో సుప్రీం కోర్టు మరింతస్పష్టం గ వివరించింది. పదోన్నతుల్లో రిజర్వేషన్లు మంజూరు చేయడానికి లేదా రిజర్వేషన్లను పొడిగించడానికి ముందు రాష్ట్రం ఓబీసీల వెనుకబాటు తనాన్ని సూచించే, లెక్కించ దగ్గ డేటా, తగు ప్రాతినిధ్యంలేని విషయాలు మరియు పరిపాలన సామర్థ్యం విషయంలోపై పరిమాణాత్మక డేటాను సేకరించాలి. అంటే కేవలం రాజ్యాంగ సవరణ సరిపోదు. దానికి వెనక ప్రామాణిక డేటా ఆధారం తప్పనిసరి. దీని ఆధారంగా వచ్చే అర్థం ఏమిటంటే ఆర్టికల్ 16(4) సవరణ చేయాలంటే కమిషన్ లేదా నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలి. ఆ కమిషన్ ద్వారా బీసీల జనాభా వివరాలు , విద్యా వెనుకబాటు స్థాయి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం, సామాజిక – ఆర్థిక స్థితి వంటి అంశాలపై ప్రామాణిక డేటా సేకరించాలి. ఆ రిపోర్ట్ ఆధారంగా 50% పైబడి రిజర్వేషన్లు సమర్థించే న్యాయాధారాలు తయారు చేయాలి. ఆ తర్వాత ఆర్టికల్ 16(4) సవరణ కోర్టులో నిలబెట్టగలిగే స్థాయి బలాన్ని పొందుతుంది. ఆర్టికల్ 16(4) మార్పు (లేదా 50% మించి రిజర్వేషన్) కోసం డాటా తప్పనిసరి. ఇది లేకుండా రిజర్వేషన్ నిర్ణయం తీసుకుంటే, కోర్టు దాన్ని "అర్బిటరీ" లేదా "ఏతిక్ బేసిస్" అంటూ కొట్టి వేసే అవకాశం ఉంది. కేంద్రం వద్ద కుల ఎంపిరికల్ డాటా, క్వాంటిఫైబుల్ డాటా లేదు కాబట్టి దేశవ్యాప్తంగా కుల గణన చేసిన తర్వాత మాత్రమే కేంద్ర ప్రభుత్వం వద్ద ఆ డాటా లభించే అవకాశం ఉంది. అదేవిధంగా ఒక కమిషన్ వేసి 50 శాతానికి పైబడి రిజర్వేషన్లు ఎందుకు అవసరమో అని న్యాయ సమీక్షకు నిలిచే కారణాలు తయారుచేసిన రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. అప్పుడు అది కోర్టులలో నిలిచే అవకాశం ఉంది. మరి అది ఇప్పుడు ఇంత తొందరగా సాధ్యమయ్యే విషయం కాదు. కనీసం రెండు సంవత్సరాలు తక్కువ కాకుండా సమయం తీసుకుంటుంది. కానీ తెలంగాణ ప్రభుత్వం వద్ద ఆల్రెడీ కులగణన రిపోర్ట్, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ లభ్యంగా ఉంది. అదేవిధంగా అసెంబ్లీ కూడా ఈ రెండు బిల్లులను ఆమో దించి కేంద్రానికి పంపడం జరిగింది. కాబట్టి వారం రోజులలో చేయా వచ్చును.

**ఆర్టికల్ 16(4) మార్పులన్న రాజ్యాంగ సవరణ అవసరం**

అదేవిధంగా 9వ షెడ్యూల్లో పెట్టడాన్ని కూడా రాజ్యాంగ సవరణ అవసరం. ఒక బిల్లును కొరకు కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 16 (4) మార్చడం అనేది అసాధ్యం. కేంద్ర ప్రభుత్వం చేసే ఏ సవరణ అయినా అది దేశవ్యాప్తంగా వర్తించజేసే అవకాశం ఉంది. ఇక్కడ ఆల్రెడీ గ్రౌండ్ అంతా తయారి అయ్యి ఉంది. వంట వండి ఉంది అది ప్లేట్లో పెడితే తినడమే . కాని వడ్డించే వారు లేరు మరి కేంద్రం ఇప్పుడు రాబోయే శీతాకాల సమావేశాల్లో అది ఆమోదిస్తే తక్షణమే అమలులోకి వచ్చే అవకాశం ఉంది.రాజ్యాంగ సవరణలు కూడా కోర్టు సమీక్షకు అతీతమేమీ కావు ఇప్పటివరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగితే అందులో ఆరు సవరణలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ సవరణ లను సుప్రీంకోర్టులో న్యాయ సమీక్షకు అనే అంశంతో పాటు, 32వ రాజ్యాంగ సవరణ 371 (ii) ద్వారా చేసిన హైకోర్టుల న్యాయ సమీక్ష అధికారాలు తొలగించాలని అనే నిబంధనలను పూర్తిగా తొలగించారు 2014లో చేసిన 99వ రాజ్యాంగ సవరణ ద్వారా సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలు కొలీజియం వ్యవస్థ ద్వారా కాకుండా నేషనల్ జ్యుడీషియల్ కమిషన్ ద్వారా చేయాలన్న ప్రతిపాదనను తీసుకువస్తే సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఇలా ఇప్పటివరకు చేసిన ఆరు సవరణలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాబట్టి ఆర్టికల్ 16 (4) సవరణలు కొట్టుడు పోవు అనే గ్యారంటీ ఏమీ లేదు. ఇకపోతే తొమ్మిదో షెడ్యూల్ విషయానికొస్తే ఇప్పటివరకు 284 చట్టాలు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం జరిగింది. ఒక్క చట్టాన్ని కూడా సుప్రీంకోర్టు రద్దు చేయలేదు.కొందరు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు కదా, ఆ విధంగా సవరణ చేస్తే సరిపోతుంది కదా అనే వాదన కూడా తీసుకురావడం జరిగింది. నిజమే 103 వ రాజ్యాంగ సవరణ కూడా సుప్రీం కోర్ట్ న్యాయ సమీక్షకు లోబడింది. కేవలం 3:2 తో బయటపడింది . ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 2019 లో అనుకున్న వెంటనే తక్షణమే చట్టసభల్లో పాస్ చేయించి అమలు చేయడం జరిగింది. వీరు బీసీల రిజర్వేషన్ల విషయాలు అంత సీరియస్ గా తీసుకుంటారా? వీరికి **బీసీ ల పై చిత్త శుద్ధి ఉందా?**

2022లో వచ్చిన జన్హిత్ అభియాన్ వి ఎస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో, సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. ఈ




తీర్పులో కోర్టు స్పష్టం చేసింది ఎమనగా 50% రిజర్వేషన్ సీలింగ్ అనేది రాజ్యాంగంలోని మూల నిర్మాణ సూత్రం లో భాగం కాదని. అలాగే, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సామాజిక వెనుకబాటుతనం కాకుండా ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా ఉన్నప్పటికీ, వాటికి15(6) అండ్16(6) కు 50% పరిమితి వర్తించదని కోర్టు పేర్కొంది. ఈ తీర్పు కొంతమేరకు మనకు ఉపయుక్తమని నా అభిప్రాయం. ఇవాళ బీసీల రిజర్వేషన్ల బిల్లులు /చట్టాలు ఏది వచ్చిన ముఖ్యంగా మూడు వ్యవస్థలను మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది.ఒకటి– చట్టసభల్లో ఉన్నటువంటి అగ్ర, ఆదిపత్య కులాల వైఖరి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అగ్రకులాలకు చెందినవి కాబట్టి డిఎంకె, ఆర్జెడి, బి ఎస్ పి, కమ్యూనిస్టు పార్టీలు తప్ప అన్ని అగ్రకుల పార్టీలు మద్దతు పలికి వారం రోజుల్లో భారత దేశంలో అమలుపరిచేలాగా సహాయ సహకారాలు అందించాయి. అదే విధమైన సహాయ సహకారాలు బీసీల విషయంలో అందిస్తాయంటే అది ఒక అతశయోక్తి అవుతుంది. గతంలో జనసంఘ్/బిజెపి ఓబీసీ రిజర్వేషన్ల విషయంలో బిహార్ రాష్ట్రంలో 1979లో కర్పూరీ ఠాకూర్ ప్రభుత్వాన్ని, అలాగే 1990లో కేంద్రంలోని వి పి సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుని కూలదోచాయి. అట్లాంటి వారు మనకు సహక రిస్తారంటే నమ్మ సఖ్యం గ లేదు . మొట్టమొదట మన బిల్లులను 9వ షెడ్యూల్లో పెట్టడానికే బిజెపికి ఇష్టం లేక రకరకాల కారణాలు చెప్పేసి బిల్లులను పెండింగ్లో పెట్టింది, అట్లాంటి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఓబీసీల కొరకు ఆర్టికల్ 16 (4) , మరియు 15(5) సవరిస్తాదనేటువంటి విషయం అసాధ్యం అని మనం భావించవచ్చు.

రెండోది న్యాయ వ్యవస్థ

బీసీల రిజర్వేషన్ విషయంలో న్యాయ వ్యవస్థ చాలాసార్లు కఠినమైనటువంటి నిర్ణయాలు వెల్లడించిన విషయం వాస్తవం. మరి 16 (4) మార్చిన కూడా దాన్ని కొట్టివేయ దనేటువంటి గ్యారెంటీ ఏమీ లేదు.

**మూడోది అగ్ర కులాల చేతి లోని మీడియా**

రిజర్వేషన్లు విషయంలోకి చేస్తే ఓ బీసీల రిజర్వేషన్ విషయాన్ని ఇప్పటికే చిలువలుపలువలుగా చిత్రీకరించి జనాల్లో ఒక అభద్రత భావాన్ని నెలకొల్పుతున్నాయి. నిజంగా ఆర్టికల్ 16 (4) మరియు 15(5) సవరించే సమయం వస్తే ఈ దేశంలో మరో అంతర్యుద్ధం తప్పనిసరిగా జరుగుతుంది. మండల్ వ్యతిరేక ఉద్యమం కంటే ఎక్కువ పెద్ద ఎత్తున ఓసి వర్గాలు విజృంభిస్తాయి. తద్వారా శాంతిభద్రత సమస్యలు ఉత్పన్నమై, ఏ ప్రభుత్వం కూడా ఆ కార్యాచరణ పూనుకోకుండా చేస్తారు. ప్రభుత్వాలు కూడా భయపడతాయి. అందుకే తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడమే శ్రేయస్కరం ఇది తెలంగాణ కె పరిమితం. తెలంగాణ బీసీలు అధికంగా ఉన్న ఒక ప్రత్యేక రాష్ట్రం. ఇది తక్షణమే జరిగేటువంటి పని. దీర్ఘకాలంగా మనం వేచి చూడాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో కొన్ని సంఘాలు మొట్టమొదట జీవో ద్వారానే ఇది సాధ్యమని చెప్పారు. ఆ జీవోలతో అసాధ్యం అని తేలడంతో ఇప్పుడు వేరే మార్గం లేక మళ్ళీ 16 (4) మరియు 15(5)) రాజ్యాంగ సవరణ అనే కొత్త వాదాన్ని ఎత్తుకోవడం జరిగింది. ఇది అంత సులభంగా అమలయ్యేటువంటి విధానం కాదు. కొన్ని రాజకీయ పార్టీ లు ఆడిస్తున్న నాటకాలు. మళ్లీ బీసీలు ఈ మాయమాటల వలలో పడి నోటి దగ్గరకు వచ్చిముద్దను కాదన్నట్లు గ న తొమ్మిదో షెడ్యూలు రక్షణనుకాల తన్ను కోకుండా ఉద్యమించాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు విజ్ఞప్తి చేశారు.

## అవినీతిపై పోరాటానిక ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన సమాజ అభివృద్ధికి అవినీతి అవరోధంగా ఉందని దాన్ని పారదోలాల్సిన అవసరం ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ అన్నారు.. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ – 2025 లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అవినీతికి వ్యతిరేకంగా విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ను చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ రెండో తారీకు వరకు దీనిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి లలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న అవినీతిని పారదోలాల్సి ఉందన్నారు. అవినీతి అనేది రెండువైపులా అంటే ఇచ్చే వారు పుచ్చుకునే వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా అవినీతిపై మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కు కాల్ చేయవచ్చాన్నారు. దీనిపై వెంటనే అవినీతి నిరోధక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.. అవినీతిపై పోరాటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మనకి చాలా సపోర్టు ఉందని తెలిపారు.. ఉదయమే సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు..

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బెంజ్ సర్కిల్ బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కు చేరుకుంది. సైకిల్ ర్యాలీలో ఎసిబి డైరెక్టర్ శ్రీమతి ఆర్. జయ లక్ష్మి, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ ఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీలు మహేందర్, దిలీప్ కిరణ్, ఏసీబీ అధికారులు, యువత పాల్గొన్నారు.

## ధైర్యసాహసాల కుక్కల ప్రదర్శన

### హైకాన్ 2025 పేరిట

● నార్కింగిలో 8,9 తేదీల్లో జాతీయ అవార్డుల ప్రదానం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్లో అతిపెద్ద మరియు అత్యంత ప్రజాదరణ పొందిన పెంపుడు జంతువుల ప్రదర్శన అయిన హైకాన్ 2025 నవంబర్ 8 మరియు 9 తేదీల్లో హైదరాబాద్లోని నర్సింగ్గిలోని ఓం కన్వెన్షన్ సెంటర్లో జరగనుంది , ఆర్ఆర్యా కమాండో కే 9 అకాడమీ మరియు హైదరాబాద్ కనైన్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించే జాతీయ కుక్కల ధైర్యసాహసాల అవార్డులను నిర్వహిస్తుంది. భారతదేశ ఉక్కు మనిషి జాతీయ ఐక్యతకు నిర్మాత అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశం అంతటా బీఎస్ఎఫ్, , తెలంగాణ రాష్ట్ర పోలీసులు మరియు ఇతర చట్ట అమలు సంస్థల నుండి నామినేషన్లు స్వీకరించబడ్డాయి. "ఇది కే9 యూనిట్లు మరియు భద్రతా దళాలకు ఒక మైలురాయి కార్యక్రమం అవుతుంది" అని నిర్వాహకులు నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కే 9 అనే పదం పోలీసు లేదా సాయుధ దళాలలో డాగ్ స్క్వాడ్లలో భాగంగా పనిచేసే శిక్షణ పొందిన పని కుక్కలను సూచిస్తుంది. ఈ ఎలైట్ కుక్కలకు ఈ క్రింది వాటికి శిక్షణ ఇవ్వబడుతుంది: పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలు లేదా ఆయుధాలను గుర్తించడం, నేరస్థులు లేదా తప్పిపోయిన వ్యక్తులను ట్రాక్ చేయడం, సున్నితమైన సంస్థాపనలను కాపలాగా ఉంచడం, విపత్తు రెస్క్యూ ఆపరేషన్లలో సహాయం చేయడం మరియు జట్టు ధైర్యాన్ని పెంచడం మరియు యూనిట్లకు మానసిక సౌకర్యాన్ని అందించడం. భారతదేశంలో, అనేక పోలీసు మరియు పారామిలిటరీ దళాలు కే9 విభాగాలను అంకితం చేశాయి స్క్వాడ్ ఎలైట్ ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలకు మద్దతు ఇస్తుంది. అధికారిక మరియు పరిశ్రమ వర్గాల ప్రకారం, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ ( భారతదేశం అంతటా దాదాపు 4,000 పోలీస్ సర్వీస్ %ఖ%9లను సమిష్టిగా నిర్వహిస్తాయి. ఈ 1,500 కుక్కలు ప్రదర్శించనున్నారు. . తెలంగాణ రాష్ట్ర పోలీసు కుక్కల దళంలో మాత్రమే వివిధ జాతులకు చెందిన 150 కుక్కలు ఉన్నాయి. అన్ని రాష్ట్ర పోలీసు దళాలలో, మునుపటి నివేదిక 2,365 కుక్కలను (1,516 స్నిఫర్లు ం 849 ట్రాకర్లు) ఉదహరిస్తారు.

# పుర పాలన అస్తవ్యస్తం

● అస్తవ్యస్తంగా మారిన మున్సిపల్ కమీషనర్ల పాలన ● స్వయంగా సీఎం నిర్వహిస్తున్న శాఖ దుస్థితి ● రికమండేషన్ లేఖలతో బాధ్యతలు ● అర్హత లేని వారికి అందలం ● డబ్బు దండుకోవడమే ప్రధాన ధ్యేయం




నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో : ప్రజలకు మెరుగైన సేవలు అందించెందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీ లుగా మార్చు కుంటూ ముందుకు సాగుతుంది. కానీ రాష్ట్రం లో దీనికి భిన్నంగా మున్సిపల్ కమిషనర్ ల విధుల తీరుతో పాలన అస్త వ్యాస్తంగా మారిపోతుంది. కానీ అట్టి మున్సిపాల్టీలకు అర్హత అనుభవం లేని కమిషనర్లను నియమించడం వల్ల వారు ఏమి పని చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి దాపురించింది. మున్సిపాల్టీలలో సెలక్షన్ గ్రేడ్ , గ్రేడ్ 1,గ్రేడ్ 2,గ్రేడ్ 3 రకాల గ్రేడ్ లు ఉండగా ఇట్టి మున్సిపాల్టీలకు అదే అర్హత కమీషనర్ లను నియమించాలి ... కానీ ఆలా నియమించకుండా గ్రేడ్ 3 వారు గ్రేడ్ 1 కమిషనర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పంచాయతీ సెక్రెటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, రెవిన్యూఅధికారులు, సెక్రెటేరియట్ ల లో పనిచేసి వచ్చిన ఏ.యెస్.ఓ ,ఎస్ ఓ లు మున్సిపాల్టీ ల పై పూర్తి అవగాహన లేక గ్రేడ్ 1,గ్రేడ్2,గ్రేడ్ 3 మున్సిపాల్టీలకు కమీషనర్ లుగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు.

**డబ్బే ధ్యేయంగా**

డబ్బే ప్రధాన దెయ్యంగా ఫైల్ కొ రేట్ ప్రకారం అవినీతి కి పాల్పడటం తో పాటు మున్సిపల్ జనరల్ ఫండ్ కు తూట్లు పోడు స్తున్నారు. మున్సిపల్ వ్యవస్థను కింది స్థాయి సిబ్బందిని సన్మార్గంలో పెట్టాలిసిన వీరే క్రింది స్థాయి అధికారులు,సిబ్బంధి తో బెర సారాలు పెట్టి అవినీతికి ప్రోత్సహించి ముక్కు పిండి మరి డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపు తున్నారు. కొంత మంది కమీషనర్ లు అధికారులు దొరికిందే ఛాన్స్ లెక్క దొంగ ఫైల్స్ తయారు చేసి నేరుగా డబ్బులు స్వాహా చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ,రెవిన్యూ విషయం లో అయితే మరి దారుణంగా లక్షలలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఫండ్ డైవర్షన్ చేసి మరి కాంట్రాక్టర్ ల బిల్లు లు చెల్లిస్తున్నారు. కొంత మంది కమిషనర్లు నేరుగా ఫోన్ లలో మాట్లాడుకుంటూ ఇందులో ఈ రకంగా ,అందులో ఆ రకంగా టైటు చేస్తే డబ్బులు వొస్తాయి అని వాట్స్ అప్ కాల్ లో మాట్లాడుకోవడం మరి దారుణంగా మారింది.

**పారిశుధ్య నిర్వహణ గాలికి. .**

గతంలో మాదిరిగా నేడు పారిశుద్ధ్య నిర్వహణ ను చాల మంది కమిషనర్లు చూడటం లేదు., విధులకు హాజరయ్యే ముందు వారు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో వార్డుల్లో పారిశుధ్య నిర్వహణతో పాటుగా అభివృద్ధి పనులను పరిశీలన చేయాల్సి ఉంది కానీ కమిషనర్ లు ఆవైపు గా కన్నెత్తి చూసే పరిస్థితి లేకుండా పోయింది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులను ,పనులను సజావుగా చేయించుటలో పూర్తి గా వెనుకడుగు వేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రిన్సుపుల్ సెక్రెటరీ తీసుకున్న వెబెక్స్ మీటింగ్ లో వారు చెప్పిన సమాదానంలే పై అధికారికి కోపంతెప్పించడానికిబలమైన కారణమైంది. ఒక ప్రక్క రాష్ట్రంలో మున్సిపల్కార్యాల యాల్లో వివిధవిభాగల్లో పనిచేస్తున్న అధికారులు ఏ సి బి అధికారులకు చిక్కుతూ మున్సిపల్ శాఖ పరువును బజారుకీడిస్తున్నారు. ఇంతజరుగుతున్న పట్టించుకోని పరిస్థితి లేకుండా పోవడం దారుణంగా తయారైంది

**లక్షల్లో ముట్టజెప్పి పోస్టింగులు**

హైదరాబాద్ సిటీ సరౌండింగ్ లలో పనిచేస్తున్న కమీషనర్ లు అయితే మరి దారుణంగా నిబంధనలను తుంగలో తొక్కి అర్హత లేకున్నా మంత్రులకు ,యం.ఎల్.ఏ లకు లక్షలు యేర చూపి పోస్టింగ్ లు దక్కించుకుంటున్నారు. అంటే వీరు చేస్తున్న అవినీతి ఎంతో అర్థం చేసుకోవాలి.

అసలు కమీషనర్ ల పోస్టింగ్ లకు సిపారస్ లెటర్లు ఇస్తే అధికారులు ,సియం ఏ రకంగా పోస్టింగ్ ఆర్డర్లు ఇస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఇదే కాకుండా పురపాలక పరిపాలన శాఖలో ఎన్నో ఏండ్లుగా తిష్ట వేసిన అధికారులు తమ సీట్లను వొదలకుండా ఏక చక్రాధిపత్యం సాగిస్తున్నారు.

వారే సీడియంఎ కార్యాలయంలో పాతుకు పోయి బదిలీలు అయినా విడవకుండా మున్సిపల్ కమీషనర్ ల పోస్టింగ్ లలో జోక్యం చేసుకొని మరి ఆర్డర్లు జారీ చేస్తున్నారు.. అంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికి ఆయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న మున్సిపల్ శాఖను గాడిలో పెట్టి ప్రక్షళన చేయక పోతే రానున్న రోజులలో కమిషనర్ ల వల్ల మున్సిపాల్టీ లు భ్రష్టు పట్టిపోయే ప్రమాదం పొంచి ఉంది.

## శాసనమండలి బీజేపీ ఫ్లోర్ లీడర్గా సోము వీర్రాజు ఎంపిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్గా ఎమ్మెల్సీ సోము వీర్రాజును ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా బీజేపీకి ఒక సీటును కూటమి ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ పదవికి బీజేపీ సీనియర్ నేత పీవీఎన్ మాధవ్ను ఎంపిక చేస్తారంటూ ఒక ప్రచారం అయితే తొలుత ఊపందుకుంది. కానీ చివరి నిమిషంలో సోము వీర్రాజు పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. దీంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నికయ్యారు. ఇక శాసన మండలిలో వైసీపీ, టీడీపీకి ఫ్లోర్ లీడర్లు ఉన్నారు. కానీ బీజేపీకి లేరు. దీంతో ఈ పదవికి సోము వీర్రాజును తాజాగా ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.ఇక గతంలో అంటే 2014 అనంతరం సోము వీర్రాజు.. ఎమ్మెల్సీగా పని చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయన పని చేశారు. ఆ తర్వాత అంటే.. 2024 ఎన్నికలకు కొన్ని మాసాలకు ముందు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఇంతలో 2024 సార్వత్రిక ఎన్నికలతోపాటు ఏపీ అసెంబ్లీ జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 175 స్థానాలకు గాను 164 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి బరిలో నిలిచి గెలిచారు. అటు ఎంపీగా.. ఇటు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమెపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.

# ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలుఅందించాలన్నదే సంఘం లక్ష్యం

● తాలూకా స్థాయి నుంచి ఎన్నికలకు సన్నద్ధం కావాలి... ● ఎన్జీజీవో సంఘం 75 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం ● ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. విద్యాసాగర్, డి.వి. రమణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హెల్త్ కార్డులపై ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయటమే ఎన్జీజీవో సంఘ లక్ష్యమని, హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేయటం లేదని, నగదు రహిత వైద్య సేవలు ఉద్యోగులకు అందించేందుకు హాస్పిటల్స్ నిరాకరిస్తున్నాయని, మెడికల్ రీయంబర్స్మెంట్ కోసం ఉద్యోగులు పెట్టుకున్న బిల్లులు ఏళ్ల తరబడి స్క్రూటినీలోనే మగ్గుతున్నాయని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. విజయవాడ గాంధీనగర్ ఎన్జీజీవో హోం లో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో హాజరైన 26 జిల్లాల నాయకుల్ని ఉద్దేశించి ఆయన ఉద్యోగుల వైద్య సేవలు, ఇతర సమస్యలపై మాట్లాడారు.ఉద్యోగులకు అందాల్సిన వైద్య సేవ అంశంపై మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి హెల్త్ కార్డుల మీద దృష్టి సారించడం, హెల్త్ కార్డులకు సంబంధించి 60 రోజుల్లోనే వ్యవస్థని ప్రక్షాళన చేసే దిశగా నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ఒక కమిటీని ఏర్పాటు చేసి 60 రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని, అందుకు తగిన కార్యాచరణ తాను రూపొందిస్తానని చెప్పడం సంతోషదాయకమన్నారు. ఉద్యోగులకు సంబంధించి వైద్య సేవలలో ఉన్న సమస్యలు, పాత ప్యాకేజీ రేట్లు వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, హాస్పిటల్స్ కి సరిగా చెల్లింపులు చేయకపోవడం వలన తలెత్తుతున్న సమస్యలు, దశాబ్ద కాలం క్రితం నిర్ణయించిన రెండు లక్షల రూపాయల సీలింగు వంటి అంశాలు ఉద్యోగుల పాలిట శాపంగా మారాయని, వీటన్నింటిని సరి చేస్తూ వీలు కుదిరితే ఇన్సూరెన్స్ కింద హెల్త్ కార్డు సేవలను తేవాలనే లక్ష్యంతో ఏపీ ఎన్జీజీవో సంఘం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కమిటీని నియామకం చేసి 60 రోజుల్లో వీటన్నిటిమీద పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని కోరారు. ప్రతిష్టాత్మకమైన ఎన్జీజీవో సంఘం ఎన్నికలకు సిద్ధంగా ఉన్నదని, తాలూకా స్థాయి నుంచి ప్రతి ఒక్క మెంబర్ దగ్గరికి నాయకత్వం వెళ్లి సభ్యత్వ రుసుము వసూలు చేయాలని, ప్రజాస్వామ్యతంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే ఉద్యోగులతో నిత్యం అనుసంధానంతో ఉండాలన్నారు. వారికి సంబంధించిన సమస్యలు అన్నిటినీ జిల్లా, రాష్ట్ర నాయకత్వాలు దృష్టికి తేవాలని కోరారు. మొన్న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగ సంఘాలను పిలిపించి సావధానంగా వారి సమస్యలు విని డిఏ విడుదల, వైద్య కార్డుల సమస్యల పరిష్కారం కోసం, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్, ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం వంటి అంశాలలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు సంతోషదాయకమన్నారు. వీటన్నిటిని కార్యరూపం దాల్చటం, వేతన సవరణ, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజేషన్, పెన్షనర్స్ ఎడిషనల్ క్వాంటం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నేషనల్ ఇంక్రిమెంట్లు పదోన్నతులకు సంఘం కృషి చేయాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఎన్జీవో



75 సంవత్సరాల వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. ఎన్జీవో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడానికి కాకినాడ గుంటూరు జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్షులు తమ సంసిద్ధత వ్యక్తం చేశారు. నూతనముగా ఏర్పాటు చేసిన జిల్లాల సమస్యలపై ముఖ్యంగా ముఖ్య కార్యాలయాలపై దృష్టి సారించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.రాష్ట్ర సంఘ కోశాధికారి గా పి ఐ ఓ డిపార్టుమెంట్ చెందిన భారతి ప్రసాద్ ను కార్యవర్గం ఏకగీవం గా ఎన్నుకోవడం జరిగింది.

## డీఆర్డీఓ ల్యాబ్లకు డైరెక్టర్లుగా తెలుగు తేజాలు

### క్షిపణుల పరిశోధనలో అత్యాధునిక రక్షణ వ్యవస్థల రూపకల్పన బాధ్యతల స్వీకరణ



రాజు
రాఘవేంద్రరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్డీవో)కు చెందిన హైదరాబాద్లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి కాంప్లెక్స్లోని రెండు ప్రయోగశాలలకు ఇద్దరు తెలుగు తేజాలు నూతన డైరెక్టర్లుగా నియమితులయ్యారు. క్షిపణుల పరిశోధనలో అత్యాధునిక రక్షణ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధిలో ప్రధాన ప్రయోగశాలైన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ల్యాబొరేటరీ(డీఆర్డీఎల్) డైరెక్టర్గా యాదాద్రి జిల్లా రాజపేటకు అంకతి రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. మూడు దశాబ్దాలుగా ఆయన క్షిపణి అభివృద్ధి ప్రయోగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పుణెలోని డీఆర్డీవో–ఏఆర్డీఈ డైరెక్టర్గా పనిచేశారు. కంచన్బాగ్లోని మిసైల్ కాంప్లెక్స్లో ఉన్న అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ల్యాబొరేటరీ(ఏఎస్ఎల్) డైరెక్టర్గా ఏపీలోని విజయనగరానికి చెందిన డాక్టర్ ఎం.రాఘవేంద్రరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. లిక్విడ్ ప్రొపల్షన్ టెక్నాలజీ డైరెక్టర్గా ఈయన పలు ప్రాజెక్టుల్లో ముఖ్యభూమిక పోషించారు. చండీగఢ్లోని డీఆర్డీవో–టీబీఆర్ఎల్ డైరెక్టర్గా పనిచేశారు.



## ప్రపంచకప్

# మనదే..

## మన అమ్మాయిలు విశ్వ విజేతలు

### చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు

**నవీ ముంబయి వేదికగా డివై పాటిల్ స్టేడియంలో జరగనునన్న ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికాను భారత్ ఢీకొట్టింది. మరి ప్రత్యర్థి కూడా బలమైన జట్టే కావడంతో భారత్ మంచి స్ట్రాటజీతో ఆడారనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది ఈమ్యాచ్‌లో 299 పరుగుల విజయలక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ముందు ఉంచి, వరుస వికెట్లు పడగొట్టడంలో భారతీయ అమ్మాయిలు బ్యాటింగ్ ఆరర్ నడుం విరగొట్టి విజయపతాక ఎగరేసారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**



ముంబయి: భారత మహిళల క్రికెట్లో సువర్ణాధ్యాయం లిఖితమైంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం దక్కింది. తొలిసారి టీమ్‌ఇండియా ప్రపంచకప్ (%ఔశీఎవఅం ఔశీతీశ్రీస జబజూ%)ను ఒడిసిపట్టుకుంది. అత్యంత ఆసక్తిగా జరిగిన మహిళల ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు అదరగొట్టింది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో చిత్తుచేసింది. దీంతో మైదానంలోని ఆటగాళ్లతో పాటు, టీవీ, మొబైల్ తెరలకు అతుక్కుపోయిన అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ ఉద్విగ్న క్షణం కోసం ఏళ్లతరబడి ఎదురుచూసిన భారతావని ఒక్కసారిగా పులకించిపోయింది. సెమీస్లో సూపర్ విక్టరీతో ఫైనల్లో అడుగుపెట్టిన భారత్.. ఫైనల్లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సు), ఆల్రౌండర్ దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. అనెరి డెర్క్సెన్ (35), తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు.

**బౌలింగ్లోనూ అదరగొట్టిన దీప్తి శర్మ, షెఫాలీ..** భారీ లక్ష్యంతో బ్యాటింగ్కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్కు 51 పరుగులు చేసింది. తజ్మిన్తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దీంతో దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షఫాలీ బౌలింగ్లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. స్వల్ప తేడాతో మారిజానె కాప్ (4)ను సైతం షఫాలీ వర్మ ఔట్ చేసింది. 23వ ఓవర్ తొలి బంతికి రిచా ఘోష్కు క్యాచ్ ఇచ్చి కాప్ వెనుదిరిగింది. దీంతో ఆ జట్టు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్తి బౌలింగ్లో ఔటైం ది. దీంతో ఆ జట్టు 148 పరుగులకు సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్సు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు 96 బంతుల్లో కెప్టెన్ లారా శతకం చేసింది. అనంతరం వోల్వార్ట్ దీప్తి బౌలింగ్లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది. అనంతరం మరో 26 పరుగులు చేసి సౌతాఫ్రికా చివరి మూడు వికెట్లు కోల్పోయి 246 పరుగులకు ఆలౌటైంది.

### హిస్టరీ రిపీట్

*వన్డే వరల్డ్ కప్ టోర్నీలో భారత్ మళ్లీ 8ఏళ్ల తర్వాత సెమీస్ కు చేరుకుని. 2017 ఫలితాన్నే రిపీట్ చేసింది. అయితే అప్పుడు ఫైనల్లో ఇంగ్లాండ్ ను ఢీ కొట్టిన భారత్ ఓటమిపాలైంది. దీంతో ఫ్యాన్స్ హార్ట్ బ్రేక్ అయ్యింది. అందుకే ఈసారి వచ్చిన ఛాన్స్ వదులు కోకూడదని టీమ్‌ఇండియా కసిగా ఆడింది. నవీ ముంబయి వేదికగా జరిగిన ఫైనల్లో సౌతాఫ్రికాతో భారత్ నెగ్గి తొలిసారి టైటిల్ సాధించి విశ్వ విజేతగా నిలవటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.*

**షెఫాలీ, దీప్తి దూకుడు..** ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్కు 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్లో షెఫాలీ అర్ధ శతకం (49 బంతుల్లో) అందుకుంది. తర్వాత జెమీమాతో ఇన్నింగ్స్ను ముందుకు నడిపించింది షెఫాలీ. సెంచరీ దిశగా సాగుతున్న ఆమెను అయబొంగా వెనక్కి పంపింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగో వికెట్కు 52 పరుగుల భాగస్వామ్యం అందించారు. మ్లాబా బౌలింగ్లో కౌర్ క్లీన్బౌల్డ్ అయింది. అమన్జోత్ను డి క్లెర్క్ ఔట్ చేసింది. దూకుడుగా ఆడిన రిచా ఘోష్ అయబొంగా వేసిన 49 ఓవర్లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది. రిచా ఘోష్ (34బీ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్జోత్ కౌర్ (12) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

**భారత్ తుది జట్టు :** షఫాలీ వర్మ, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), అమన్‌జోత్ కౌర్, క్రాంతి గాడ్, శ్రీ చరణి, రేణుక సింగ్, స్నేహ్ రాణా/ రాధా యాదవ్



### గతంలో

*2017 మహిళల వన్డే వరల్డ్ కప్. మిథాలీ రాజ్ నాయకత్వంలో టీమ్‌ఇండియా బరిలోకి దిగింది. ఇప్పుడున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్కు అప్పటికే 8ఏళ్ల అనుభవం ఉంది. స్మృతి మంధాన, దీప్తి శర్మ ఇంటర్నేషనల్ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చి నాలుగేళ్లు కూడా కాలేదు. అయినప్పటికీ ఈ టోర్నీలో భారత్ టైటిల్ ఫేవరెట్గా బరిలోకి దిగింది. అంచనాలకు తగ్గట్టుగా ఆడుతూ మూడో స్థానంతో సెమీఫైనల్స్కు చేరుకుంది. సెమీఫైనల్లో భారత్కు ఆస్ట్రేలియా లాంటి బలమైన ప్రత్యర్థి ఎదురైంది. వర్షం కారణంగా 42 ఓవర్లకు కుదించిన ఆ మ్యాచ్లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన, పూనమ్ రౌత్ స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. కెప్టెన్ మిథాలీ రాజ్ 61 బంతుల్లో చేసింది 36 రన్సే. ఆ పరిస్థితుల్లో వచ్చిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బౌండరీలతో ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసింది. 115 బంతుల్లోనే ఏకంగా 171 పరుగులు చేసి భారత్కు 281 పరుగుల భారీ స్కోర్ అందించింది. అయితే ఓ దశలో భారత్ 25 ఓవర్లకు చేసింది 100 పరుగులే. కానీ హర్మన్ సునామీ ఇన్నింగ్స్తో ఆఖరి 17 ఓవర్లలో భారత్ 180 పరుగులు సాధించింది. మైదానానికి అన్ని వైపులా బౌండరీలు సంధిస్తూ అభిమానులను ఉర్రూతలూగించింది. అనంతరం బౌలర్లు విజృంభించడంతో ఆసీస్ను భారత్ 40.1 ఓవర్లలో 245 కట్టడిచేసి అద్భుతమైన విజయం అందుకొంది. అప్పటిదాకా వన్డే వరల్డ్కప్ సెమీఫైనల్లో ఓటమే తెలియని కంగారూలకు భారత్ తొలిసారి ఓటమి రుచి చూపించింది.*

**ఇప్పుడు ఇలా :** *మళ్లీ 8 ఏళ్లకు అదే వరల్డ్కప్ టోర్నమెంట్. సెమీస్లో భారత్ ముంగిట అదే ప్రత్యర్థి. ఆసీస్ అప్పుడైనా, ఇప్పుడైనా బలమైన ప్రత్యర్థియే. ఈసారి టీమ్‌ఇండియాది ఛేజింగ్. ముందుంది 339 పరుగుల భారీ టార్గెట్. ఫామ్లో స్మృతి 10ఓవర్లలోపే ఔటైంది. 59 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది భారత్. దీంతో ఫ్యాన్స్లో ఆందోళన మొదలైంది. అయితే అప్పుడు వచ్చింది బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్. ఆమెకు హర్మన్‌ప్రీత్ కౌర్ తోడైంది. ఈ ఇద్దరూ తొందరపడి భారీ షాట్లకు పోకుండా ఆచితూచి ఆడారు. ఒత్తిడిలోనూ కొండంత లక్ష్యాన్ని కరిగిస్తూ, వీలు దొరికినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టును విజయం వైపునకు నడిపించారు. ఈ ఇద్దరూ మూడో వికెట్కు 156 బంతుల్లో 167 పరుగులు జోడించారు. హర్మన్ (89 పరుగులు) ఈసారి బాధ్యతాయుతంగా ఆడగా, జెమీమా (127 పరుగులు) సెంచరీతో రాణించి జట్టుకు విజయాన్ని అందించింది. అంతే టీమ్‌ఇండియా డగౌట్ భావోద్వేగంతో నిండిపోయింది. చివరిదాకా క్రీజులో ఉండి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన జెమీమా కూడా ఆనందంతో కన్నీళ్లు పెట్టుకుంది.*

## రూ.125 కోట్ల ప్రైజ్మనీ

గతేడాది బర్బడోస్ వేదికగా రోహిచ్ శర్మ నాయకత్వంలోని భారత పురుషుల జట్టు టీ20 వరల్డః కప్ విశ్వ విజేతగా నిలిచింది. దాదాపు 17ఏళ్ల తర్వాత పొట్టి కప్పు సాధించడంతో టీమ్‌ఇండియా ప్లేయర్లతోపాటు భారత్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంబరాలను డబుల్ చేస్తూ అప్పుడు బీసీసీఐ పురుషుల జట్టుకు రూ.125 కోట్లు భారీ నజరానా ప్రకటించింది. కోచింగ్ స్టాఫ్, మెడికల్ స్టాఫ్ అందరికీ ప్రైజ్ మనీ ఇచ్చింది. కాగా, మెగాటోర్నీలో భారత్ నెగ్గితే మహిళల జట్టుకు కూడా రూ.125 కోట్లకు తగ్గకుండా అంతే మొత్తంలో ప్రైజ్మనీని ఇవ్వాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. క్రికెట్లో పురుషులు, మహిళల జట్లకు బేధం చూపించకుండా ఇద్దరికీ 'సమాన వేతనం' అందించాలని బీసీసీఐ అప్పటి సెక్రటరీ, ఐసీసీ ప్రస్తుత ఛైర్మన్ జై షా ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మహిళల జట్టు వరల్డ్కప్ నెగ్గితే వీళ్లకూ కూడా భారీ మొత్తంలో నజరానా అందించాలని యోచిస్తోంది.

'పురుషులు, మహిళల జట్లకు సమాన వేతనం అందించాలనే ప్రతిపాదనకు బీసీసీఐ మద్దతుగానే ఉంటుంది. అందుకే మహిళల జట్టు ప్రపంచకప్ నెగ్గితే వాళ్లకు కూడా పురుషుల జట్టుకు ఇచ్చినట్లుగానే సమానంగా ప్రైజ్మనీ అందించాలన్న చర్చ చాలాసార్లు జరిగింది. మన అమ్మాయిలు నెగ్గితే, పురుషులకు ఇచ్చిన రివార్డు ఏ మాత్రం తక్కువగా ఉండదు. అయితే ఫైనల్కు ముందే ఈ ప్రకటన చేయడం సరైంది కాదు' అని బోర్డు మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు.

**అప్పుడు రూ.50 లక్షలు :** కాగా, మహిళల జట్టు 2017 వరల్డ్కప్లో ఫైనల్లో ఇంగ్లాండ్తో ఓడింది. దీంతో రన్నరప్తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే అప్పుడు కూడా బీసీసీఐ మహిళల జట్టుకు రివార్డ్ అందించింది.



జట్టులోని ప్రతీ ప్లేయర్కు రూ.50 లక్షల ప్రైజ్మనీ అందించింది. అప్పటి హెడ్ కోచ్ తుషార్ ఆరోథే, సపోర్టింగ్ స్టాఫ్కు కూడా రివార్డ్ ఇచ్చింది.

**ఐసిసి ప్రైజ్ మనీ ఎంతంటే? :** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మునుపెన్నడూ లేనంతగా మహిళల వరల్డ్కప్ ప్రైజ్మనీని పెంచింది. ఈసారి ఛాంపియన్గా నిలిచిన జట్టుకు రూ.40 కోట్లు ప్రైజ్మనీ దక్కనుంది. అలాగే రన్నరప్ జట్టుకు రూ.20 కోట్లు అందుతాయి. సెమీఫైనల్లో ఓడిన జట్లకు చెరో రూ.10 కోట్లు దక్కుతాయి.



# ఆసీస్‌పై టీమిండియా
# ఆల్ రౌండ్ షో

## టీమ్ ఇండియా గ్రాండ్ విక్టరీ
## టీమ్ ఇండియా- ఆసీస్ టీ20 సిరీస్- మూడో మ్యాచ్‌లో నెగ్గిన భారత్



ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 187 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వాషింగ్టన్ సుందర్ (49లి పరుగులు) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నథన్ ఎల్లిస్ 3, మార్కస్ స్టాయినిస్, జేవియర్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో సిరీస్?ను టీమ్ఇండియా 1-1తో సమం చేసుకుంది.

ఓ మోస్తారు లక్ష్య ఛేదనను భారత్ ఘనంగానే ఆరంభించింది. ఎప్పటిలాగే అభిషేక్ శర్మ (25 పరుగులు, 16 బంతుల్లో) మెరుపు ఆరంభం ఇచ్చాడు. 3.3 ఓవర్ వద్ద ఎల్లిస్ అభిషేక్?ను బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత గిల్ (15)ను ఎల్?బీడబ్ల్యూగా పెవిలియన్?కు చేర్చాడు. కెప్టెన్ సూర్య (24 పరుగులు), తిలక్ వర్మ (29 పరుగులు) ఫర్వాలేదనిపించారు. తలో ఓ చెయ్యేసి జట్టును విజయానికి దగ్గరగా తీసకొచ్చారు. చివర్లో జితేశ్ శర్మ (22)తో కలిసిన సుందర్ మెరుపులు మెరిపించి టీమ్ఇండియాను గెలిపించాడు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఓపెనర్లు (11 పరుగులు), ట్రావిస్ హెడ్ (6 పురగ్నుల) విఫలమైనా, టిమ్ డేవిడ్ ( 74 పరుగులు, 38 బంతుల్లో), మార్కస్ స్టాయినిస్ (64 పరుగులు, 39 బంతుల్లో) హాఫ్ సెంచరీలతో మెరిశారు. చివర్లో మ్యాథ్యూ షార్ట్ (26 పరుగులు, 15 బంతుల్లో) రాణించడంతో ఆసీస్ స్కోర్ 180 దాటింది. అయితే అక్షర్ బౌలింగ్?లో టిమ్ డేవిడ్ బాదిన ఓ సిక్స్? 129 మీటర్ల దూరం వెళ్లింది. ఇక మిచెల్ ఓవెన్ (0), జోష్ ఇంగ్లీష్ (1) విఫలమయ్యారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 2, వరుణ్ చక్రవర్తి 2, శిమమ్ దూబె 1 వికెట్ పడగొట్టారు.

**వచ్చీ రావడంతోనే**

ఎట్టకేలకు పేసర్ అర్షదీప్ సింగ్ మూడో టీ20లో జట్టులోకి వచ్చాడు. వచ్చీ రావడంతోనే సత్తా చాటుకున్నాడు. ఈ మ్యాచ్?లో నాలుగు ఓవర్ల కోటాలో 35 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లాష్,మార్కస్ స్టాయినిస్?ను అర్షదీప్ పెవిలియన్?కు పంపాడు. దీంతో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన అతడికి మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్? ఓవల్? వేదికగా నవంబర్ 06న జరగనుంది.

**భారత్ తుది జట్టు :** శుభ్?మాన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, జితేష్ శర్మ (%ఔ౧%), శివం దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా

**ఆస్ట్రేలియా తుది జట్టు** : మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (%ఓ౧%), టిమ్ డేవిడ్, మిచెల్ ఓవెన్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ షార్ట్, సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, మాథ్యూ కుహ్నెమాన్





# చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన

## - తొలి బ్యాటర్‌గా సూపర్ రికార్డ్! ఫైనల్‌లో రాణించిన మంధాన

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన సరికొత్త చరిత్ర సృష్టించింది. నవీ ముంబయి వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్లో మంధాన అరుదైన రికార్డు సాధించింది. ఈ మ్యాచ్లో ఓపెనర్గా బరిలోకి దిగిన ఆమె 55 బంతుల్లో 45 పరుగులు చేసింది. త్రుటిలో హాఫ్ సెంచరీ చేజారింది. అయినా మంధాన తన పేరిట అద్భుత రికార్డు లిఖించుకుంది. అదేంటంటే?

ఈ వరల్డ్కప్లో మంధాన నిలకడగా ఆడతూ వస్తోంది. ఇప్పటికే 1 సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు బాదింది. మొత్తం 9 ఇన్నింగ్స్లో ఆమె 54.25 సగటుతో 434 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే వన్డే వరల్డ్కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్గా రికార్డు సృష్టించింది. ఇదివరకు ఈ రికార్డు మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ పేరిట ఉండేది. ఆమె 2017 వరల్డ్కప్లో 409 రన్స్ చేసింది. కాగా, ఈ రికార్డును మంధాన తాజా ఎడిషన్లో బద్దలు కొట్టింది.



## రాజస్థాన్ రాయల్స్‌కు
# సంజు శాంసన్ గుడ్ బై..



రాజస్థాన్ రాయల్స్ టీంకు వచ్చే ఐపీఎల్ సీజన్‌లో సంజు శాంసన్ గుడ్ బై చెప్పే ఛాన్స్‌లు ఎక్కువగా ఉన్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. సంజు ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారడం దాదాపు ఖాయం అని సమాచారం. రాజస్థాన్ సంజును ఢిల్లీకి ఇవ్వాలని పరిశీలిస్తున్నట్లు క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. ఈ విషయంపై రెండు ఫ్రాంచైజీలు పరస్పర ఒప్పందానికి కూడా వచ్చినట్లు సమాచారం. సంజును కొనుగోలు చేయడానికి ఢిల్లీ కూడా చాలా ఆసక్తిగా ఉందని, కానీ దాని ప్రధాన ఆటగాళ్లను రాజస్థాన్‌కు ఇవ్వడానికి ఇష్టపడటం లేదని అంటున్నారు. ప్రతిగా ఢిల్లీ తన రూ.10 కోట్ల విలువైన ఆటగాడు ట్రిస్టాన్ స్టబ్స్‌ను రాజస్థాన్‌కు ఇవ్వడానికి అంగీకరించిందని తెలుస్తుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**ఢిల్లీకి సంజు శాంసన్‌.** సంజు శాంసన్ గతంలో ఢిల్లీ ఫ్రాంచైజీ తరపున ఆడాడు. అతను 2016, 2017 ఐపీఎల్ సీజన్లలో ఢిల్లీ డేర్ డెవిల్స్ తరపున సంజు శాంసన్ బరిలోకి దిగాడు. అప్పట్లో ఆ ఫ్రాంచైజీని ఢిల్లీ డేర్ డెవిల్స్ అని పిలిచేవారు. ఐపీఎల్ 2016లో సంజు 14 మ్యాచ్‌ల్లో 291 పరుగులు సాధించగా, ఐపీఎల్ 2017లో 14 మ్యాచ్‌ల్లో 386 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ కూడా ఉంది. 2018 మెగా వేలంలో సంజు శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కొనుగోలు చేసింది. అప్పటి నుంచి సంజు ఆర్‌ఆర్‌లో భాగంగా ఉన్నాడు. తాజాగా సంజును ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇచ్చి ఆ జట్టు నుంచి కెఎల్ రాహుల్‌ను తన జట్టులోకి తీసుకోవాలని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ పట్టుదలతో ఉందని నివేదికలు వచ్చాయి. అయితే డీసీ దీనికి అస్సలు అంగీకరించలేదని సమాచారం. జట్టు బ్రాండ్ విలువను పెంచడంలో కెఎల్ రాహుల్ కీలక పాత్ర పోషిస్తాడని ఢిల్లీ క్యాపిటల్స్ విశ్వసిస్తోంది. గత సీజన్‌లో కూడా రాహుల్ అసాధారణంగా రాణించాడు. సంజుకు బదులుగా స్టబ్స్‌ను తమ జట్టులోకి తీసుకోవడానికి రాజస్థాన్ రాయల్స్ ఉత్సాహంగా ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే దక్షిణాఫ్రికా ఆటగాడితో పాటు మరో అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను కూడా వాళ్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అయితే దీనిని ఢిల్లీ జట్టు పరిగణనలోకి తీసుకోలేదు.

## తొలి అనధికారిక టెస్టు..
# భారత్‌ను గెలిపించిన పంత్




బెంగళూరు: దక్షిణాఫ్రికా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్టులో భారత్-ఎ జట్టు విజయం సాధించింది. 275 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన భారత్ 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రిషభ్ పంత్ 90, ఆయుష్ బదోని 34, అంశుల్ కంబోజ్ (37లి) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో టియాన్ వాన్ 3, మొరెకి 2 వికెట్లు తీశారు. ఒకులె, లూథో చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 309, భారత్ 234 పరుగులు చేశాయి. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 199 పరుగులు చేసింది.

# టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్ బై

2026 ప్రపంచ కప్కు ముందు న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీ20 అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో 14 ఏళ్ల సుదీర్ఘ టీ20 కెరీర్కు ఆయన ముగింపు పలికారు. 2011లో టీ20లో అరంగేట్రం చేసిన కేన్ మామ ఈ ఫార్మాట్లో 93 మ్యాచ్లు ఆడారు.టీ20 ఫార్మాట్లో ఈ బ్యాట్స్మన్ 33 సగటుతో 2575 టీ20 అంతర్జాతీయ పరుగులు సాధించారు. ఇందులో 18 అర్ధ సెంచరీలు, అత్యధిక స్కోరు 95 పరుగులు ఉన్నాయి. గత ఏడాది ఇంగ్లాండ్పై తన చివరి టీ20 మ్యాచ్ ఆడారు. విలియమ్సన్ తన 93 టీ20 మ్యాచ్లలో 75 మ్యాచ్లకు కెప్టెన్గా వ్యవహరించారు. అతని సారథ్యంలో న్యూజిలాండ్ రెండు టీ20 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్కు (2016, 2022) వెళ్లింది. 2021 ఫైనల్కు చేరుకుంది.తన రిటైర్మెంట్ ప్రకటనలో కేన్ విలియమ్సన్ కీలక విషయాన్ని వెల్లడించారు. నేను చాలా కాలంగా ఈ ఫార్మాట్లో భాగమవడాన్ని ఆస్వాదించానని, ఆ జ్ఞాపకాలు, అనుభవాలకు తాను ఎంతో కృతజ్ఞుడనని చెప్పుకొచ్చారు. తన నిర్ణయం ఇప్పుడు తనతో పాటు జట్టుకు కూడా సరైన సమయమని పేర్కొన్నారు. "ఇది జట్టుకు ముందుకు సాగడానికి, తదుపరి ప్రధాన లక్ష్యం అయిన 2026 టీ20 ప్రపంచ కప్కు స్పష్టత ఇవ్వడానికి ఉపయోగపడుతుంది" అని కేన్ మామ స్పష్టం చేశారు.

**సాంట్నర్ అద్భుతమైన కెప్టెన్‌**

ప్రస్తుత పరిమిత ఓవర్ల కెప్టెన్ మిచెల్ సాంట్నర్పై విలియమ్సన్ ప్రశంసలు కురిపించారు. జట్టు మంచి కెప్టెన్ చేతుల్లో ఉందని అన్నారు. "సాంట్నర్ ఒక అద్భుతమైన నాయకుడు. అతను ఈ జట్టుతో తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. నేను దూరం నుంచే అతనికి మద్దతు ఇస్తాను" అని విలియమ్సన్ తెలిపారు.

**విలియమ్సన్కు న్యూజిలాండ్‌ క్రికెట్ సీఈఓ శుభాకాంక్షలు**

న్యూజిలాండ్ క్రికెట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి స్కాట్ వీనింక్ విలియమ్సన్కు శుభాకాంక్షలు తెలిపారు. "ఒక ఆటగాడిగా కేన్ ప్రదర్శన, టీ20 జట్టు కెప్టెన్గా అతని సేవ అద్భుతమని ప్రశంసించారు. 2021 టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో అతను చేసిన 85 పరుగుల ఇన్నింగ్స్ను ప్రత్యేకంగా అభినందించారు. ఒక న్యూజిలాండ్ ఆటగాడు ఆడిన అత్యంత ప్రత్యేకమైన టీ20 ఇన్నింగ్స్లలో ఇది ఒకటిగా వీనింక్ చెప్పుకొచ్చారు.

**విరాట్ కోహ్లీకి అత్యంత సన్నిహితుడు**

కేన్ విలియమ్సన్, విరాట్ కోహ్లీ మధ్య మంచి స్నేహం ఉంది. మైదానంలో పోటీ ఎంత ఉన్నా, ఇద్దరూ పరస్పరం గౌరవించుకుంటారు. వెస్టిండీస్తో జరగబోయే వన్డే సిరీస్ నుంచి తప్పుకోవాలని కేన్ నిర్ణయించుకున్నారు. దీనికి బదులుగా, అదే జట్టుతో నవంబర్ 26 నుంచి క్రైస్ట్చర్చ్లో ప్రారంభమయ్యే మూడు టెస్ట్ మ్యాచ్ల సిరీస్కు సన్నద్ధం కానున్నారు.



**కెప్టెన్గా కేన్‌ విలియమ్సన్‌ ప్రస్థానం**

93 మ్యాచుల్లో 75 మ్యాచ్లో న్యూజీలాండ్కు కెప్టెన్సీ

2 సార్లు వరల్డ్కప్ సెమీ ఫైనల్స్కి (2016, 2022)

2021లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్

2021 ఫైనల్లో 85 పరుగుల ఇన్నింగ్స్

**విలియమ్సన్‌ కెరీర్**

2011లో టీ20 ఇంటర్నేషనల్ అరంగేట్రం

93 టీ20 అంతర్జాతీయ మ్యాచ్లు

2575 పరుగులు (సగటు 33)

అర్ధశతకాలు: 18

అత్యధిక స్కోరు: 95 పరుగులు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
3 నవంబర్ 2025

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'బాహుబలి'కి బాక్సాఫీస్ సౌండ్



'బాహుబలి: ది ఎపిక్' దెబ్బకు ఇండియన్ బాక్సాఫీస్ షేక్ అయింది. ఒక పాత సినిమా, రెండు భాగాలను కలిపి రీ రిలీజ్ చేస్తే, మొదటి రోజు 9.25 కోట్ల నెట్ వసూలు చేయడం.. ఇది రికార్డ్ కాదు, ఇండస్ట్రీకి ఒక స్ట్రాంగ్ మెసేజ్. ఇది రీ రిలీజ్‌లా లేదు, ఒక కొత్త బ్లాక్‌బస్టర్ ఫస్ట్ డే ఫస్ట్ షోలా ఉంది. సినిమా రిలీజ్ టైమ్ లో జనాలు ఎలా ఊగిపోయారో, ఇప్పుడు మళ్లీ అదే ఫీవర్‌తో థియేటర్ల దగ్గర డైలాగులతో రచ్చ రచ్చ చేశారు. అసలు జనాలు ఎందుకొచ్చారు? కథ తెలియక కాదు. సినిమాలోని ప్రతీ లైన్, ప్రతీ సీన్ వాళ్లకు గుర్తే. వాళ్లు వచ్చింది సినిమా చూడటానికి కాదు, ఆ 'ఫీలింగ్'ను, ఆ 'నాస్టాల్జియా'ను మళ్లీ బిగ్ స్క్రీన్ మీద ఎక్స్‌పీరియన్స్ చేయడానికి. ప్రభాస్ శివలింగం ఎత్తినప్పుడు, కట్టప్ప ఎంట్రీకి విజిల్స్ వేయడానికి, ఆ గూస్‌బంప్స్ తెప్పించే ఎమోషన్‌ను మళ్లీ ఫీల్ అవ్వడానికి వచ్చారు. ఇది 'బాహుబలి' గొప్పతనం మాత్రమే కాదు, ప్రస్తుత సినిమాల 'వీక్‌నెస్'ను కూడా దారుణంగా బయటపెట్టింది. సరైన ఎమోషన్, గ్రిప్పింగ్ డ్రామా, గూస్‌బంప్స్ ఇచ్చే 'సినిమాటిక్ మ్యాజిక్' కోసం ఆడియెన్స్ ఎంత ఆకలితో ఉన్నారో ఈ రెస్పాన్స్ చూపిస్తోంది. రొటీన్, అవుట్‌డేటెడ్ ట్రైలర్లకు 'జీరో ఓపెనింగ్స్' ఇచ్చి, పదేళ్ల నాటి పాత సినిమాకు 9 కోట్లకు పైగా ఓపెనింగ్స్ ఇచ్చారంటే.. ఆడియెన్స్ మూడ్ ఎంత క్లియర్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విజయం ప్రభాస్ కెరీర్‌కు కూడా పెద్ద బూస్ట్. అతని రీ రిలీజ్ సినిమాలు వర్షం, బిల్లా పెద్దగా క్లిక్ కాలేదు. రీ రిలీజ్ లో వెనుకబడ్డాడని కామెంట్స్ చేసిన వాళ్లకు ఇది పెద్ద సమాధానం. అమరేంద్ర బాహుబలిగా ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, ఆ ఫిట్‌నెస్, ఆ రాజసం చూసి ఫ్యాన్స్ మళ్లీ ఫిదా అయ్యారు. ఆయన రీసెంట్ సినిమాల్లో ఫ్యాన్స్ దేన్నైతే మిస్ అయ్యారో, దాన్ని 'ది ఎపిక్' మళ్లీ గుర్తు చేసింది. ఈ దెబ్బతో 'రీ రిలీజ్' మార్కెట్ రూల్స్ మొత్తం మారిపోయాయి. ఇది కొత్త సినిమాలకు డైరెక్ట్ థ్రెట్. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వచ్చిన రెస్పాన్స్ (మొత్తం 9.25 కోట్లలో హిందీ 1.5 కోట్లు పోగా, మెజారిటీ సౌత్, అందులోనూ తెలుగే) అన్‌బిలీవబుల్. ఆ ఎమోషనల్ కనెక్షన్ ఇంకా బలంగా ఉందని, పదేళ్లయినా విజువల్స్ ఫ్రెష్‌గానే ఉన్నాయని ఆడియెన్స్ ఫీల్ అయ్యారు. ఓవరాల్‌గా, 'బాహుబలి: ది ఎపిక్' అనేది ఒక రీ రిలీజ్ కాదు, అదొక 'నాస్టాల్జియా కాన్సర్ట్' అను నిరూపించారు. రాజమౌళి మేకింగ్, కీరవాణి బీజీఎం, ప్రభాస్ అనుష్క కెమిస్ట్రీ పదేళ్లయినా చెక్కు చెదరలేదని ప్రూవ్ అయింది.



## 'పెద్ది' రచ్చ మొదలైంది

కొన్నిసార్లు భారీ అంచనాలతో వచ్చిన సినిమాలు కూడా ఫ్లాపవుతుంటాయి. అలా భారీ అంచనాలతో వచ్చి బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిన సినిమానే గేమ్ ఛేంజర్. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ ఎంతో కష్టపడి చేసిన ఈ సినిమా డిజాస్టర్ గా నిలవడం మెగా ఫ్యాన్స్ ను చాలా తీవ్ర నిరాశకు గురి చేసింది. రిజల్ట్ ఏదైనా సరే మన చేతుల్లో లేదని తెలుసుకున్న చరణ్ తన ఫోకస్ మొత్తాన్ని తర్వాతి సినిమాపైకి మార్చేశారు. పెద్దితో నెక్ట్స్ లెవెల్ కు వెళ్లాలని ప్లాన్ అందులో భాగంగానే చరణ్ తన నెక్ట్స్ మూవీని టాలెంటెడ్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో చేస్తున్నారు. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న బుచ్చిబాబు తన రెండో సినిమాగా పెద్దిని చేస్తున్నారు. పెద్ది సినిమా కోసం చాలా కాలంపాటూ వెయిట్ చేసిన బుచ్చి, ఈ సినిమాతో డైరెక్టర్ గా నెక్ట్స్ లెవెల్ కు వెళ్లాలని ప్లాన్ చేశారు. అందులో భాగంగానే పెద్ది కోసం ప్రతీదీ చాలా భారీగా ప్లాన్ చేస్తూ వస్తున్నారు. పెద్ది కోసం రంగంలోకి పలువురు హీరోయిన్ గా బాలీవుడ్ నుంచి జాన్వీ కపూర్ ను ఎంపిక చేసిన బుచ్చిబాబు, ఓ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్ ను తీసుకున్నారు. ఇక సంగీతం కోసం ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ ను ఒప్పించడమే కాకుండా సెట్స్ పైకి వెళ్లకముందే పెద్ది కోసం నాలుగు ట్యూన్లను కంపోజ్ చేయించుకున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ వినిపిస్తున్నాయి. నవంబర్ 4నుంచి కొత్త షెడ్యూల్ పెద్ది నెక్ట్స్ షెడ్యూల్ నవంబర్ 4 నుంచి హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మొదలవనుందని, ఈ షెడ్యూల్ షూటింగ్ కోసం చరణ్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారని తెలుస్తోంది. అంతేకాదు, రానున్న రెండు వారాల్లో పెద్దికి సంబంధించి రెండు కొత్త అప్డేట్స్ రానున్నాయని, ఆ అప్డేట్స్ కచ్చితంగా సోషల్ మీడియాను ఉర్రూతలూగించడం ఖాయమని చిత్ర యూనిట్ సభ్యులంటున్నారు.

## విదేశాల్లో తారక్



ఆర్ఆర్ఆర్ సినిమాతో ఎన్టీఆర్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత దేవరతో మరో హిట్ ను అందుకున్న తారక్, రీసెంట్‌గా వార్2 సినిమాలో నటించి బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చారు. బాలీవుడ్ లో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన ఎన్టీఆర్ ఆ సినిమాతో సూపర్‌హిట్‌ను అందుకుంటారని అందరూ అనుకున్నారు కానీ వార్2 అంచనా లను అందుకోలేకపోయింది. ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ డ్రాగన్ వార్2 అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయినప్పటికీ ఆ సినిమాతో ఎన్టీఆర్‌కు నార్త్‌లో మంచి మార్కెట్ మాత్రం ఏర్పడింది. ఇదిలా ఉంటే తారక్ ప్రస్తుతం కెజిఎఫ్, సలార్ లాంటి సినిమాలతో కేవలం బ్లాక్ బస్టర్లను అందుకోవడమే కాకుండా ఆ సినిమాలతో రికార్డులను సృష్టించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్(వర్కింగ్ టైటిల్) అనే సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. డ్రాగన్ కోసం స్లిమ్‌గా మారిన తారక్ డ్రాగన్ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుండగా, ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ఎంతో కష్టపడుతున్నారు. తన కెరీర్లో మునుపెన్నడూ లేనంత స్లిమ్‌గా తారక్ ఈ సినిమా కోసం మేకోవర్ అయ్యారు. అటు ప్రశాంత్ నీల్ కూడా తారక్ ను చాలా కొత్తగా చూపించాలని, డ్రాగన్‌లో ఎన్టీఆర్‌ను సరికొత్త అవతారంలో ప్రెజెంట్ చేసి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేయాలని ప్రయత్నిస్తు న్నారు. ఎన్టీఆర్, నీల్ ఇద్దరికీ మాస్‌లో మంచి ఫాలోయింగ్ ఉండటంతో పాటూ తారక్ ఈ సిని మాకు భారీగా కష్టప డుతుండటం ఆడియన్స్‌కు డ్రాగన్‌పై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వినిపిస్తోంది. డ్రాగన్‌కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ నవంబర్ మూడో వారం నుంచి యూరప్‌లో జరగనుందని తెలుస్తోంది. ఆల్రెడీ దానికి సంబంధించిన ఏర్పాట్లను మేకర్స్ చేస్తున్నారని సమాచా రం. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా వచ్చే ఏడాది జూన్ లో డ్రాగన్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## భాగ్యం డబుల్ ఫీస్ట్

టాలీవుడ్‌లో మిస్టర్ బచ్చన్‌తో ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీబోర్స్. రవితేజ సినిమాతో తెరంగేట్రం చేస్తే కచ్చితంగా ఆమెకు లక్ కలిసి వస్తుందని ఇదివరకు చాలా మంది హీరోయిన్స్ ప్రూవ్ చేశారు. మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీకి మంచి క్రేజ్ వచ్చింది. ఇక ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమా చేసింది అమ్మడు. ఐతే కింగ్ డం రిజల్ట్ తో భాగ్య శ్రీకి మరో షాక్ తగిలినట్టు అయ్యింది. సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకోగా అది కాస్త నిరాశపరచింది. దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ కాంతా.. ఐతే ఫలితాలు ఎలా ఉన్నా కూడా భాగ్య శ్రీకి ఆఫర్లు మాత్రం తగ్గట్లేదు. నవంబర్‌లో అమ్మడు ఏకంగా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందులో ఒక పీరియాడికల్ మూవీ కాగా మరొకటి లవ్ స్టోరీ. దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ బోర్స్ నటించిన కాంతా సినిమా నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. 1950 బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమా వస్తుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా దుల్కర్ తో భాగ్య శ్రీ స్క్రీన్ ప్రెజన్స్ ఇంపాక్ట్ చూపించేలా ఉంది. ముఖ్యంగా కాంతా లో భాగ్య శ్రీ లుక్స్ అదిరిపోయాయి. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమాతో పాటుగా నవంబర్ 28న రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో వస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో రామ్, భాగ్య శ్రీ ఇద్దరి జోడీ అదిరిపోయింది. ఈ సినిమాలో రామ్ గర్ల్ ఫ్రెండ్‌గా భాగ్య శ్రీ లుక్స్ యూత్ ఆడియన్స్‌కి సూపర్‌గా నచ్చేశాయి. భాగ్య శ్రీ కెరీర్‌ని డిసైడ్ చేయబోతున్నాయి.. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా ఈ రెండు సినిమాలతో భాగ్య శ్రీ బోర్స్ తన సత్తా చాటాలని చూస్తుంది. మిస్టర్ బచ్చన్ మిస్ ఫైర్ అయినా కింగ్ డమ్ తో క్యాష్ చేసుకోలేకపోయినా సరే రాబోతున్న రెండు సినిమాల మీద భాగ్య శ్రీ చాలా హోప్స్ తో ఉంది. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అమ్మడు వస్తుంది. మరి ఈ సినిమాలతో అయినా అమ్మడు లక్ తెచ్చుకుంటుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ నటి చుట్టూ వివాదం.. స్టార్ హీరోయిన్ కటౌట్ ఉన్న భాగ్య శ్రీ కెరీర్‌లో ఒక్క హిట్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంది. ఐతే రాబోతున్న కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలు మాత్రం భాగ్య శ్రీ కెరీర్‌ని డిసైడ్ చేయబోతున్నాయి. ఈ సినిమాలతో పాటు భాగ్య శ్రీ మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్ ల డిస్కషన్స్ లో ఉంది. ఐతే రాబోతున్న సినిమాలు రిజల్ట్ చూసి వాటిలో ఆమెను కన్ఫర్మ్ చేస్తారని తెలుస్తుంది.







## రష్మికతో సుధీర్ ఫైట్

కొత్త నెల వచ్చేసింది.. కొత్త వీకెండ్ సరికొత్త సినిమాల ట్రీట్ ఉండబోతుంది. అక్టోబర్‌లో దసరా నుంచి దీపావళి ట్రీట్ గా సినిమాలు రిలీజ్ కాగా అంచనాలకు తగిన సినిమాలు కొన్ని వాటిని అందుకోలేని సినిమాలు మరికొన్ని వచ్చాయి. ఇక థియేటర్ లో లేటెస్ట్ గా మాస్ మహారాజ్ రవితేజ మాస్ జాతర వచ్చింది. ఈ నెల కూడా సినిమాల పండగ షురూ అయ్యేలా ఉంది. కాకపోతే పెద్ద స్టార్ సినిమాలు ఏవి ఈ మంత్ రిలీజ్ లేవు. మంత్ మొదట్లో రష్మిక, సుధీర్ సినిమాల ఫైట్ ఉంటుండగా మంత్ ఎండ్ రామ్ సినిమా రేసులో దిగుతుంది. ఒకేరోజు3 సినిమాలు రిలీజ్.. నవంబర్ 7న ఒకేరోజు 3 సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. అందులో నేషనల్ క్రష్ రష్మిక మందన్న లీడ్ రోల్ లో నటించిన ది గర్ల్ ఫ్రెండ్ వస్తుంది. చిలసౌ ఫేమ్ రాహుల్ రవింద్రన్ డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కింది. రష్మిక తో దీక్షిత్ శెట్టి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. ట్రైలర్ తో ఆసక్తి కలిగించిన ఈ సినిమా రష్మిక క్రేజ్ తో గట్టి పోటీ ఇచ్చేలా ఉంది. ఇక అదే రోజు సుధీర్ బాబు హీరోగా వస్తున్న జటాధర రిలీజ్ అవుతుంది. ఈ సినిమాను వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ డైరెక్ట్ చేశారు. సినిమాలో సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్ లాంటి వాళ్లు నటించారు. తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సుధీర్ బాబు ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. రష్మిక ది గర్ల్ ఫ్రెండ్, సుధీర్ బాబు జటాధర.. ఈ రెండు సినిమాలతో పాటు తిరువీర్ నటించిన ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో కూడా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. ఆడియన్స్‌ని ఎంటర్టైన్ చేయడమే ముఖ్య లక్ష్యంగా ఈ సినిమా వస్తుంది. నవంబర్ 7న ఈ 3 సినిమాల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ ఉంటుంది. ఐతే రష్మిక ది గర్ల్ ఫ్రెండ్, జటాధర లతో పోలిస్తే తిరువీర్ సినిమాకు లో బజ్ ఉంది. నవంబర్ రెండో వారం 14న దుల్కర్ సల్మాన్ కాంత రిలీజ్ అవుతుంది. రానా నిర్మాతగా దుల్కర్, భాగ్య శ్రీ బోర్స్ కలిసి నటించిన ఈ సినిమా కూడా ఆడియన్స్ లో మంచి బజ్ సంపాధించుకుంది. ఈ సినిమాతో చాందిని చౌదరి నటించిన సంతాన ప్రాప్తిరస్తు సినిమా వస్తుంది. ఐతే దుల్కర్ ఆల్రెడీ తెలుగులో వరుస హిట్లు కొడుతున్నాడు కాబట్టి కాంత సినిమాకు మంచి బజ్ వచ్చే ఛాన్స్ ఉంది. ఐతే కాంత రిలీజ్ రెండు వారాల్లో ఉన్నా ఇంకా ప్రమోషన్స్ మొదలు పెట్టలేదు. రానా ఈ ప్రమోషన్స్‌ని కొత్తగా ప్లాన్ చేస్తున్నారని టాక్. బాలీవుడ్ నటి చుట్టూ వివాదం.. రామ్, భాగ్య శ్రీ బోర్స్ ఆంధ్రా కింగ్ తాలూకా.. నవంబర్ చివరి వారం అంటే 29న రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా రిలీజ్ ఒకరోజు ముందుకొస్తుందని టాక్. రామ్, భాగ్య శ్రీ బోర్స్ జంటగా నటిస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా లవ్ స్టోరీతో పాటు ప్రతి ఫ్యాన్ తనని తాను రిప్రెజంట్ చేసుకునేలా సినిమా ఉంటుందని తెలుస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా నుంచి వస్తున్న సాంగ్స్ ఇప్పటికే ఆడియన్స్‌లో మంచి వైబ్ క్రియేట్ చేశాయి. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా కోసం రాం లిరిసిస్ట్‌గా కూడా మారాడు. మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకు వివేక్ మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. నవంబర్ లో రాబోతున్న సినిమాలన్నీ కూడా ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తోనే వస్తున్నాయి. ప్రతి సినిమా దేనికదే ప్రత్యేకంగా అనిపించేలా ఉన్నాయి.

## రామ్ హిట్ కొడతాడా?

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందనే సామెతలాగా టాలీవుడ్ టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని విషయంలో కూడా అలానే జరుగుతూ ఉంది. అందానికి అందం, యాక్టింగ్ టాలెంట్, మంచి డ్యాన్సులు.. ఇవన్నీ ఉన్నప్పటికీ రామ్ స్టార్ హీరో కాలేకపోయారు. రామ్ కు ఉన్న టాలెంట్ కు అతను ఈపాటికే టైర్2 హీరోల లిస్ట్ లో టాప్ లో ఉండాల్సింది కానీ సరైన కథలను సెలెక్ట్ చేసుకోకపోవడం వల్ల ఇంకా సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఇస్మార్ట్ శంకర్ తో ఆఖరి హిట్ అప్పుడెప్పుడో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తప్పించి రామ్ ఖాతాలో మరో హిట్ లేదు. ఆ సినిమా తర్వాత రామ్ నుంచి పలు సినిమాలు వచ్చినప్పటికీ అవన్నీ ఫ్లాపులు, డిజాస్టర్లుగా మిగిలాయే తప్పించి ఒక్కటీ హిట్ అయిన పాపాన పోలేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత మాస్ మూసలోకి వెళ్లి ఎక్కువగా అదే జానర్ లో సినిమాలు చేసిన రామ్ కు అవేవీ సక్సెస్ ను అందించలేకపోయాయి. కీలకంగా మారిన ఆంధ్రాకింగ్ తాలూకా సక్సెస్ అందుకే ఈసారి తనకు బాగా నప్పే జానర్ లోకి వచ్చి మరీ సినిమా చేస్తున్నారు రామ్. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ మహేష్ బాబు. పి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న రామ్ కు ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకంగా మారింది. ఆంధ్రా కింగ్ తాలూకా టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోకోపేట్ స్టూడియో లో ఆఖరి రోజు షూటింగ్ జరుగుతుందని తెలుస్తోంది. అవుట్‌పుట్ తో టీమ్ హ్యాపీ ఇవాల్టితో షూటింగ్ మొత్తాన్ని పూర్తి చేసేసి గుమ్మడికాయ కొట్టబోతున్నారని, షూటింగ్ పూర్తి చేసి ఇకపై ప్రమోషన్స్ పై టీమ్ ఫోకస్ చేయనుందని తెలుస్తోంది. అంతేకాదు, ఇప్పటివరకు షూటింగ్ పూర్తి చేసుకున్న కంటెంట్ మొత్తం పాజిటివ్ గానే ఉందని, చిత్ర యూనిట్ అవుట్‌పుట్ విషయంలో చాలా హ్యాపీగా ఉన్నారని సమాచారం. ఆల్రెడీ ఆంధ్రాకింగ్ తాలూకా నుంచి వచ్చిన గ్లింప్స్, రెండు పాటలకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కూడా అలానే ఉంటే ఈ మూవీ రామ్ కు సక్సెస్ ను ఇవ్వడం ఖాయమనే అనుకోవాలి.



## G.O.A.T షూటింగ్ పూర్తి

జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియే షన్స్‌లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మిం చిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యంలోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధా న పాత్రధారులుగా G.O.A.T మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకి చేరుకున్నాయి. సినిమా చాలా అద్భుతంగా వ చ్చిందని, తను నిర్మించిన సిని మాలలో మంచి చిత్రంగా ఈ సిని మా నిలుస్తుందని నిర్మాత మొగుళ్ళ చంద్రశేఖర్ తెలియజేశారు. త్వర లోనే టీజర్, పాటలు అన్నీ అప్డేట్స్ తో... ముందుకు రాబోతున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044